17

పిచ్చివాండ్ల పంచాయతి

[ఇతర రేడియో నాటికలు]

★

బుద్ధవరపు నాగరాజామాత్యుడు

ప్రజా సాహిత్య పరిషత్తు
తెనాలి

ప్రచురణ : 17

పిచ్చివాండ్ల పంచాయతి

[ఇతర రేడియో నాటికలు]

★

బుద్ధవరపు నాగరాజామాత్యుడు

ప్రజా సాహిత్య పరిషత్తు
తెనాలి

విషయసూచిక

వెల :
రూపాయిన్నర

సఖరవా ప్రెస్, తెనాలి జి 98
కా. 1000 - 12-47

షక్ ప్రజాసాహిత్య బం
తెనాలి [illegible] 79

పీ ఠి క

ఈ సంపుటమునందలి నాటికలలో ఒకటి తప్ప తక్కినవన్నీ 1944-46 సంవత్సరాల మధ్య న్యూఢిల్లీ, ఆల్ ఇండియా రేడియో, ఎడిషనల్ సౌత్ ఇండియన్ సర్వీస్‌కేంద్రం నుంచి ప్రసారం చెయ్యబడినవే. "పిచ్చి వాండ్ల పంచాయతి" మాత్రం 22-9-1947 తేదీని మద్రాసు, ఆల్ ఇండియా రేడియో కేంద్రంనుంచి ప్రసారం చెయ్యబడింది. [illegible] నాటికలలో వచ్చే పాత్రలన్నీ కేవలం [illegible]

[illegible]

[illegible]
10-12-47. [illegible]

అంకితం

*

పూజ్యులు

శ్రీ యల్లాపంతుల

వేంకటరమణయ్య పంతులుగారికి

పిచ్చివాండ్ల పంచాయతి

—: పాత్రలు :—

విశ్వనాథం	పార్వతి
రామయ్య	కవి
లాయర్	టీచరు
నిరుద్యోగి	

[పిచ్చి ఆసుపత్రి సూపరిండెంటు శ్రీ విశ్వనాథంగారి యిల్లు - రాత్రి పదిన్నర గంటలవుతుంది. భోజనాలు పూర్తిఅయ్యాక పడకగదిలో (గదిని వర్ణించడం అనవసరం) ఆయనభార్య పార్వతి, భర్త విశ్వనాథం ఇంకా పైకిరాలేదని ఎదురుచూస్తూ వుంటుంది, తమలపాకులకు సున్నం రాస్తూ.

ఇంతలో విశ్వనాథం ఈలపాట పాడుకుంటూ, జోడు చప్పుడుతో తాళం వేసుకుంటూ మేడమెట్లెక్కి పైకివస్తాడు]

పార్వతి : బాగానే వుంది.

విశ్వనాథం: (ఈలతోనే ఏమిటి? అని అడుగుతాడు.)

పార్వతి : మంచివాళ్ళే! ఇన్నేళ్ళువచ్చాక మీకు మరీచిన్నతనం వస్తూన్నట్టుంది. మీకు ఈలవెయ్యడంకూడా వచ్చునా?

విశ్వ : వచ్చునని ఇప్పుడురుజువు చేశాను కానూ?

పార్వ : ఇంట్లో ఆ ఈలలు ఆవేషాలు ఏమిటి, లేకపోతే?

విశ్వ : ఈలలు వేషాలు ఇంట్లో వేయక వీధిలోవేస్తే బాగుంటుందా, వెర్రిదానా?

పార్వ : పైగా, నేను వెర్రిదాన్ని; నయంకాదు, ఇంకా ఇది బాగు, ఇది ఓగు అని తెలుస్తోంది!

విశ్వ: ఇది బాగు ఇది ఓగు అని తెలుసుకో లేకపోతే వాళ్ళకి మతిలేదన్నమాట; మతిలేని వాళ్ళని పిచ్చిఆసుపత్రిలో వుంచుతాం.

పార్వ: మరే, మీరుకూడా అక్కడే వుంటున్నారుగా— అవునుగాని, ఇందాకటినించి చూస్తున్నాను; ఇంతసేపు ఆ కింద ఏమిచేస్తున్నారండి?

విశ్వ: దంతధావనం; అంటే మొహం కడుక్కుంటున్నాను.

పార్వ: అదేమిటి, అర్థరాత్రి వేళ మొహం కడుగు కుంటారు టండీ, ఎక్కడైనాను?

విశ్వ: ఆ మొహంకాదు, వక్రమొహానా; సబ్బుతో కడుగుతున్నాను.

పార్వ: అంతసేపా?

విశ్వ: ఈ కణతదగ్గర అన్నాపోలీసు అనుకుంటాను—

పార్వ: కణతదగ్గర పోలీసేమిటండి, [illegible]—

విశ్వ: అన్నాపోలీసు ఒక దోమ పేరు. అది కరిస్తే మలేరియా వస్తుంది.

పార్వ: చాలులెండి. మీకేమొస్సి అన్నీ ఇలాంటి చాదస్తాలు, అనుమానాలు పట్టుకుంటున్నాయేమిటి? చదివిస్తే [illegible]న్నమతికూడా పోయిందిట. పిచ్చి ఆసుపత్రికి సూపరింటెం[illegible] [illegible]గం చేస్తున్నందుకు వూరికే పోలేదు; వాళ్ళ [illegible]

[illegible] పార్వతీ!

[illegible]స్తాడు]

పార్వ : అదుగో—నాలుక పైకిపెట్టి ఎక్కిరిస్తున్నారు కూడా ఏమిటి? అందంగా నేవుంది; అయ్యోరామా !

విశ్వ : ఎక్కిరించేవాళ్ళు అందంగా వుండాలని ఎక్కడవుంది? చూడు, మనందరికీకూడా ఎవరినైనా ఎక్కిరించాలనీ, చెయ్యకూడదన్న పనులన్నీ చెయ్యాలనీ మనస్సులో వుంటుంది.

పార్వ : ఏమో, నాకలావుండదునుమండీ.

విశ్వ : అయ్యో, వుంటుంది; ఎవరూ లేని సమయంలో అద్దంలో చూసుకుని నువ్వు ఏమిచేస్తూంటావో ఒకసారి ఆలోచించుకో.

పార్వ : ఊరుకుందురూ. మీకు పుణ్యం వుంటుంది—ఈ పాటికి పడుకోండి.

విశ్వ : ఎక్కడ ?

పార్వ : ఎక్కడేమిటి ? శుభ్రంగా ముడతలు లేకుండా పక్క వేయించి వుంచుతేను.—

విశ్వ : ఎడమపక్కా, కుడిపక్కా ?

పార్వ : బాగుంది వరస—

విశ్వ : భార్యాభర్తలకి మరోవరస ఎలా వస్తుంది ?

[మంచంమీద పడుకుంటాడు.]

పార్వ : అదేమిటండీ, జోడుతో పడుకున్నారు ?

విశ్వ : పడుకునేటప్పుడు కూడా మనకి [illegible]
నిద్రలో ఏదైనా కలవస్తుందనుకో;
కలలోవచ్చే దృశ్యాలన్నీ స్పష్టంగా [illegible]

పార్వ : ఈ సిట్లు నేను పుట్టినప్పటి [illegible]

విశ్వ : ఏదీ ?

పార్వ : ఏమిటి ?

విశ్వ : జోడు—కళ్ళజోడు ?

పార్వ : అయితే కలలో ఎండలో తారు రోడ్లమీద నడిచి నప్పుడు కాళ్లు కాలకుండా నేమిటి, కళ్ళజోళ్ళు కూడా విడవకుండానే పడుకుంటున్నారు ?

విశ్వ : అదా! [పకపక నవ్వుతూ] చంపేశావు! [కాళ్ళజోళ్ళు విప్పి దూరంగా విసురుతూ] ఇంక పడుకుందాం—దీపం తీసెయ్యి మరి.

పార్వ : దీపం వుండనివ్వండి, నాకేమిటో భయంగా వుంది.

విశ్వ : భయం భావనలో వుంటుంది. నేను వుండగానే నీ పక్కలో ?

పార్వ : అందుకే—

విశ్వ : నిజమే? భర్త అంటే భార్యకి ఈ కాలంలో ఆమాత్రం భయం వుండటం మంచిదే—

పార్వ : ఈ మధ్య చూస్తున్నాను, మీ మోస్తరు, మీ మాటలు, మీ చేష్టలు ఏదోకమాదిరిగా వుంటున్నాయి [illegible]నాకేమీ తోచటం లేదు. మీకు పని ఎక్కువై పోయిం[illegible]టాను. సెలవైనా పెట్టి కొంతకాలం విశ్రాంతి [illegible] ?

[illegible]వ్వ అలాగ భయపడకుండా నన్ను [illegible] తీసుకోబోయేది విశ్రాంతే.

[illegible]—అన్నట్టు మీ ఆసుపత్రిలో [illegible]లేమిటి ?

విశ్వ : అన్నట్టు చెప్పడం మరిచిపోయాను. ఇవాళే ఒక కవిని తీసుకువచ్చి చేర్చారు. చక్కని కవిత్వం అనువుగా చెబుతాడు. అతను ఎవరినో ప్రేమించాడు, ఆమె తిరస్కరించిందని తోస్తుంది. దానితో అతనికి మతి చలించింది. మొన్న ఒక లాయరును చేర్చారు. అతనికి జడ్జి అవాలని అభిలాషట. ఆ కోరిక ఎన్నటికీ నెరవేరక అతనికి మతిపోయిందిట. నాలుగురోజుల క్రిందట ఒక నిరుద్యోగిని, వొక స్కూలు టీచర్‌ని చేర్చారు—ఏమిటో ఈమధ్య చక్కగా చదువుకున్నవాళ్ళకే ఎక్కువగా మతిపోతుంది.

పార్వ : ఎంతసేపుకావాలి మతిపోవడానికి. (నిట్టూర్పు)

విశ్వ : అయితే మనకి పోదులే. మనకింక తీరవలసిన కోరిక లేమీ లేవు; ఒకటి తప్ప—

పార్వ : ఏమిటా తరువాయి ?

విశ్వ : చెప్పుకో—

పార్వ : ఏమో—

విశ్వ : ఒక బుల్లిబాబుగాడు మనయింట్లో వెలిస్తే—

పార్వ : మరే, అదొక్కటే తరువాయి—పడుకోండి.

విశ్వ : దీపమో ?

పార్వ : దీపం తీసేస్తే అంతా చీకటైపోయి పాపం మీకు కలలో దృశ్యాలు సరిగా కనపడవేమో!

విశ్వ : చంపేశావు! నువ్వు వున్నావుగా, దీప స్తంభంలాగ;

[ఆవలిస్తాడు]

[ఆ రాత్రి ఇద్దరూ పడుకుని నిద్రపోతారు—గడియారం, టిక్కు టిక్కుమంటున్న చప్పుడు తప్ప అంతా నిశ్శబ్దం—గడియారం గంటలు కొడుతుంది. విశ్వనాథానికి కలవస్తుంది.]

—స్వప్నం లో—

విశ్వ : (జోడుతో టకటక నడచి వచ్చి) రామయ్యా!— రామయ్యా!

రామయ్య : వస్తున్నానండి, అయ్యా—

విశ్వ : తక్కిన వార్డ్ బోయిస్ అందరూ ఏరి ?

రామ : రోగులకి మందులు, మాకులూ ఇస్తున్నారండి—

విశ్వ : మాకులా ?

రామ : అరకులండి.

విశ్వ : మరి, ఈ పిచ్చివాళ్ళ నందరినీ, ఈ చెట్లక్రింద ఇలా విచ్చలవిడిగా వొదిలేశారేం ? ఎవరినైనా కొడతారేమో?

రామ : కొట్టడాని కెక్కడింకెవరూ లేరండి.

విశ్వ : ఎవరూ లేకపోతే వాళ్లల్లో వాళ్ళే కొట్టుకోవచ్చు. మళ్లీ వీళ్ళందరికీ మనం కట్లూ అవీ కట్టొద్దూ?

రామ : ఫరవా లేదండి. పిచ్చివాళ్ళుకూడా కొత్తగా చేరిన వాళ్ళండి; బాగా చదువుకున్న వాళ్లు; ఏదో వాగుడేగాని, అంత ప్రమాదమేమీ లేదండి. బయటికి పారిపోకుండా జాగ్రత్తగా చూస్తున్నాం.

విశ్వ : ఏమో, వెర్రి వెయ్యివిధాలు. అయినా, వుండు వీళ్లేమి చెప్పుకుంటున్నారో చూద్దాం—

[రామయ్య వెంటరాగా అటువైపు వెళతాడు.]

గాయి : వాళ్ళదగ్గరగా వెళ్లకండిబాబు. మిమ్మల్ని చూస్తే అరుస్తున్నారు. ఇదుగో ఇక్కడ తమ కారుచాటున నుంచుని చిత్తగించండి.— ఇదుగో కవిగారు వస్తున్నారు; మహా తమాషాగా మాట్లాడతారు.

కవి : అయితే మీరెవరండీ, అన్నగారూ ?

లాయర్ : అన్నగారి నేనండీ, బావగారు.

కవి : అదీసరేన ! అసలు ఎవరని నా ప్రశ్న—

టీచరు : అసలు మీ ప్రశ్న యేమిటి ?

కవి : ఈ పెద్దమనిషి ఎవరు ?

నిరుద్యోగి : ఆయన, పాపం, ఒక నిరుపేద నిరుద్యోగి—

లాయర్ : ఎవరు ?

నిరుద్యోగి : మీరే.

లాయ : నాకు నిరుద్యోగ ఖర్మమేమిటి ? నేను డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్‌జడ్జిగారిని—

టీచర్ : ఎక్కడ ?

లాయ : ఇక్కడే—

నిరు : మరి కోర్టులో వుండక ఇక్కడ వున్నారేమండి ?

లాయ : నేను ఎక్కడున్నంటే అక్కడే కోర్టు—

టీచర్ : యువర్ ఆనర్ !

లాయ : మీరు ప్లీడర్లా వున్నారే చూడగా ?

నిరు : కాదు, పాపం, నిరుద్యోగి అండి.

టీచ : పదిమంది పిల్లలకి తెగేసి పాఠం చెప్పగలిగిన వాణ్ణే నిరుద్యోగిని ఎలా అవుతాను ?

కవి : అపర సాక్రటీస్ ! నువ్వు ఎంతమందియువకుల్ని అథోగతి

పాలు చేశావు? ఉద్యోగలాభం ఎరవేసి వాళ్లచేత ఇంటి చాకిరీ అంతా చేయించుకుంటున్నావు. అవునా! నీకు శిష్యు లెంతమంది?

నిరు : అయితే, మేష్టారూ, మీకెవరూ 'హెమ్‌లాక్' విషం యివ్వ లేదూ?

టీచ : మా హోమియోపతీ డాక్టర్ అదీ, యిదీ వొకటేనని 'కోనియం' ఇచ్చాడు; థౌజెండ్ పొటెన్సీలో వేస్తేనేగాని రోగం కుదరదన్నాడు!

నిరు : ఏమండీ——

లాయ : ఆర్డర్, ఆర్డర్!— 'యువర్ ఆనర్' అనాలని తెలియదూ? కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్——

కవి : (సన్నగా పాడుకుంటూ) "ప్రాణసఖీ! నీవు నా వెదకాడు లతవు భాగ్యదేవతవును గాన, ప్రక్క జేరి మంచిదానవని చెంచి యూచించితినాను. భవతి, ప్రేమ భిక్షాం దేహీ, పాహీ! యనుచు!"

టీచ : యువర్ ఆనర్!

లాయ : ఆఁ, ఈసారి మీవాదం కానివ్వండి వింటున్నాం. ప్రొసీడ్.

టీచ : మీరు యువర్ ఆనర్ అయితే మీ విగ్గు ఏదీ?

లాయ : నావిగ్గు నాటకం వాళ్ళకి ఇచ్చాను కాపటండీ!

నిరు : అద్దెకిచ్చారా?

కవి : లేదు. అబద్ధం.

లాయ : ఆర్డర్!— డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్‌జడ్జి అబద్ధం ఆడడు.

కవి : అదేమోగాని, మీా విగ్గు ఈ అబ్బి అపహరించాడు.

లాయరు : అపహరణ అంటే సెక్షన్ 378 సి. ఆర్. పి. సి. క్రిందికి వస్తుంది నేరం; ఆరుమాసాలదాకా వడ్డించవచ్చు—

కవి : మావదినగారు మూషచక్రాలు వడ్డిస్తుంటే పమిటజారి విస్తరిలో పడింది—

టీచ : కాలుజారి కాదూ?

నిరు : పడితే నీకు దెబ్బతగలలేదూ మరి?

లాయ : డాక్టర్ సర్టిఫికెట్టు దాఖలు చేశారా?—అభిప్రాయం? మోటివ్ ఏమిటి?

టీచ : వినుకొంటాను, యువర్ ఆనర్! ఇక్కడే ప్రత్యక్ష పద్ధతి అవలంబించాలి—

లాయ : అవలంబించండి; విలంబం చెయ్యకండి.

టీచ : ఉండండి. ఇక్కడే ప్రత్యక్ష పద్ధతి అవలంబించాలి.

లాయ : అవలంబించండి, విలంబం చెయ్యకండి.

టీచ : (నిరుద్యోగి జుట్టుపట్టుకుని) ఇదేమిటి?

నిరు : ఉండు ఉండు, (విదలించుకోడానికి ప్రయత్నిస్తాడు.)

టీచ : చెప్పు, ఇదేమిటి?—నెక్స్ట్, తరువాత, నువ్వే చెప్పు—

లాయ : ఉండండి, న్యాయాన్ని మీా సొంత చేతులలోకి తీసుకోకూడదు; కోర్టువారు వున్నారు ఇక్కడ.

నిరు : వొదులు—వొదులు—

టీచ : వొదులుగా లేదు, గట్టిగానే పట్టుకున్నాను—ఇదేమిటి, నెక్స్ట్, నెక్స్ట్—

కవి : అదే, అదోకదొంగనాని!

లాయ : సహావ్వా! మీాసాల దొరసాని!

టీచ : అంతాకాదు; నేను పట్టుకున్న దేమిటి? నువ్వు చెప్పవోయ్, మూద్ధాం—

కవి : అదేనా? అదొక విగ్గు.

నిరు : అయ్యో ఇది విగ్గు కాదు, నా నిజశిరోజ నికుంజ విశేషం. వొదలవేం—

కవి : మేము నమ్మము.

టీచ : (పట్టువదలి) ఇతనేమీ విగ్గు యిచ్చిన నటకుడేమో?

నిరు : (నిట్టూర్చి) అమ్మయ్యా !

లాయరు : బాగా చెప్పావు, అదే నాకూ అనుమానంగా వుంది; సందేహలాభం, బెనిఫిట్ ఆఫ్ డౌట్ అంటే ఇదే.

నిరు : ఇది నా సొంత జుట్టు అంటే మీరు నమ్మరేం.

కవి : అయితే మళ్ళీ అబద్ధం (నిరుద్యోగి తాలూకు జుట్టు పట్టుకుంటాడు.)

నిరు : ఏయ్, నా జుట్టు వొదులు—

కవి : నేనెవరినో తెలుసా ?

టీచ : ఆడపిల్లలబడిలో ఉపాధ్యాయుడవా? అసలు నిన్నెందుకు డిస్మిస్ చేశారు?

నిరుద్యోగి : (జుట్టు గోళ్ళతో దువ్వుకుంటూ) ఇతను కేవలం నిరుద్యోగి అని నేను మనవి చేశాను కానూ? ఈ ప్రపంచంలో ఇతనికెవరూ వుద్యోగం ఇవ్వరు. ఆ విషయం మొహం మీద రాసి స్పష్టంగా కనపడుతూ వుంటేనే. పాపం ఇతని దరఖాస్తులన్నీ బుట్టదాఖలు.

కవి : నే నెవరినో ఇంకా మీకెవరికీ తెలియలేదన్నమాట ?

లాయరు : తెలియలేదు, బావగారూ !

కవి : కనపడటం లేదూ, నా తలమీద ముండ్లకిరీటం ? నేను ఏసుక్రీస్తును; ప్రేమమూర్తిని !

నిరు : అదేనేమిటి చెప్మా, జుట్టు తడుము కుంటూంటే నా చేతులకు గుచ్చుకుంటోంది ?

టీచ : అయితే, నువ్వు క్రీస్తుకు పూర్వమా, వెనుకా ? ఏన్నో శతాబ్దం ?

కవి : నన్ను లోకం ఏడవ నివ్వదు, నేను అర్ధరాత్రివేళ లేచి ఏడుస్తూవుంటాను.

నిరు : పాపం, ఎక్కడా ఉద్యోగం దొరకక—

టీచ : ఎలాగ ?

నిరు : అవును ఎలాగ ?

లాయ : కోటవాగి గొంతుక ఎలాగో చెప్పు.—

కవి : బావురుపిల్లి ఇలాగ (వెక్కి- వెక్కి- ఏడుస్తాడు.)

టీచ : ఆఁ, సైలెన్స్ !—అతను ఏమిచేస్తున్నాడు ?

నిరు : వెక్కి-వెక్కి- ఏడుస్తున్నాడు.

టీచ : వెరీగుడ్ ! సిట్ డౌన్ ; కూర్చో.

కవి : కనుక, నేనొక కవిని; కవిసామ్రాట్‌ను.

నిరు : మూలవిరాట్టును.

లాయ : నువ్వొక ఎవరవు ?

కవి : కవిసార్వభౌముణ్ణి.

టీచ : కాదు, గాడిదవు !

లాయ : అదేమిటి ?

టీచ : కావలిస్తే పూర్వకవి ప్రయోగంకూడావుంది ! "వాడల వాడలందిరిగి వారును వీరును ఛీ యనంగ........కొండవీ

డులో, గాడిద నీవునుం గవివి కావుకదా? అనుమాన మర్యోడున్."

కవి : అయితే, నేను గాడిదనన్నమాట?

నిస : ఇంకా సందేహమేమిటి?

టీచ : గాడిద ఏమిచేయును?—నువ్వు చెప్పవోయ్—నువ్వు—నోట—

నిస : గాడిద ఓండ్ర పెట్టును.

కవి : కాదు, ఇలాగ తన్నును! [టీచర్‌ను తన్నుతాడు.]

టీచ : ఉండు, తన్నకు, తన్నకు—నేను ఓండ్ర పెడతానులే—ఆఁ! ఆఁ— అబ్బ!—అమ్మ! [ఓండ్ర పెడతాడు గాడిద లాగ] యువర్ ఆనర్! మీరు కూడా కాస్త ఓండ్ర పెట్టండి, దయచేసి.

లాయ : నాచేతకాదు, దీనికి ప్రత్యేకమైనవాళ్ళో, ఏదో, అది వారిద్దు—అయితే కవి వ్యవహారంగారూ, నిదానం ఏమిటి?

కవి : నేను సామాన్యకవిని మాత్రమే కాను, ప్రేమికుండను కూడాను.

లాయ : అదేమి కుండ? అంటే?

కవి : నేనీ విశ్వమంతా అన్వేషించి, గాలించి, చివరకు నా ప్రేయసిని కనుక్కొన్నాను. ఆమెను నాహృదయం అంతటితోను ప్రేమించాను.

టీచ : ప్రేయసిని ప్రేమించకపోతే ఏం చేస్తారు?

లాయ : ఆర్డర్! ఆర్డర్!

కవి : కాని, నా ప్రియురాలు—

నిస : మళ్ళీ ఈ ప్రియురాలెవరు?

టీచ : నీ ప్రియురాలికి పిల్లలెంతమంది ?

కవి : ఆ విషయం నేను సరిగా చెప్పలేను కాని, నాకుమాత్రం నలుగురు——

నిరు : ఏమిటి ప్రేయసులే !

టీచ : నీకు భార్యా, నలుగురు పిల్లలూ వుండగా మళ్లీ ప్రియురాలు ఒకర్తా ? ఆమె భర్త ఎవరు ?

లాయ : ఈ ప్రశ్నకు కోర్టువారు అనుమతించరు——తరవాత కానివ్వండి.

కవి : నా ప్రియురాలు నన్ను నిరాకరించింది, తృణీకరించింది, త్రోసిపుచ్చింది.

నిరు : నాకసలు పెళ్ళేకాలేదు. నీకు ప్రేయసులుకూడానా ?

టీచ : అన్నట్టు నా పెళ్లి అయిందా ?

నిరు : నిరుద్యోగికి పిల్లనెవడిస్తాడు ? ఇస్తే అతనేమి చేసుకుంటాడు. అయినా మీ ఎరుకలో ఎక్కడైనా సంబంధం వుందా ?

లాయ : ఉన్నా మీ కేమీ ప్రయోజనం వుంటుందనుకోను. [కవితో] మీ స్వీయచరిత్ర కానివ్వండి, కవిగారు !

కవి : నన్ను కాదని తృణీకరించిన, నా హృదయేశ్వరి కోసం పరితపిస్తూ అనేక విరహగీతాలు రాశాను. మచ్చుకొక్కటి చదవమంటారా.

లాయ : సాక్ష్యానికి అవసరమనితోస్తే చదవండి; తప్పులేదు.

కవి : [చదువుతాడు]

ప్రాణసఖీ ! నీవె నా వెదకాడులతవు,
భాగ్యదేవతవుగాన, ప్రక్కజేరి

మంచిబాస నంచెంచి యాచించినాను;
భవతి, ప్రేమభిక్షాం దేహి, పాహి ! యనుచు !
ఆయిన నేమాయె నొక్క రాక్షసాగ్రమునందు
నిన్ను నుపపంజరమున బంధింపుటగని,
ఓసి ప్రియురాల ! నే గడితీసి తలుపు
తెరచినాను, పాడియొ, చేయికొరచినావు !

లాయ : శ్లేష బాగుంది.

నిదు : అక్షరలక్ష లివ్వవచ్చు.

లాయ : ఆర్డర్ ! అది మహారాజులకాలంలో. ఇది ప్రజాస్వామిక యుగం, అక్షరానికి అర్ధణాకూడా పుట్టదు.

కవి : పోనీ, నా ప్రేమ హృదయపూర్వకమైనదని, నేను నిజమైన ప్రేమికుడనని మీకు నమ్మకం కుదిరిందా ?

టీచ : యువర్ ఆనర్ ! ఒకమాట—

లాయ : ఏమిటది ?

టీచర్ : కవులనుగురించి, ప్రేమికులనుగురించి ఒకప్రఖ్యాతకవి ఇలా అన్నాడు—

"ప్రేమికుడు పిచ్చివాడు, కవిప్రవరుడు ఒకటె యునె
నొక పూర్ణభావనకు రచయిత; పిచ్చి వాడొకింటికె
ముప్పు; ప్రేమికుండు పెనిమిటులకీడు; కవి సంఘము
నకె ద్రోసగు."

లాయ : సహవాస్! ప్రోగ్రెసివ్‌నుకూడా జత చెయ్యవలసింది.

టీచ : ఇతను కవినని, ప్రేమికుడనని తనే చెప్పుకుంటున్నాడు గనక పిచ్చివాడు కూడా అయి వుంటాడని నాకు తోస్తోంది.

కవి : నేనుకాదు పిచ్చివాణ్ణి, మీరందరు పిచ్చివాళ్లు.

లాయ : అవ్వాంటే కూడానా ?

కవి : మీరిప్పుడెక్కడ వుంటున్నారో గ్రహించారా ?

నిసు : ఆఁ, స్వర్గంలో—

కవి : ఇంకా మీరు స్వర్గస్థులు కాలేదు, అదే! మూర్ఖులారా క్షమించాను ? నేను కవినే!

నిసు : మేము కాదన లేదే ?

టీచ : పిచ్చివాడవని కూడా నిరూపించాము.

కవి : అందుకనే కాబోలు ఈ పిచ్చి ఆసుపత్రిలో కాపురం చేస్తున్నారు!

నిసు : ఏమండి మాష్టారూ, ఇది పిచ్చిఆసుపత్రా ?

టీచ : ఏమిటీ, నేను టీచర్ నే అన్నమాట!

కవి : సరి, యమకింకరులలాగ బెత్తాలు, కర్రలు పట్టుకుని యీ వార్డు బోయీలు, నసాళం అంటే సర్వౌషధాలు, నా శ్రుతిస్తూ అవర యమధర్మరాజులాగ ఈ ఆసుపత్రి సూపరింటెండెంటూ ఇవన్నీ ఏమిటి ? ఇది అంతఃపురం అనుకుంటున్నారా, ఏకంపోతేను.

లాయ : మీరు మాత్రం ఎక్కడ వుంటున్నారండీ, కవిపుంగవులు ?

టీచ : అదీ లాయరూ పాయింటు అంటే అలా వుండాలి. ఈసారి చెప్పండి, మీరు మాత్రం ఎక్కడ ఉంటున్నారు?

కవి : నా కవిత్వం అంటే సూపరింటెండెంటుగారు చెవి, అపీ, కోసుకుంటారు. అందుకని నన్నిక్కడ అతిథిగా వుంచుకుంటున్నారు.

టీచ : సూపరింటెండెంటు ఎవరికి అతిథిగా వుంటున్నాడు ?

నిరు : పిచ్చివాళ్లకి! (అందరు నవ్వుతారు)

లాయ : మేమూ ఇక్కడ పిచ్చివాళ్ళకి ధైర్యం, అవీ చెప్పి వాళ్ళకి త్వరగా నయమమేటట్లు చెయ్యడానికి వచ్చాము. (తల కిందికి, కాళ్ళు పైకి పెట్టి మొగ్గ వేస్తాడు.)

టీచ : (ఆశ్చర్యంగా) అదేమిటి, యువరు ఆనర్! అలాగా తల్లకిందులుగా మొగ్గలు వేస్తున్నారు! మీరాను సర్కసు కూడా చేస్తారేమిటి?

లాయ : ఋషిపక్షులు చెట్లమీదనించి తల్లక్రిందుగా వేళ్లాడవూ? అలాగే—

నిరు : చూడండి గురువుగారూ, అది శీర్షాసనం. నాకూ వచ్చు. (శీర్షాసనం వేస్తాడు.)

టీచ : (బెత్తంతో నిరుద్యోగిని కొడుతూ) సరిగ్గా వెయ్యి— కాళ్ళు వంకర పెడుతున్నావు; తప్పు—సరిగ్గా.

నిరు : అమ్మో, అమ్మో; గురూజీ! గురూజీ!

కవి : నాకీ చెట్టెక్కి కోయిలల్లా కుయ్యాలని వుంది. ప్రేయసి వసంతం వచ్చిందనుకుంటుంది!

టీచ : కుయ్యండి, కవి, కుయ్యండి. మీ యిష్టం వచ్చినట్లు కుయ్యండి.

కవి : (కోకిలలాంగ, కోడిపుంజులాగ కూస్తూ వుంటాడు.)

లాయ : ఆర్డర్ !—ఆర్డర్ !

టీచ : సైలెన్స్ ! నిశ్శబ్దంగా వుండండి.

కవి : ఏమిటది ?

లాయ : నా కిప్పుడంతా బోధపడింది.

నిరు : ఇంత సేపా, యువర్ ఆనర్ ?

లాయరు : మనం ఎవళ్ళం అసలు పిచ్చివాళ్ళం కాము!

నిరు : అయితే సందేహం ఎందుకు కలిగింది, యువర్ ఆనరుకి?

లాయరు : అసలు నిజమైన పెద్దపిచ్చి వాడొకడు వున్నాడు—

కవి : అతడే భగవంతుడు!

లాయరు : కాదు, అతడే ఈ ఆసుపత్రి సూపరింటెండెంటు!

టీచరు :
నిరు :
కవి : } అవును, ఈ ఆసుపత్రి సూపరింటెండెంటు పిచ్చివాడు! పెద్ద పిచ్చివాడు! పెద్ద పిచ్చివాడు! ఆమోదించాం! ఆమోదించాం! (పాటగా చప్పట్లు కొడుతూ పాడతారు.)

లాయరు : తను పిచ్చివాడనని లోకానికి తెలియకుండా కప్పిపుచ్చడానికి విద్యావంతులం విశేషధీమంతులం అయిన మనల్ని ఇక్కడ పెట్టి పిచ్చివాళ్ళమని అందరికీ ప్రదర్శిస్తున్నాడు—

టీచరు :
నిరు :
కవి : } (పాటగా) మనం విద్యావంతులం! విశేషధీమంతులం! విద్యావంతులం, విశేష ధీమంతులం!

లాయరు : కనుక, కోర్టువారు చెప్పే తీర్పు వినండి!

టీచరు :
నిరు :
కవి : } సెలవివ్వండి, యువర్ ఆనర్!

లాయరు : ఇట్టి విశేష విపరీత విపత్కర పరిస్థితిలో ముద్దాయి హాజరు కానందున ప్రజాప్రతినిధులైన ఈ కోర్టువారు అతని పరోక్షంలో పంచాయితీ జరిపి ఈ పిచ్చి ఆసుపత్రి సూపరింటెండెంట్—పేరు అప్రస్తుతం—ప్రపంచంలో కంత

టికీ బ్రహ్మాండమైన పిచ్చివాడని తీర్మానించి, దొరికితే అతన్ని పట్టుకు మేళతాళ బాజాభజంత్రీలతో ఊరేగించడానికి నిశ్చయించడమైనది.

[అందరూ తప్పట్లు కొడతారు]

టీచ : ఇది తీర్మానమా, తీర్పా, యువర్ ఆనర్ ?

లాయరు : ఏదైనాగానీ, అక్షరాలా అమలు జరగవలసిందే.

నిరు : బ్రతికివున్నవాళ్ళకి పంచాయితీ చెయ్యడానికి ఇదే ఓం ప్రథమం అనుకుంటున్నాను. ఈ ఊరేగింపుతో ఇతని కింకెక్కడా ఉద్యోగం దొరకకుండా పోతుంది అని నమ్ముతున్నాను.

కవి : అదుగో నా ప్రేయసి కీర్తి రమ్మని పిలుస్తోంది, వస్తాను.

లాయరు : ఏదీ ప్రేయసి ?

కవి : అదుగో, నేనుపంపిన సవారీలో, మేనాలో—

నిరు : అదేమిటి నువ్వు ఆ వికారం ?

కవి : ఈ వికారంలో కారణం లేదు. దీనివల్ల ఎవరికీ అపకారమూ లేదు. ఆమె సహకారంవుంటే నాకు అదే పదివేలు.

టీచ : నీ అహంకారమేగాని అది పల్లకీకాదు, వల్లకాడూ కాదు, మోటారుకారు !

కవి : కారులలో మళ్ళీ పెక్కురకాలు, పట్టుకారులు, షికారులు, పుకారులు, బికారులు—

టీచ : అదుగో కారువెనకాల సూపరింటెండెంట్ ! ఇంత సేపూ అక్కడవుండి, మనం జరుపుతున్న పంచాయతీ చూస్తున్నాడు కాబోలు. ఇంకా చూస్తారేం, పట్టుకోండి.

[అందరు అటువైపు పరుగెడతారు]

విశ్వ : రామయ్యా! రామయ్యా! వీళ్ళని ఎదిరించు; వార్డు బోయ్‌లను పిలవవేమోయ్.

లాయ : ఇంకా రామయ్య ఎందుకు? మేము నలుగురం వున్నాంగా, నాటు మొయ్యడానికి.

విశ్వ : రామయ్యా!—ఎక్కడికిపోయావోయ్, నన్ను ఒక్కడిని వదిలేసి. (పిచ్చివాళ్ళు చుట్టు ముట్టుతారు) హారి చచ్చాను!—ఉండండి; ఉండండి పడిపోతాను.

లాయ : పట్టండి, బ్రహ్మరథం, కాళ్ళవైపు ఇద్దరు, తలవైపు ఇద్దరు....ఎత్తండి—అదీ!

విశ్వ : వొదలండి—ఆఁ, ఆఁ, రామయ్యా రాగానే డొక్క చీల్చించేస్తా, ఏమనుకుంటున్నారో! అయ్యో, ఆఁ, ఆఁ,.......! పడిపోతానూ, ఆఁ!

లాయ :
కవి :
టీచ :
నిరు : (ఏకగ్రీవంగా) గోవిందా! గోవింద!—సూపరింటెండెంటు నాశవాటికి జై! లోకైక పెద్దపిచ్చివాడికి జై!! అనుపుత్రి ఉమధర్మరాజుకి జై!!!—ఓం, హోం; ఓం, హోం; ఓహోం, హోం! ఓం, హోం!

లాయ : ఆగ్గరు!—దింపండి; కొంచెం దింపండి; పల్లకీబొంగు చెట్టుకొమ్మకి తగులుతుంది!

[నాలుగు అడుగులదూరం పోయి, విశ్వనాథాన్ని ఎత్తి క్రింద కుదేస్తారు.]

విశ్వ : రామయ్యా! రక్షించు!.........రామయ్యా! (అంటూ ఆయాసపడి పోతూ లేస్తాడు)

పార్వ : (కంగారుగా లేచి) ఏమిటండీ అది ? ఏమిటి నిద్రలో అలా కేకలు వేస్తున్నారు ?—ఇదిగో మెలకువవచ్చిందా ?

విశ్వ : (ఆయాసంతో) ఎవరూ ? ఏరీ వాళ్లు ?

పార్వ : వాళ్లెవరు ? నిద్రలో రామయ్యా, రామయ్యా అంటూ కేకలు వేస్తున్నారు. పీడకలఏదైనావచ్చిందాఏమిటి?

విశ్వ : అబ్బ, ఏమి పాడుకల !

పార్వ : ఇదుగో, ముందు కొంచెం మంచినీళ్లు పుచ్చుకోండి.

విశ్వ : (మంచినీళ్లు త్రాగి) అమ్మయ్య !

పార్వ : ఊఁ—ఒత్తిగిలి పడుకోండి—ఏమికల వచ్చిందేమిటి ?

విశ్వ : అబ్బ, కొత్తగా మన ఆసుపత్రిలో నలుగురు చేరారని చెప్పాను కాదూ, ఒక కవి, నిరుద్యోగి, డిస్మిస్ అయిన న్యాయమూర్తి, ఒక లాయరూను. వాళ్లు నలుగురూ చేరి పంచాయతీచేసి నేను ప్రపంచంలో కల్లా గొప్పపిచ్చివాడినని తీర్పు చెప్పారట. పైగా వాళ్ళు నాకు బ్రహ్మరథంపట్టి నాలుగుదిక్కులు మోసుకెళ్లి అమాంతంగా క్రింద ఎత్తేశారట. నాకు తోడువచ్చిన రామయ్య పారిపోయాడట—అబ్బ ! ఎంత విపరీతమైన భయం వేసింది!

పార్వ : ఆ ఆసుపత్రి సంగతులే ఆలోచిస్తూ నిద్రపోయారు కాబోలును—

విశ్వ : నేను పిచ్చివాడినని నిరూపించడానికి వాళ్ళు చక్కగా ఎంత హేతుయుక్తంగా వాదించారనుకున్నావు? అంత సేపూ నిజంగా కోర్టులాగేవుంది.

పార్వ : కలలో అన్నీ అలాగే అద్భుతంగా వుంటాయి.

విశ్వ : నిజానికి ఎవడు పిచ్చివాడు, ఎవడు పిచ్చివాడుకాడు అని

నిర్ణయించడం బహుకష్టం. చిత్తస్వాస్థ్యానికి, చిత్త చాంచల్యానికి మధ్యవుండే అన్నా—యెల్లలు గట్టు అతి సున్నితంగా సూక్ష్మంగా వుంటుంది—

పార్వ : అబ్బ, మీగుండెలింకా ఎంత వేగంగా కొట్టుకుంటున్నాయో ?

విశ్వ : అనేకమంది పిచ్చివాళ్ళు ప్రపంచంలో మహామేధావులుగా చలామణిఅవుతున్నారు. విశేష ప్రతిభావంతులు కొంతమంది ఉన్మాదులలో జమకట్టబడుతూనూ వున్నారు. మనకి కలలలో వచ్చే విచిత్రమైన అద్భుత దృశ్యాలు చూడు; పిచ్చివాళ్ల లోకంలో విహరిస్తూవున్నట్టే వుంటుంది. అందుచేతే ఒక గొప్ప మనస్తత్వశాస్త్రవేత్త "ఉన్మాదం ఒక దీర్ఘస్వప్నం, స్వప్నం క్షణికోన్మాదం" అన్నాడు.

పార్వ : ఎలాగైనా మీరు బాగా విశ్రాంతి తీసుకోవాలండి. ఇప్పుడు కొంచెం బాగుందా ?

విశ్వ : బాగుంది—ఇంక పడుకుందాం. 22-9-47

విజయకుంకుమం

—: పాత్రలు :—

నాగమనాయడు	నాగమనాయని భార్య
విశ్వనాథనాయకు	విశ్వనాథనాయని భార్య, దుర్గ.
కృష్ణదేవరాయలు	
అప్పాజీ	
పెద్దన	
చంద్రశేఖరుడు	
సేవకులు	

మొదటి రంగం

[విజయనగరం - నాగమనాయని ప్రాసాదం - పూజామందిరంలో నాగమనాయని భార్య]

భార్య : హేమాతా, జగజ్జననీ! నగరంలో నీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించి అప్పుడే రెండునాళ్ళయింది. ఉత్సవోత్సాహాలతో, నృత్యవాద్య సంగీతాలతో, వివిధాలంకారాలతో పట్టణమంతా ఒక నూతన చైతన్యంతో కలకలలాడిపోతోంది. ఏటేటా వారూ, నా కుమారుడు విశ్వనాథుడూ వూళ్లో ఉంటే లోగిట్లో నిన్ను నిలుపుకొని ఎంతో పండుగ చేసుకునేవాళ్ళం. మరి ఈయేడో? చోళ రాజును శిక్షించిరమ్మని రాయలవారు వారిని మధురకు పంపించారు. కాని, ఇన్నాళ్ళయినా వారింకా నగరానికి తిరిగిరాలేదు. నాకేదో బెంగగా వుందమ్మా. ఇంక మా విశ్వనాథుడు- కళింగరాజు మళ్ళీ పితూరీ లేవదీశాడట.

జైత్ర ప్రతిష్టం చేసిరమ్మని రాయలవారి ఆజ్ఞ. అతడూ ఇంకా తిరిగిరాలేదు. నా కోడలు దుర్గ ముఖకమలం చూస్తే నాకెందుకో జాలివేస్తోంది. ఈ పండుగ దినాల్లో భర్త వీడులో వుంటే ఎంతో బాగుండునని ఆమెకి మాత్రం వుండదూ? ఎంతగొప్ప వీరుడని పేరుపడితే అన్ని ఎక్కువ యుద్ధాలు చెయ్యవలసి వుంటుంది కదా? హే మాతా, కాత్యాయనీ! ఆశ్రిత కల్పవల్లీ! నేడు నాకీ పరమానుగ్రహింపవూ ?

గీ. ప్రతిఘటించు కళింగభూపతిని సుతుడు
తలకి శిక్షింపనేగి యింతకును రాడు;
విజయుడై రాజసన్మాన విభవములను
గాంచునట్లు సేయవె వాసి, కన్నతల్లి!

[హారతి ఇస్తూ గంట వాయిస్తుంది]

దుర్గ : (లోపలనుంచి) అత్తా! అత్తా!

అత్త : ఆఁ, దుర్గా; రా తల్లీ.

దుర్గ : అత్తా, అమ్మవారికి హారతివ్వడం పూర్తిఅయిందా ?

అత్త : అయిందమ్మా, ఇప్పుడే.

దుర్గ : ఇవాళ నగరమంతా వేడుకలతో వెలిగిపోతోంది. అలా చూడండి. రాజప్రాసాదాలన్నీ రకరకాల దీపాలతో చిత్ర చిత్రంగా ఎలా అలంకరించారో చూశారా ?

అత్త : మరే, దేవీనవరాత్రులు కాదూ. ఆశ్చర్యమేముంది ? అందులోనూ, మనముండేది రాజధాని.

దుర్గ : అత్తా! మధురానగరంనించి మామగారెప్పుడు వస్తారంటారు?

అత్త : కోడలిపిల్లా ! ఈ ప్రశ్నకి, అబ్బాయి ఎప్పుడువస్తాడు అని నీ అభిప్రాయం. అవునా ?

దుర్గ : వారు ఎంతో కష్టసాధ్యమైన కార్యం సాధించుకురావడానికి వెళ్ళారు. అక్కడింకా వారు కెన్నాళ్ళుండాలో ?

అత్త : (నవ్వుతూ) ఎవరు, విశ్వనాథుడేనా ? అవును, కళింగ రాజుకి గర్వభంగం చెయ్యను. ఇది నాలుగోసారి అనుకుంటాను. ఆ గజపతులకి సిగ్గూ, అభిమానమూ అనేవి పూజ్యం.

దుర్గ : ఇన్నిసార్లు వాణ్ణి పరిపాలన చెయ్యనిచ్చారెందుకు ? వొక్కసారే ఏకంగా——

అత్త : అదే మన ఆంధ్రరాజులు అవలంబించే నీతికి ప్రతిఫలం!

దుర్గ : ఏం నీతి అది ?

అత్త : ఏమిటా ? "చంపదగినయట్టి శత్రువు తనచేత, చిక్కెనేని కీడు సేయరాదు, పొసగ మేలుచేసి పొమ్మనుటే చాలు" అని. చూడు ప్రతిసారీ యీ కళింగ రాజుమీదికి మనవాళ్లు దండెత్తివెళ్ళడం, వాడు ఓడిపోయి శరణు శరణని ప్రాధేయపడితే వాడిరాజ్యం వాడికిచ్చేసి బుద్ధికలిగి వుండమని చెప్పి చక్కా రావడం. వాడు బుద్ధికలిగి వుంటాడా ?

దుర్గ : మళ్ళీ కాలూ, చెయ్యీ కూడదీసుకుని ఏదో వొక సమయం చూసుకుని తిరుగుబాటు చేస్తున్నాడన్నమాట ?

అత్త : అంతేమరి- అయితే యీ మాటు అలా కాదులే. మనం అనుకోకూడదుగాని, మన విశ్వనాథుడు వెళ్లాడుగా

వాళ్ళ పని పట్టటానికి. ఈదెబ్బతో కళింగుడింక మళ్లీ తల
ఎత్తలేడు.

దుర్గ : అత్తా, మరి మామగారు మధురానగరంమీదికి దండ
యాత్ర వెళ్ళడం మనరాజ్యం విస్తరింప చెయ్యడానికా?

అత్త : అవును. ఒకవిధంగా, అంతే—

దుర్గ : అంటే....

అత్త : దక్షిణాన్ని చోళదేశమూ, పాండ్యదేశమూ అని
మనకి రెండు సామంత రాజ్యాలున్నాయి—

దుర్గ : అవును—

అత్త : అందులో తంజావూరులో వుండే వీరశేఖరుడనే చోళ
రాజు మధురలోవుండే చంద్రశేఖరుడనే పాండ్యరాజు
మీదికి అక్రమంగా దండెత్తి, ఓడించి ఆ పాండ్య
రాజ్యాన్ని ఆక్రమించుకున్నాడట.

దుర్గ : అయ్యో పాపం!

అత్త : అప్పుడు ఓడిపోయిన చంద్రశేఖరపాండ్యుడు శ్రీకృష్ణదేవ
రాయలవారి శరణు కోరితే, వారు సామంతరాజుల కల
హాలు సామ్రాజ్యానికి నష్టమని, మీ మామగారిని ఎన్నిక
చేసి పంపించారు; ఆ దురాక్రమణజేసిన వీరశేఖర చోళుడికి
బుద్ధి చెప్పి పాండ్యుడి మధురారాజ్యం పాండ్యుడికే ఇప్పించ
డానికి వెళ్లేరన్నమాట మీ మామగారు.

దుర్గ : ఓహో, అయితే మామగారు వెళ్ళి చాలాకాలం
అయిందే. ఇంకా తిరిగి రాలేదేం చెప్మా?

అత్త : వస్తారమ్మా, వస్తారు. రాజకార్యములంటే సామా

స్వర్గంగా అంత చప్పున తెమిలేవా మరి? అదుగో విను ఏదో విజయతూర్యారావాలు వినబడుతున్నాయి.

[విజయతూర్యారావాలు]

దుర్గ: అవును. ఉత్తరాదిశనించి వినబడుతూనేవున్నాయి సుమండీ. మామగారు విజయ నగరంలో వేంచేసివున్నారు. మనమిప్పుడే వారి మాట అనుకుంటున్నాం కూడాను.

అత్త: మీ మామగారు కాదమ్మా. ఈ వాద్యాలు ఉత్తర దిశనించి వస్తున్నాయి. అందుచేత తప్పకుండా నాయన విశ్వనాథుడే కళింగంనించి విజయుడై వచ్చివుండాలి.

దుర్గ: నిజమే నంటారా?

అత్త: ఏం విశ్వనాథుడు——

సేవకుడు: (ప్రవేశించి) తల్లీ విజయోస్తు, విశ్వనాథనాయనిం గారు వేంచేశారు.

అత్త: ఏదీ, వెంటనే లోపలికి రమ్మని చెప్పుము. మాటలోనే వచ్చాడు మా నాయన.

విశ్వ: (ప్రవేశించి) అమ్మా నమస్కారం. నీ ఆశీర్వచనం; విజయుణ్ణై వచ్చాను.

అత్త: (దగ్గరకు తీసుకుని) ఏదీ మా నాయన! దిగ్విజయీభవ! సపుత్ర పౌత్ర ప్రాప్తిరస్తు! మాటు బాబూ, ఇన్నాళ్ళు చేయించావేం? నీకోసం కోడలు బెంగ పెట్టుకుందోయ్. పండుగ రోజుల్లో....

విశ్వ: అలాగా.

దుర్గ : మంచితీర్థం కావాలా?

విశ్వ
అత్త } (నవ్వుతారు)

విశ్వ : ఓహో! ఏం మర్యాద!

దుర్గ : అయ్యో, నేనింకా చూడనేలేదు: చేతిమీద ఆకట్టు ఏమిటది?

అత్త : ఏదీ? అయ్యయ్యో. పెద్దదెబ్బ కాదుగద?

విశ్వ : ఏమీ లేదమ్మా, ఇది గణపతికి బుద్ధి చెప్పినట్టు ఆనవాలు.

దుర్గ : మీరెప్పుడూ ఇంతే, శరీరం కాస్త జాగ్రత్తగా కాపాడుకోమంటే వినరు.

అత్త : (నవ్వి) నాయనా, యుద్ధ విశేషాలేమిటి?

దుర్గ : యుద్ధరంగంనించి నాకేం తెచ్చిపెట్టారు?

విశ్వ : (నవ్వుతూ) కీర్తి – చూడండి, మళ్ళీ వచ్చి అన్నీ సావకాశంగా చెపుతాను. నేనింకా రాయలవారి దర్శనం చెయ్యలేదు.

సేవకుడు : జయము, శ్రీ విశ్వనాథనాయునింగారికి!

విశ్వ : ఎవర్రా అది?

సేవ : ఏలినవారి సేవకుణ్ణి!

విశ్వ : ఏం?

సేవ : సార్వభౌముల మంత్రాంగం అత్యవసర సమావేశం జరిగిస్తారట. తమర్ని వెంటనే ఆస్థానంలోకి దయచెయ్య వలసిందని మహారాయలవారి ఆజ్ఞ.

విశ్వ : సరే, నువ్వు పద.

సేవ: చిత్తం.
విశ్వ: అమ్మా, నేను సభకివెళ్ళి సత్వరంగానే వస్తాను.
అత్త: మంచిది నాయనా.
విశ్వ: వస్తా! (నిష్క్రమిస్తాడు)

రెండవ రంగం

[రాయలవారి నిండు సభలో]

వంది: "సమస్త రక్షమ ధీ నిబంధన విద్యా సంక్రందన నాచార్య, సకల సమస్త న్యాయాచల వజ్రపాత, జగతీ విఖ్యాతాంబుజాక్షా, సకల ధర్మ మార్గ రక్ష దశాస్య రాజ్య సముద్ధర వ్యాఘ్ర త్రోవిద్య కాంతీరభా గసమస్త స్తోత్రి శివం సముద్ర పుర వర్ధ నమస్త్రల నాడంబరా!"

జయహో విజయనగర భూపా! శ్రీ కృష్ణదేవ మహారాయ సార్వభౌములకు జయము!!!

[నిశ్శబ్దం]

మొదటి సభికుడు: (రహస్యంగా) అదేమిటి రాయలవారి నేత్రాలు రక్తారుణ ప్రతిబింబాలుగా జ్యోతుల్లా మెరుస్తున్నాయి!
రెండవ సభికుడు: పిడికిళ్ళు బిగిసి, రక్తములారా భయంపుట్టిస్తున్నాయి. ఇవాళ ఏదో కొంపమునిగింది! అంత చనువుగా వుండే అప్పాజీగారు గడగడ వణుకుతున్నారు.
మొదటి: ఉండండి. రాయలవారేదో సెలవిస్తున్నారు.
కృష్ణదేవరాయలు: ఏడీ చంద్రశేఖర పాండ్యుడు?
చంద్రశేఖరుడు: మహాప్రభూ! తమ కటాక్షం. యిక్కడ వున్నాను.
కృష్ణ: ఏమయ్యా మళ్ళీవచ్చావు? ఈసారేం జరిగింది?

చంద్ర: దేవరా! ఏలినవారైతే మాకు రాజ్యం యిప్పిస్తా రమ్మని నాగమనాయునిం వారిని అంపించినారు కాని, అయినవ చోళరాజు దుర్గొట్టి ఆరాజ్యం, పాండ్య రాజ్యం రెండూ తానే కట్టుకున్నాడు.

కృష్ణ: ఏమిటి! మరి మేము అజ్ఞవ్రాయించి నీతో పంపించిన దూత యేడీ?

చంద్ర: నాగమనాయునింగారికే వాళ్ణ్ణ జవాబిచ్చి తిరగతోలే శారు దేవా.

కృష్ణ: అప్పాజీ! ఏదీ ఆ జాబేమిటో వినిపించండి.

అప్పాజీ: చిత్తం (చదువుతాడు) "ఈ గ్రామాలు యీనత్తు జాగ్రత్తచేసేటప్పటికి నేను అనేకద్రవ్యం ఖర్చుచేసినాను. అరాజకంగావున్న రాజ్యంకూడా స్వాధీనములోనికి తేవ డం నుంచి, ఇంతకుమునుపు రాజ్యం నాకు స్వాధీనానికి రాదు. మీరే యీవస్తు కట్టుకుని నాకు అన్నవస్త్రాలకు జరిపిస్తేచాలునని చెప్పుకుంటూవుండే యీ పాండ్యుడికి ఇష్టుడు అనే పెట్టి తనుదగ్గరికివచ్చాడు. ఏదికి రాజ్యంయిస్తే నగరికి తోస్తే గూళలుకూడా రావు. నట్టి అసమర్థుడు. మరిన్నీ వీడు పాండ్యవంశమని చెప్పుకోవడం మాత్రమే కాని జాతికితక్కువట. ఈ దాసీకొడుకుకి రాజ్యం అర్హం కాదుకనుకనే దాన్ని చోళరాజు కట్టుకొని వీణ్ణి వెళ్ళగొట్టి నాడు—"

చంద్ర: హరి, హరీ, అబద్ధం!

కృష్ణ: ఉష్.— చదవండి.

అప్పాజీ: "ఇంతకు అనేకద్రవ్యం యీ సంస్థానముమీద పెట్టి

యింతమాత్రం రాజ్యం స్వాధీనానికి తెచ్చినాను. కనుక నా అర్థం యీనాటు రాబట్టుకొని నేనువస్తానుగాని అంతపర్యంతం నేను వచ్చేది లేదు.

కృష్ణ : ఏమిటి, నాగమనాయుడే మా ఆజ్ఞకు తప్పినడవడం !— ఏమండీ, అప్పాజీ ! ఘనత కెక్కిన మీ రాజనీతి మంత్రాంగం ఎలా ఫలించాయో చూస్తున్నారా ? మీరే కాదూ దురాక్రమణ చేసిన వీరశేఖరచోళుడికి బుద్ధి చెప్పి యీ పాండ్యుడికి యితని రాజ్యం యిప్పించడానికి నాగమనాయుణ్ణి పంపడమే ఉత్తమోత్తమమని సెలవిచ్చారు. అతన్నింకా చాలా పొగిడారే. మాట్లాడరేం ?

అప్పాజీ : బుద్ధి, బుద్ధి !

కృష్ణ : (ఆగ్రహావేశంతో) ఈ నాగమనాయుడు బహు విశ్వాసపాత్రుడని నమ్మి ఇతనికి సర్వసైన్యాధిపత్యం యిచ్చి, ఆ భాగ్యాన్ని మనం కూడా సంక్రమింపజేశాం. మా సద్భావం యింత కాలంనుంచీ త్రాచుపాముకు పాలు పోసి పెంచినట్లయింది. ఎంతటి కృతఘ్నుడు ! ఇంతటి స్వామి ద్రోహానికి ఒకటే శిక్ష. ఈ సభలో కూర్చున్న యింతమంది వీరులలో ఎవరైనా నాగమనాయుని శిరము కొట్టితెచ్చి మాకు చూపగలవారున్నారా ?

[నిశ్శబ్దము]

కృష్ణ : ఏమీ ! ఎవరూ లేరా ? అయితే మేము వీరులని భావించేవారంతా పట్టి పిరికిపందలేనా ? సిగ్గు సిగ్గు. ఇంత మహాసామ్రాజ్యాన్ని ఏకచ్ఛత్రంగా నిర్వహిస్తున్న మా సంస్థానమే శౌర్యవంతులకి గొడ్డుపోయిందా ?

విశ్వ : మహాప్రభూ ! విశ్వనాథుడి కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మీరా మాట అనవలసింది లేదు.

కృష్ణ : ఎవరది ? విశ్వనాథ నాయకుడా ?—ఏమి ?

విశ్వ : ఏలినవారు నాకు ఉత్తరువు యిస్తే నాగమనాయనింగారి శిరస్సు కొట్టి తెచ్చి సమర్పించుకుంటాను.

కృష్ణ : (ఆక్షేపణగా) ఎంత వింతమాట వింటున్నాము. నీ తండ్రి దగ్గరకే నీవు కూడా పోయి కలుసుకోవడానికి మా ఆజ్ఞ అడుగుతున్నావా ?

విశ్వ : మహాప్రభూ ఎక్కడైనా కద్దా ?

ఉ. ఏనును నే స్వామి, భవత్కృపాలన కటాక్షప్రాభవాన్వేత జీ
వను, శౌర్యోదయ రాజకార్య చణు నిర్వ్యాజస్వామిభక్తియుతున్, న
న్నను మానింప ? మదీయ ప్రాణము [illegible] హాయిన్ త్వదర్థం
బై కాదే? నను బంపుడు, తండ్రి శీర్షమయినన్ దెత్తున్
నిజంబింతయున్.

ఏలినవారి సొమ్ము తింటూ వున్నాము. నాకు స్వామి కార్యం ప్రధానం కాని, తండ్రి ఎక్కువ కాదని మనవి చేసుకుంటున్నాను. నా ఆదర్శం—

గీ. తనకు గాంగేయు డెంత సోదరు లయినను,
స్వామిభక్తి విశ్వాస తాత్పర్యగరిమ
కౌరవేశ్వరు పక్షంబు జేరి పోరి
కనడె కర్ణుడు తొల్లి యెంతో కీర్తి?

కృష్ణ : సెభాష్! విశ్వనాథా! నీ కృతజ్ఞత, నీ స్వామిభక్తి ప్రవచన వాక్యాలు విన్నగానే వున్నాయి. కాని—

విశ్వ : స్వామీ, ఈ నా కోర్కె మన్నించి, సెలవిప్పించి

పంపించండి. రేపు విజయదశమినాటికి ఈ కార్యం నేనెలా పూర్తిచేసుకు వస్తానో చిత్తగిస్తురుగాని.

కృష్ణ : మంచిది, విశ్వనాథా! చూస్తాంగదా; పోయిరా.

విశ్వ : మహా ప్రసాదం! సేవకుడికి సెలవు.

మూడవ రంగం

[నాగమునాయని గృహంలో]

దుర్గ : అత్తా, వారింకా రాలేదేం? వారికి రాయలవారిప్పుడే సన్మానం చేయిస్తున్నారు కాబోలు.

అత్త : నాయనకి సన్మానాలకేం లోటుగాని ఏదో మంత్రాంగం ఆలోచిస్తూవుండి వుంటాడు. ఇందాకటినించి నా కుడికన్ను పూరికే అదురుతోందమ్మా; ఏదో దిగులుగా వుంది.

దుర్గ : ఏమిటత్తా అలా అంటావు? అపవాక్యాలు కన్ను అనుమానాలని మీరే చెప్పేవారు

అత్త : అవునుతే. (బయట జోడు చప్పుడు)

దుర్గ : అదుగో, మామా వచ్చేశారు.

[విశ్వనాథుడు వ్యాకులుడై ప్రవేశిస్తాడు]

అత్త : (కంగారుగా) ఏం నాయనా, నీ మొహం అంత వికారంగా వుంది?

దుర్గ : అవును, ఆస్థానంలో ఏమైనా అవమానం జరగలేదు కద?

విశ్వ : (నెమ్మదిగా) అవమానమైనా బాగానే వుండును.

అత్త : ఏమిటి నాయనా అది? చెప్పవూ?

విశ్వ : అమ్మా!

అత్త : నాయనా ?

విశ్వ : నాయకునిగారు చోళరాజుని ఓడించి చోళ పాండ్య రాజ్యాలు రెండూ ఏలుతూ, రాయలవారు ఇంటికి రమ్మని కబురుచేస్తే ధిక్కరిస్తూ సమాధానం పంపేరట.

అత్త : ఏమిటీ ? నిజమేనంటావా ? వారు—

విశ్వ : నాయకునిగారి తల కొట్టి తెమ్మని రాయలవారి ఆజ్ఞ!

అత్త : (నిస్పృహతో) అయ్యయ్యో !

దుర్గ : అయ్యో ! ఎంత అవమానం !

అత్త : ఈ దుర్వార్త వినడానికి నేనెంత పాపం చేసుకున్నానురా నాయనా ?

[ఏడుస్తుంది]

దుర్గ : (ఊరుకోండి అత్తా!)

విశ్వ : అమ్మా, చింతించి ప్రయోజనంలేదు. నాగమనాయకుని తల కొట్టితేగలవారు మా ఆస్థానంలో ఎవరూ లేరా ? అని రాయలవారాగ్రహించి అడిగితే భయంచేత ఎవరు ముందుకురాలేదు. అప్పుడు కృతజ్ఞతాభారంతో క్రుంగుతోన్న నేను—

దుర్గ : (కంగారుగా) మీరు వెళ్ళి తీసుకొస్తానని వాగ్దానం చేశారేమిటి ?

విశ్వ : (పలవరింపుగా) అవును.

అత్త : (ఏడుస్తూ) అయ్యో, నాయనా !

దుర్గ : ఎంతసాహసం చేశారండీ !

విశ్వ : అమ్మా, నాకు ధైర్యం చెప్పవలసిందిపోయి నువ్వే విచారిస్తే ఎలాగ? ఇటుచూడు తల్లీ. వీరపత్నివి, విదుషీమణివి. నీవెరుగని ధర్మమంటూ వుంటుందా? తండ్రి కంటె స్వామికార్యం ఎక్కువ ప్రధానం అని నా విశ్వాసం. దైవం రక్షించి నాయనగారు ప్రాణాలతో దొరికితే ప్రభులసముఖానికి హాజరుచేసి క్షమాభిక్ష వేడుకుంటాను. మరి నాకింక వ్యవధి లేదు. కన్నీరు తుడుచుకుని నన్ను వాత్సల్యంతో ఆశీర్వదించి పంపించు.

అత్త : (దుఃఖంతో) ఏమని ఆశీర్వదించను నాయనా?

గీ. స్వామికార్యాచరణ దీక్ష సాహసించి
తండ్రియను సనుబంధంబు దలపవు కద?
రాగలది మానదెటు, పోయిరా కుమార!
ఎపుడు ధర్మంబొసంగు జయమునపుడు కలుగు!

విశ్వ : అమ్మా, ధన్యుడను. నా హృదయం వజ్రసన్నిభం— దుర్గా మరి—

దుర్గ : ఇంత రాత్రివేళ?

విశ్వ : ఇప్పటికే కాలాతీతమైపోయింది. నేను విజయనగరం నాటికి తిరిగిరావాలి— ఎవరురా అక్కడ!

సేవ : చిత్తం దేవా!

విశ్వ : నువ్వుతక్షణం వెళ్లి మన రెండువేల గుఱ్ఱం, ఆరువేల కాల్బలం వెంటనే మధురసీమలోనికి నడిపించమని మా ఆజ్ఞగా దండపాలకుడితో మనవిచెయ్యి. నేనిప్పుడే కవచా

క్షిపాలు చేసుకుని వస్తున్నాను. భేరీ నగారాలు వేయించు.

సేన : చిత్తం.

నాలుగవ రంగం

[దక్షిణ సముద్రానగర పరిసరాలలో యుద్ధసన్నాహం - రాత్రి విశ్వనాథనాయని యుద్ధ శిబిరం ముందు.]

నాగమ : ఏమిరా ఇంకా ఎంతదూరం పోవాలి? విశ్వనాథ నాయనింగారి శిబిరం సమీపంలోనే వున్నదన్నావే?

సేవకుడు : వచ్చేశాం, అదుగో దేవా! ఆ ఎత్తుగా జెండా ఎగురుతున్నదే ఏలిన వారి కుమారుల శిబిరం.

నాగమ : మంచిది; నువ్వింక దివిటీ ఆర్పివెయ్యి. ఈ వచ్చింది నాగమనాయనింగారని ఎవరికీ తెలియకూడదు.

సేవకుడు : చిత్తం. (దివిటీ ఆర్పుతాడు)

సహారావాడు : ఎవరది? (గద్దించి అడుగుతాడు)

నాగమ : నేను మిత్రుణ్ణి! నాయనింగారితో ఇప్పుడవసరంగా మాట్లాడాలి.

సహారా : ఈ దారిని దయచెయ్యండి లోపలికి. (లోపలికి దారి చూపుతాడు)

[గుడారం లోపల —]

విశ్వ : ఎవరువారు?

నాగమ : నాయనా, నేనోయ్.

విశ్వ : (ఆశ్చర్యంతో) ఏమిటిది నాయనగారు! మీరిలా ఎందుకొచ్చారు యీ శత్రు శిబిరంలోకి. ఇది ప్రమాదమని మీకు తెలీదూ ?

నాగమ : నాయనా! నీతో కొంచెం మాట్లాడాలని. నువ్వు నాకు శత్రుడవా! [illegible] ?

విశ్వ : మీకు ఎలా శత్రుడనయ్యానో చెప్తాను వినండి.

గీ. దీనుడౌ పాండ్యు రక్షింపు డీవె ప్రభువు
నమ్మి మిమ్ముం పెను మహారాజగారి కిపుడు
కంచెయే చేను మేసిన కారణమున
పంపె నన్నెంచి మిమ్ము శిక్షింప తండ్రి!

మీరు రాజులవారి ఆజ్ఞకే తప్పి నడిచారు. మిమ్ము తల గొట్టి తెమ్మని ఉత్తరువు అయింది.

నాగమ : అలాగైతే నా తలకొట్టి అలాగే పట్టికెడుదువుగాని. ముందు నా మాటలు కొంచెం ఆలకించి—

విశ్వ : ఇప్పుడైనా నా పాండ్య రాజ్యం చంద్రశేఖరుడికి పట్టం గట్టి నాతో వస్తే మాట్లాడతాను—

నాగమ : నన్ను చెప్పనీ—రాజులవారి పట్టున నువ్వు ఎన్ని రాజ్యాలు సాధించావు కాదా? నేను నన్ను చాలా రాజ్యం సాధించాను. ఇంతేకాక [illegible] కున్న సంస్థానం నిలబెట్టాం.

విశ్వ : అవును. అది మనకి విధాయకం.

నాగమ : అవునా?—నీవు ఎంత మహోన్నతు చేసినా ఆ ఘనత నన్ను చెందాలిగాని మరొకరికి కాదు. రాజులు విశ్వాసం కలిగిన వారయితే పాండ్యరాజ్యం నాకే ప్రతిష్ఠ కదా

అనుభవిస్తే ఆయనకి వచ్చినదేమిటి. మనం అనుభవిస్తే కొంపపోయిందేమిటి ?

విశ్వ : అది, మనసేవ గుర్తించి వారు మనకి ప్రసాదించాలి కాని మనమే ఆక్రమించుకోవడం ఉచితం కాదు.

నాగమ : ఇంకా! నీ రాజ్యం కట్టడం నీ నిమిత్తమే కాని వేరే కాదు. నేనూ పెద్దవాణ్ణయాను. నాకేం కావాలింక ? నీ అభ్యుదయం తప్ప? నిన్ను బహుతపస్సు చేసి కన్నాము. ఏకపుత్ర విషయం. అందుచేత యీ రాజ్యాలూ, నేను సంపాదించివుంచిన అర్థమున్నూ నీకేయిచ్చి---

విశ్వ : తండ్రీ, మీ రింకిన్ని చెప్పకండి. మీరు సంపాదించిన రాజ్యాలూ, నాకవొద్దు. ధనమూ నాకవొద్దు. స్వామి కార్యానికి తప్పనిచ్చారు గనక మీరు నాకు తండ్రులు కారు. నేను మీకుమారుణ్ణి కాను.

నాగమ : అయితే నా మాట వినవూ ? యుద్ధం తప్ప దంటావా? (తీవ్రంగా)

విశ్వ : నేను రాయలవారి సమక్షంలో చేసిన ప్రతిజ్ఞ పాలించి తీరుతాను. అదే సకల సామ్రాజ్యాలు ఏలడం గనక ఇంక తండ్రీ అని విచారించను.

నాగమ : నేను యీ కొమారుడు కలగాలని బహుతపస్సు చేసి విశ్వనాథస్వామి వారిని ప్రార్థించినందుకు నామీదే కత్తికట్టే కొడుకువి కలిగావు. నీలాంటి కొడుకు నాకు బ్రతికీ, చచ్చీకూడా వొకటే. సరే యుద్ధము చేస్తాను—(చర్రున వెళ్ళిపోతాడు)

విశ్వ : మీరు యుద్ధంచేసినా గెలిచేపాటి బలం భగవంతుడు

మీకు యిష్టమని నా విశ్వాసం.—ఏమంటావురా ?

సేవ : చిత్తం.

విశ్వ : వేయించు యుద్ధభేరీలు.

సేవ : చిత్తం.

అయిదవ రంగం

[యుద్ధ కలకలం — విశ్వనాథ నాయని శిబిరంలో]

సేవ : (కంగారుగా ప్రవేశించి) జయము జయము. ఏలినవారు విశ్వనాథ నాయనింవారికి జయము.

విశ్వ : ఏమిరా ?

సేవ : దేవా, నాయనగారు నాగమనాయనిం వారు పట్టుబడ్డారు! వారి సేనలు చెల్లాచెదరై పోతున్నాయి.

విశ్వ : ఏమిటీ! నిజంచెప్తున్నావా సేవ ?

సేవ : చిత్తం.

విశ్వ : యుద్ధం ఆపుచెయ్యమని నా ఆజ్ఞగా ప్రకటించు.

సేవ : చిత్తం దేవర.

విశ్వ : నాయనగారిని నౌక భద్రగజం మీద అంబారీలో కూర్చోబెట్టి చుట్టూ జాగ్రత్తగా మన ఫౌజులు కదలాలి. వెంటనే విజయనగరానికి ప్రయాణం కట్టించమను.

సేవ : చిత్తం.

విశ్వ : ఇంతకీ నేను చేసిన తపస్సుయొక్క బలం, నాయనగారు ఇంత మాత్రం ప్రాణాలతో దొరికారు.

ఆరవ రంగం

[నాగమనాయని గృహంలో — రాత్రి]

అత్త : (నిద్రలో భయంతో) ఆఁ.... ఆఁ.... ఆఁఆఁఆఁ.

దుర్గ : (లేపుతుంది) అత్తా, అత్తా—ఒత్తిగిలి పడుకోండి; కల వరిస్తున్నారు.

అత్త : (మూలుగుతుంది.)—ఊఁ.

దుర్గ : అత్తా! అత్తా!

అత్త : (మెలకువ వచ్చి) ఆఁ, ఇంక భయం లేదనుకుంటాను. నా ప్రాణాలు కుదుటపడ్డాయి. ఏమిటి దుర్గా! ఇంకా నువ్వు నిద్రపోలేదమ్మా? ఆ దీపం అలా అఖండంగా వెలుగుతోనే వుంది?

దుర్గ : నా కేమిటో నిద్ర పట్టటం లేదత్తా.

అత్త : ఇప్పుడెంత రాత్రవుతుంది?

దుర్గ : తెల్లవార వచ్చిందనుకుంటాను. విశాలాక్షాలయంలో మేలుకొలుపు వాద్యాలు వినబడుతున్నాయి.

అత్త : అబ్బా! నేను.... నాకూ—

దుర్గ : మీరిప్పుడేమిటో కలవరిస్తూంటే నేను లేపాను. ఏదైనా పీడకల రాలేదుకదా?

అత్త : ఏమో, అదేం కలో; నాకు చాలా భయం వేసింది. ఏమిటో అంతా చిత్రంగావుంది.

దుర్గ : ఏమని వచ్చిందికల?

అత్త : అంతా పిచ్చి! మన నగరం ఏదో ప్రాకారంలో వున్న [illegible]లో మీ మామగారు ఏనుగు అంబారీలో వెడు

తున్నారు. ఇంతలో ఎక్కడనించో ఒక పెద్దపులివచ్చి వారిని మింగుతానని దారికడ్డంగా నుంచుని గాండ్రుమని అరిచింది. ఆ పులి రంగురంగుల చారలతో ఎంత అందంగా వుందనుకున్నావు?

దుర్గ: ఊఁ—

అత్త: నేనిదంతా ఒక బురుజుమీద నుంచుని చూస్తున్నాను. చూస్తూండగానే వారు అంబారీమీదనించిపడిపోయి పులి ముందరికి దొర్లుకుంటూ వచ్చారు. నాకింకా భయంతో గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయి. నేనేం చెయ్యలేక పోయాను.

దుర్గ: అయ్యయ్యో? మామగారికేం ప్రమాదం జరగలేదు కద, చెప్పండి?

అత్త: ఆపులి ఉన్నట్టుండి వారిని తనమూపుమీద ఎక్కించుకుని ఎక్కడికో ఎగరేసుకుని పారిపోయింది. పరివారమంతా భయంతో వూరికే హాహాకారాలు చేస్తూ నాలుగుదిక్కులకీ పరుగెత్తుతున్నారట. ఇంతట్లోకీ నాకు మెలకువ వచ్చేసింది.

దుర్గ: అయితే భయం లేదండీ, అత్తా. తెల్లవారుజామున వచ్చిన కలలు నిజమౌతాయంటారు. మామగారికేం ప్రమాదం జరగదనుకుంటాను.

అత్త: ఏమోనమ్మా, నా కేమిటో దిగులుగా వుంది. ఏ విధాన్ని చూసుకుంటామన్నా—ఒక వైపున కుమారుడు ఒకవైపున భర్త! ఎవరికి ప్రమాదం సంభవించినా—

దుర్గ: అత్తా, అలా దిగులుపడకండి. నాకు మాత్రం—

అన్న : ఏమో సరి. ఇంతకీ మనకి వారు ప్రాణాలతో దక్కితే, ఆ విశ్వనాథుడి దయవల్ల——

ఏడవ రంగం

[శ్రీకృష్ణదేవరాయల నిండు కొలువులో——]

సేవకుడు : జయము, ఏలినవారు, విశ్వనాథ నాయనింవారికి జయము !

వంది : క. శ్రీ వేంకట గిరి వల్లభ
సేవాపరతంత్ర హృదయ ! చిన్నమదేవీ
జీవిత నాయక ! కవితా
ప్రావీణ్య ఫణీశ ! కృష్ణరాయ మహీశా !

జయవిజయీభవ ! శ్రీకృష్ణదేవరాయ సార్వభౌములకు జయ!!

కృష్ణరాయలు : సభాసదులారా ! ఈ దినం విజయదశమి పండుగే కాకుండా మనకిచాలా సుదినం. చూశారుకదా. విశ్వనాథ నాయనింవారు స్వామికార్యంకోట తండ్రిని చేయించిన పని ? ఇటువంటి బంటుని ఏలగలిగినందుకు మాకు ఎంతో సంబరంగా వుంది——ఖైదీ ఏడి ?

నాగమ : మహాప్రభూ, బుద్ధి ! క్షమాభిక్ష వేడుకొంటున్నాను.

కృష్ణ : విశ్వనాథా, కనంకైనా తండ్రి అన్నమాట విచారించక స్వామి కార్యం ప్రధానం చేసుకొని యీ విశ్వాసఘాతకుడి తల కొట్టుకొస్తానని అన్నావుగనక నిన్ను చూచి మీ తండ్రి చేసిన తప్పును క్షమించాము. ఇంక నాగమ నాయకుని సంకెలలు విడిపించండి.

[భటులు నాగమ నాయకుని సంకెలలు విడిపిస్తారు.]

విశ్వ : ఏలినవారి కృప!—నాయనగారూ, ఇంత పర్యంతం నేను మీకు శత్రువును. ఇంకిప్పుడు మీరు తండ్రులు. నేను కుమారుణ్ణి. నన్ను దీవించండి.

నాగమ : నాయనా, శాయులవారి కటాక్షం, విశ్వేశ్వరుడి కృపవుండాలి. ఆయురారోగ్యైశ్వర్యాలు పొంది చిరకాలం వర్ధిల్లు.

కృష్ణ : తథాస్తు! చంద్రశేఖర పాండ్యుడేడీ ?

చంద్ర : మహాప్రభూ !

కృష్ణ : ఏమయ్యా, నీకు న్యాయసమ్మతమైన సంతతి లేదన్నావు. మరి నీ—

చంద్ర : నా పాండ్య రాజ్యం విశ్వనాథ నాయనివారికి వ్రాయించి పట్టం కట్టితే నాకు బహు సంతోషం. నాకు యీ జీవితానికి అన్నవస్త్రాలకి లోటు రాకుండా వేయిం పింఛనిప్పించమని మనవి.

కృష్ణ : మంచిది—ఇంత ఉదాత్తమైన సుగుణాలు కలిగిన ఆయన విశ్వనాథునిచేత కొలువు చేయించిన మనకే దోషం వస్తుంది కూడాను. ఈయన మాతో సమానంగా సింహాసనాధిష్ఠానానికి అర్హత సంపాదించుకొన్న భాగ్యవంతుడు. రెండు మార్లు సంస్థానం నిలిపాడు. ఈయన శైవుడు, మేము వైష్ణవులమూ అయినా శివకేశవులయందు మాకు సమాన భక్తి విశ్వాసములే!

అప్పాజీ : ఆ మాట బహు నిబద్ధి దేవా.

కృష్ణ : విశ్వనాథా, నిన్ను మరుస్తే మాకు దైవం సహాయం కాదు. లోనైనం నీవు రెండుమూడు పనులుచేసి మా

దయు సంపాదించు కొన్నప్పుడు నీకు మాతో సమానంగా రాజ్యం కల్పిస్తామని అన్నాము. నీ కీశుభసమయంలో చోళ పాండ్యరాజ్యాలకి పట్టం కట్టుతున్నాము. నీవు దుర్గా మహాలక్ష్మితో మధురానగరానికి వెళ్లి, అక్కడ మాకు సమంగా దక్షిణ సింహాసనాధిపతిగా వుండి ఏలుకో....

సభ్యులు : "జయ, చోళ పాండ్యరాజ్య ద్వయ దక్షిణ సింహాసనాధీశ్వరునకు జయ! వీర విశ్వనాథనాయనిం వారికి, జయ!"

విశ్వ : దేవర కటాక్షం!

కృష్ణ : అప్పాజీ, ఈ శుభవిషయం చిరస్థాయిగా వుండేలాగ శాసనం నిర్మింపించండి.

అప్పా : చిత్తం.

కృష్ణ : ఏరీ, ఆంధ్రకవితా పితామహులు, పెద్దనామాత్యులు! ఆశీర్వచనం చేయించండి!

పెద్దన : (గొంతుక సవరించుకొని)

> గీ. వాసిగన్నావు కాశీనివాసుడైన
> కేవలము విశ్వనాథాపరాభిధాను
> మనుము, నిక చోళపాండ్య రాజ్యముల నేలి
> యనుభవింపు మాచంద్రతారార్క యశము!

కృష్ణ: భేష్! ఇదీ ఆబంగారు పళ్ళెం. కాశీనించి మేము ప్రత్యేకం తెప్పించిన యీ పవిత్ర గంగోదకం యీ నాయన శిరస్సు మీద అభిషేచనం చేస్తాం—విశ్వనాథా, ఈ విజయదశమి

పండుగనాడు, నాడు వేము ప్రతాపరుద్ర గజపతిని శిక్షించిన సువర్ణమణి ఖచితమైన యీ ఖడ్గాన్ని నీకు బహూకరిస్తున్నాము. నీకు విజయ సూచకంగా యీ విజయ కుంకుమ!

(విశ్వనాథ నాయునికి ఖడ్గంయిచ్చి, ఆతని ఫాలభాగం మీద కుంకుమ తిలకం దిద్దుతాడు)

[సభ్యుల హర్షధ్వానాలు] ౨౪·౯-౪౪

పృథ్వీ పుత్రీయ వః

—: పాత్రలు :—

నరకుని ప్రేతాత్మ
కృష్ణుడు
నరకుడు
సత్యభామ
తాత
మనవడు
పృథ్వీదేవి

[దీపావళి ఉత్సవం. టపాకాయలు, మతాబులు, అగ్గిరాముళ్లు, చిచ్చుబుడ్లు తారాజువ్వలు మొదలైన ద్రవ్యాలు, తమ యింటివీధి అరుగు మీద తాత, మనవడు—]

మన : తాతయ్యా! తాతయ్యా! (పరుగెత్తుకొస్తాడు.)

తాత : ఆఁ, తాతా ఇక్కడున్నానోయ్—యెక్కడికి వెళ్లావు?

మన : నేనేం సురేంపక్కవాళ్ళ యింటికి వెళ్ళాను తాతయ్యా. ఆ దేవిటి మన అరుగు నిండా యీ దీపాలెవరు పెట్టారు తాతయ్యా?

తాత : నేనే పెట్టాను తాతా.

మన : దీపాలు నేను పెడతానంటే చూశావా నేనొచ్చే లోగా అప్పుడే అన్నీ నువ్వే వెలిగించేశావా?

తాత : లేదోయ్ నువ్వు వెలిగిద్దుగాని. నీకూ వుంచాను. ఇదిగో యీ దీపాలు వాట్లని వెలిగించి అలా వరుసగా పెట్టు.

మన : ఏవీ – వీధంతా దీపాలతో ఎలా వెలిగిపోతోందో.

తాత : హారి ఆ దీపం కొండెక్కించేశావా!—అలాంకాదు తాతా ఇలా వెలిగించాలి — చూడు — ఏం?

మన : ఈసారి సరిగ్గా వెలిగిస్తాను తాతయ్యా—ఇలాగేనా? ఏం?

తాత : అదీ అలాగ—అది ఆ అరుగు చివర వరసలో పెట్టు.

మన : ఇంకీ దీపాలు నువ్వే వెలిగించు తాతయ్యా, మరి—

తాత : (నవ్వి) అలాగేలే—చూడు—

మన : మన పక్కింటివాళ్లు రామం వాళ్ళూ అప్పుడే మతాబాలూ అవీ కాల్చేసుకుంటున్నారు. తాతయ్యా మరి నా టపాకాయల బుట్టేదీ?

తాత : ఇదుగోనయ్యా, అన్నీ ఇక్కడ నీకోసం సిద్ధంగా పెడితేనే—

మన : తాతయ్యా, మరీ వాళ్ళ రామం నా టపాకాయలు తెచ్చుకొని వాళ్ళ అరుగుమీద సరదాగా కాల్చుకుందాం రమ్మన్నాడు—వాళ్ళ అమ్మ కూడా చెప్పింది—నేను వెళ్లొస్తా, తాతయ్యా?

తాత : ఏం, ఇక్కడ కాల్చుకోరాదూ, నాన్నా?

[ఒక టపాకాయ వచ్చి దగ్గరగా పేలుతుంది.]

మన : బాబోయ్.

తాత : భయం లేదయ్యా.

మన : అదుగో చూశావా, వాళ్ళ రామం విసిరాడు తాతయ్యా, ఆ టపాకాయ. అదినన్ను పిలవడం అన్నమాట. వెళ్లొద్దు, తాతయ్యా?

తాత : నీ యిష్టం; తాతా. పోనీ నీకక్కడ సరదాగా వుంటే అక్కడే కాల్చుకో.

మన : అక్కడ వాళ్ళంతా వున్నారు, తాతయ్యా ఎంచక్క,

మన అసుగుమీద నువ్వూ నేనేగా ? సాయంత్రం దివి
టీలూం వాళ్ళ వాకిట్లోనే కొట్టి వొచ్చ్యానుగా.

తాత : అవును, తాతా—

మన : మేమక్కడ టపాకాయలూ, మతాబులూ అన్నీ
కాలుస్తాం. నీకు చేతకాదు. నువిక్కడ దీపాలదగ్గర
కూర్చోని చుట్టకాలుస్తూ చూస్తూవుండు, ఏంచక్క ఏం ?

తాత : (నవ్వి) అలాగే, నాడు ముందు ఈ బుట్టలోవి
కాల్చిరా. అన్నీ వొకసారి వొద్దు.

మన : అలాగే తాతయ్యా, తే.

తాత : జాగ్రత్తసుమా, తాతా, చేతులూ అవీ కాల్చు
కుంటావు సుమా.

[అక్కడ వాకిట్లో దీపావళీ టపాకాయలు కాలుస్తుంటారు.]

మన : ఇవ్వా లేమ్మ, తాతయ్యా, నువ్వు చూస్తూనే వుంటా
వుగా? ఆబుట్ట ఏదీ ? (బుట్టతీసుకొని పరిగెడతాడు)

[బాణాసంచా ధ్వనులు]

తాత : ఈ గాలి ఎక్కణ్ణించొచ్చింది. దీపాలన్నీ ఇలా కొట్టు
కుంటున్నాయి ?

నరకునిభూతం : ఏమిటయ్యా. ఈ అరుగుమీద ఒక్కరూ
కూర్చున్నారు ?

తాత : (ఉలికిపడి) ఎవరువారు ?

నర : నేనూ

తాత : ఎవరది?—ఎవరూ కనపడటంలేదే !

నర : అయ్యా ఈ వైపు చూడండి.

తాత : ఏమిటది ఇన్ని దీపాల వెలుగులోనూ ఎక్కడా మని

ఎవరూ కనపడడు. గొంతుక మాత్రం దగ్గరగా దిగులుగా వినపడుతోంది. చిత్రంగా వుందే.

నర : నన్నుమీరు చూడలేరు.

తాత ; (కొంచెం నవ్వి) బాగుంది. నా మనవడు నాకు మతాబాలు కాల్చడం చేతకాదన్నట్టుంది. నేనెందుకు చూడలేను ?

నర : మీకు నేను కనబడను. నాకు స్వరమేగాని శరీరం లేదు.

తాత : అయితే నువ్వు దెయ్యానివా, భూతానివా ?

నర: నేనొక ప్రేతాత్మని. ఏం, మీకు భయంగా వుందా ?

తాత : భయమా ? నాకా ? హుఁ. ఈ దిక్కుమాలిన చేతులతో ఎప్పుడు నా చెట్టంత కొడుకుని బలికెక్కించానో అప్పుడే పోయాయి, నాభయమూ, ఆనందమూను. కాటికి కాళ్ళు చాపుకుని కూర్చున్ననాడికి నాకింక భయమేమిటి? —చిత్రంగామాత్రం వుంది.

నర : అయితే నేను సరైన చోటికే వచ్చాను.

తాత : నీకేం కోరిక మిగిలిపోయి యిలా వచ్చావు ?

నర : నాకేం కోరికలు లేవు. ఎందుకుంటాయి ? ఒకప్పుడు నేను మూడు లోకాలనీ ఏక ఛత్రంగా ఏలిన చక్రవర్తిని.

తాత : అలాగా. ఈ ముల్లోకాలనీ పాలించిన మహాప్రసిద్ధ చక్రవర్తు లెందర్నో గురించి మా పురాణాల్లోనూ, శాస్త్రాల్లోనూ చదువు తూంటాం. మీ నామధేయం ?

నర : నన్ను వారాహి అంటారు.

తాత : వారాహా ?—జ్ఞాపక ప్రయత్నంగా—ఇది త్రిలోక

చక్రవర్తులలో ప్రసిద్ధనామం కాదే? వరాహ పురాణంలో[6] కూడా ప్రస్తుట్టు లేదు.

నర : అయితే నా వూహా పట్టభ్రమా. నా కాలంలో, భౌతిక కాయం నశించినా కీర్తికాయం శాశ్వతంగా వుండిపోతుం దని ఒక నమ్మకం వుండేది. నేనన్ని అద్భుత ఘన కార్యాలు నిర్వహించిపోయినా, నా పేరు మీరు విన లేదంటే నా కాశ్చర్యంగానే వుంది.

తాత : ఆశ్చర్యానికేముంది? నాకు తెలియక పోవచ్చును. అసలు మీరిక్కడి కెందు కొచ్చారు?

నర : నేను ఈ మహా విశ్వగర్భంలో యిమిడివున్న దివ్య జ్యోతిష్మంతాలూ, అంధకార బంధురాలూ అయిన సమస్త లోకాలూ సంచారం చేశాను.

తాత : ఓహోహో! ఎంత అదృష్టం! స్వేచ్ఛా ప్రవృత్తాత్మకమైన జీవాత్మ పాంచభౌతిక ఆత్మకమైన, శృంఖల స్వరూపమైన యీ స్థూలదేహం అనే ప్రతిబంధకం ఎందుకో?

నర : అదొక ఈశ్వరలీల, నిన్న మానవుల సాంప్రదాయానం ప్రకారం అశ్వయుజ బహుళ చతుర్దశి కాదూ?

తాత : సరిగ్గా చెప్పారు. మీ కెంత జ్ఞాపకశక్తి!

నర : ఈవేళ నేను నా ఐహిక దేహాన్ని పరిత్యజించి నిశ్శృంఖలుడనైన దినం.

తాత : అలాగా—ఏమిటి!

నర : అందుచేత ఒకసారి యీ భూగోళాన్ని చూసిపోదా మని ఇలా వచ్చాను.

తాత : క్షమించాలి. మీ కింకా మమకారం వదలలేదు.

నర : (కొంచెం వికటంగా నవ్వి) మమకారం త్యజించాలి అనేది ఒక అవశ్యం. మనం మమకారాన్ని విడిచిపెట్టాలను కున్నా అది మనల్ని సులభంగా విడిచిపెట్టదు.

తాత : అది మన ప్రయత్న బలంమీద ఆధారపడి వుంటుం దేమో ?

నర : లాభం లేదు. నేను అనుభవంమీద చెప్తున్నాను— కాని—

తాత : కాని—

నర : ఆ వేదాంత విషయం కాదు. —నేను లోగా ఇక్కడికి అవత రించేప్పటికి ఈ భూలోకంలో అంతా చిత్ర దీపాలంకరణా లతో బాణాసంచాలతో గృహప్రాంగణాలు దేదీప్యమా నంగా వెలిగిస్తూ ఉన్నవ మహోత్సవ ఉత్సాహంలో వుండడం చూస్తే నాకొక భ్రమకలిగింది.

తాత : ఏమని ?

నర : ఈ ఆనందోత్సవాలన్నీ, ఏకంగా, నా ఘనతకి జ్ఞాపకా ర్థంగా చేస్తున్నారేమో అని.

తాత : మీరు కాలధర్మం పొందినతిథీ ఈవుత్సవదినం ఒక నాడే సంక్రమణం అవడం ఆశ్చర్యంగానే వున్నా, ఈ వేడు కలు వారాహి నిమిత్తం కాదని మాత్రం నేను చెప్పగలను.

నర : అందుకే నేను భ్రమపడ్డాను కాబోలు నన్నాను. మరి, ఈ మహదానంద ప్రదర్శనాలన్నీ ఈనాడే ఎందుకు చేస్తు న్నారో కొంచెం చెపుతారా ?

తాత : ఇవన్నీ, పూర్వం ఈ తిథినాడు, లోక సంగ్రహార్థం జరి

గిన ఒక మహదానంద దాయకమైన సంఘటనకి జ్ఞాపక చిహ్నం.

నర ? నేను ద్వాపర యుగంలో వాణ్ణే!

తాత : అయితే ఇంకేం ?—ఆ కాలంలో నరకుడనే త్రిలోక కంటకుడైన భయంకర రాక్షసుడొకడుండేవాడు. వాడు దేవలోకం మీదికి దండెత్తి ఇంద్రుణ్ణి జయించి స్వర్గలోకంలో వుండే సుందరమణి పర్వతాన్ని ధ్వంసంచేసి ఇంద్రుని తల్లి అదితియొక్క జాంబూనదరత్న మండితమైన కర్ణకుండలాలనీ, ఆయనకి వరుణుడిచ్చిన దివ్యశ్వేతచ్ఛత్రాన్ని అపహరించాడు.

నర : (ఆశ్చర్యంతో) ఏమిటి! తరవాత—

తాత : అప్పుడు దేవేంద్రుడు దీనుడై కృష్ణపరమాత్ముని శరణు వేడగా ఆ శ్రీమన్నారాయణుడు సత్యభామా సమేతుడై యుద్ధంలో నరకుణ్ణి చంపి ఇంద్రుడి స్వర్గరాజ్యం ఆయన కిచ్చాడు. అదుర్మార్గుడైన నరకాసురుణ్ణి హరి వధించినదినం గనక ఏటేటా ఆనాడు ప్రజలంతా మహా సంతోషంతో ఉత్సవాలు చేసుకుంటుంటారు!

నర : (సాలోచనగా) ఆనరకుడి జననీ జనకులెవరయ్యా?

తాత : విష్ణువు వరాహావతార మెత్తిన సందర్భంలో ఆ వరాహామూర్తికీ పృథ్వికీ పుట్టాడీ దుర్మార్గుడైన నరక దానవుడు.

నర : (ఆవేశంతో) అబద్ధం అబద్ధం, మోసం !

తాత : అదేమిటి ? ఇందులో అబద్ధమేముంటుంది? ఇదంతా శ్రుతి బద్ధమైన గాథ. ఎవరిని మోసగించారిందులో ?

నర : (క్రోధం తెలియపడి) అయ్యా, ఏమీ లేదు. మీవంటి

అనుభవజ్ఞులూ, వయోవృద్ధులూ కూడా యీ కల్పితమైన అన్యాయగాథ నెలా నమ్ముతున్నారా అని నాకు విచారంగా వుంది.

తాత : కల్పితమా? అన్యాయమా? అయితే నిజమైన వృత్తాంతం మీకు తెలుసా?

నర : తెలిస్తేమాత్రం ఏం ప్రయోజనం? మీరు యుగయుగాల నించి విశ్వసిస్తోన్న కథ నేనిప్పుడు కాదంటే నమ్ముతారా?

తాత : నాకు సత్యాన్వేషణం అంటే ఎక్కువ ప్రీతి. మీరు చెప్పేది సమంజసంగా వుంటే ఎందుకు నమ్మనూ?

నర : అయ్యా, ఆ నరకుడని చెప్పబడిన వాణ్ణి నేనే!

తాత : ఆఁ ఆఁ ఏమిటి? నువ్వేనా ఆ నరక దానవుడివి? ఆఁ?

నర : అవును. నేనంటే మీ కప్పుడే హేయభావ మేర్పడింది. ఇంక నేను చెప్పేది మీరు సహృదయతతో ఆలకించలేరు. చెప్పమనకాదూ, యుగయుగాలనించి యీ భావం మీలో నాటుకుపోయింది. నా సదాశయాలని మరుగుపరిచే దుష్ప్రచారానికి బానిసలై పోయారు మీరంతా అనే నా విచారం. ఈ లోకంలో సత్యధర్మానికి తావు లేదన్నమాట. సెలవు.

తాత : అలా నిస్పృహ పడకు. నీ సత్య చరిత్ర ఏమిటో అసలు చెప్పు. నమ్మడం అనేది వినేవాడి సంస్కారం మీదా, హృదయ పరివర్తనం మీద ఆధారపడి వుంటుంది.

నర : ఆ మాటా___

[ఒక పెద్ద ఫిరంగి పేలినంత ధ్వని, టపాకాయల చప్పుడు.]

మన : (ధూమాన్నించి) తాతయ్యా, వినపడిందా?

తాత : ఏమిటోయ్ అదీ ?

మన : (పరుగెస్తూ వచ్చి) నరకాసురుడికి కోట కట్టాం తాతయ్యా. అందులో నేనే మతాబా బాంబు పడేశాను. 'ఢాం' అని పేలింది. వినిపించలేదూ, తాతయ్యా?

తాత : అబ్బో, చెవులు గింగురెత్తి పోయాయి. అదా?

మన : కోట పేలిపోయింది. నరకాసురుడు చచ్చిపోయాడు తాతయ్యా! (నవ్వుతాడు)

నర : అయ్యయ్యో!

తాత : ఉష్! పిల్లవాడు భయపడతాడు. మాట్లాడకు. రహస్యంగా—

మన : ఏమిటది తాతయ్యా?

తాత : ఏమీ లేదు, తాతా, నువ్వెళ్ళి ఆడుకో.

మన : ఆడుకోనా?

తాత : అదే, పోయి కాల్చుకో.

మన : వస్తున్నానుండరా, రాముం (పరిగెడతాడు)

నర : ఈ చిన్న పిల్లల లేత హృదయాలు కూడా యీ అసత్య విషాలతో పూరిస్తున్నారు! ఈ బాలుడు మీ మనవడా?

తాత : అవును. (విచారంగా) మా వంశానికంతా యీ ఒక్క నలుసూ మిగిలాడు. వీణ్ణే పంచ ప్రాణాలుగా, కళ్ళల్లో పెట్టుకుని గారాబంగా చూసుకుంటున్నాను.

నర : మీకు శ్రుతులు ప్రమాణమా?

తాత : శ్రుతి, స్మృతులు ప్రమాణాలు కాకపోతే ఇంకేది ప్రమాణం యీ ప్రపంచకంలో?

నర : హరిశ్చంద్రుడు నిత్య సత్యవంతుడని ఒప్పుకుంటారా ?

తాత : సందేహ మేమిటి ?

నర : ఐతరేయ బ్రాహ్మణంలో చెప్పబడిన హరిశ్చంద్ర మహారాజు చేసిన్ని అబద్ధాలు ఇంకే సామాన్యుడూ ఆడడు. ఇది విరుద్ధం కాదూ ?

తాత : అంత త్వరితంగా ఒప్పుకోలేను. చూడాలి.

నర : నే చెప్పవచ్చిందేమిటంటే మనం విన్నదల్లా నమ్మెయ్య కూడదు. కొంచెం నిదానంగా ఆలోచించాలి. ఇంక, నా విషయం.

తాత : చెప్పావు కాదు.

నర : నా తండ్రి పేరు వరాహమూర్తి. తల్లి పృథ్వీదేవి. మాది వాసవ వంశం.

తాత : ఇదంతా నేనే చెప్పానుగా ?

నర : భేదం వుంది. వరాహ మూర్తి నా తండ్రి పేరు. విష్ణువు మూడవ అవతారంతో ఏమీ సంబంధం లేదు. అలాగే పృథ్వీదేవి అంటే ఆదిశక్తి ఒక ఉత్తమురాలైన మానవ మాతనతి. కాని మనం దున్ని పంటలు పండించే భూమిగా, మట్టి కాదు. మీ పురాణాల్లో ఎంత అసహజమైన విశృంఖలకల్పనలున్నాయో చూశారా ?

తాత : కావచ్చు. అయినా అవి సత్య గర్భితాలు కూడా కావచ్చు.

నర : అయితే వినండి. మతం ఎంత బలీయమై జీవితాల్ని సాధిస్తుందో మా వాసవ కులం అంతా పరమ మహేశ్వ రార్చకులు.... ఎక్కడో ప్రహ్లాదుని వంటి గడుసువాడు తప్ప.

కాలనేమి, చూడండి పరిషు మాహేశ్వర భక్తాగ్రేసరులు, రావణుడు, భస్మ్రుడు, బాణుడు, మురుడు మొదలైనవారు.

పృథ్వి : అవును. అందరూ వివిధావతారములలో హరిచేత చంపబడినవారే.

నర : నన్ను చెప్పనివ్వండి—అందరూ తపస్సుచేత ఈశ్వరుణ్ణి మెప్పించి దివ్యవరాలు పొందినవారే. కాని మా తల్లి మాత్రం అవనిలో విపరీతమైన వైష్ణవభక్తురాలు. నేను ప్రాగ్జ్యోతిషపురానికి రాజునై క్షత్రియ ధర్మం ప్రకారం పరరాజులని జయించి చివరికి ఇంద్రుణ్ణి కూడా జయించాను. ఓడిపారిపోయిన రాచనగరిలోని ధనంకొల్లగొట్టిస్వీకరించడం విజయులకి పరిపాటేనని మీరూ ఒప్పుకుంటారు. అట్లా నేను శివుడికి ఇలా మూడు లోకాలూ జయించి సుఖిష్ఠంగా రాజ్యం చేస్తూంటే ఇంద్రుడు అసూయాగ్రస్తుడై కృష్ణుణ్ణి శరణు వేడాడు. కృష్ణుడు, దేవతలూ ఎక్కువగా నరులూ వైష్ణవపక్షులు. మా మతంలో కఠోరమైన నిష్ఠలతో కూడి వైష్ణవం లాగ భోగలాలసత్వాలకి తావు లేక పోవడంచేత సహజంగా మా శైవమతావలంబకులు తక్కువ. అందుచేత కృష్ణుడు ఇంద్రుణ్ణి వెనుక వేసుకుని నా మీదికి యుద్ధానికి వచ్చాడు. నేను మా తల్లిగారు పృథ్వీదేవి దగ్గర ఆశీర్వాదం పొందడానికి వెళ్ళినప్పుడు——

రెండవ రంగం

(ప్రాగ్జ్యోతిషపురం—నరకుని ప్రాసాదంలో)

నర : అమ్మా, నమస్కారం.

పృథ్వీ : ఏం, నాయనా ?

నర : అమ్మా, దేవేంద్రుడికి స్వర్గరాజ్యం తిరిగి సంపాదించి పెడతానన్న ప్రతిజ్ఞను పురస్కరించుకుని కృష్ణుడు నా మీదకి దండెత్తి వస్తున్నాడని వార్త వచ్చింది.

పృథ్వీ : అయ్యో, నాయనా.

నర : అదేమమ్మా, ఎప్పుడూ లేనిది యీ నాడిలాంటి అపశ్రుతి వింటున్నాను ? స్వర్గ మర్త్య పాతాళాలని మూడింటిని జయించి ఒక్క గొడుగు క్రిందికి తెచ్చిన నా పరాక్రమాని కిప్పుడేం లోపం కలిగింది ? అంతమంది రాజసూరులను నిర్జించిన నాకు నీ ఆశీర్వాద బలం కూడా వుంటే ఒక్క కృష్ణుణ్ణి గెలవడం ఏమంత ఘనకార్యము.

పృథ్వీ : నాయనా, నా హితవొకటి వింటావా?

నర: ఇప్పుడా సందేహమెందుకు కలిగింది?

పృథ్వీ : శ్రీకృష్ణుడు సామాన్యుడు కాడు, అసమాన ప్రజ్ఞావంతుడు.

నర : అయితే మాత్రం యేం?

పృథ్వీ : ఆయన తలుచుకుంటే ఏమైనా చెయ్యగలడు. వింటున్నాం కాదూ ఆయన ప్రతాపాన్ని గురించి?

నర : అని చెప్పి క్షాత్రధర్మానికి తలవంపులు తేనా?

పృథ్వీ : నామాట కొంచెం పాటించు. స్వర్గరాజ్యం దేవేంద్రుడికిచ్చి, శ్రీకృష్ణుడితో సంధిచేసుకోవడమే రాజనీతి అని నాకు తోస్తోంది. యుద్ధం మానడమే ఉభయులకీ క్షేమం.

నర : అమ్మా, ఈశ్వరభక్తి, పరాక్రమము ప్రజలయెడ శ్రద్ధ ధ్యానము ఇవేకదా రాజధర్మాలు? వీటిలో ఏది నాలో లోటు?

ఏ విషయంలో నేను కృష్ణుడికి తీసిపోతాను? జాతిలో అంటావా, అతనిది యాదవ కులము—

పృథ్వీ : ఇంకచాలు—నాయనా శ్రీకృష్ణుడు నీకు పితృతుల్యుడు. మన వంశానికి మూలపురుషుడైన మీతండ్రి పేరింటివాడూ, ఈయన సాక్షాత్తు శ్రీమన్నారాయణాంశ సంభూతులు. కనుక—

నర : ఈ సంబంధం ఆకృష్ణుడికి మాత్రం తెలియదూ! అలాగయితే పుత్రవాత్సల్య ప్రపూర్ణుడై నాకై పురాక, ఆ దేవేంద్రుడి పక్షం ఎందుకవలంబించాడనను?

పృథ్వీ : ఆయన కింద్రుడిది న్యాయపక్షం అని తోచింది.

నర : ఏమిటమ్మా, నీవెర్రి. శాత్రవ తేజం ప్రజ్వలిస్తున్న పక్షం మాని, ఒక చేతగాని [illegible] రాజ్యమిప్పిస్తానని బహుమతులు దొరటం, ఒకవేళగెలిస్తే తనకీర్తి ఇంకా వృద్ధిఅవుతుందనే దురాశతో కూడిన స్వార్థపరత్వం కాక నాకేమిటి?

పృథ్వీ : మీమామగారాయనకున్న మంత్రతంత్ర శక్తులు—

నర : మనకేమాత్రం? ఆపరమేశ్వర ప్రసాద లబ్ధాలైన మంత్ర శక్తులున్నాయిగా? అవి ఇదివరదాకా మన్ని రక్షించి ఇప్పుడు ద్రోహం తలపెడతాయా? ఇంక తంత్రయంత్రాలన్నావు. మన దండనాథుడైన మురదానవుడు మహామహిమతో నిర్మించిన గిరి శస్త్ర సలిల దహనపవన దుర్గాలని దాటుకుని యీ ప్రాగ్జ్యోతిషం మీదికి రావడానికెవరికి శక్యమౌతుంది?

పృథ్వీ : నాయనా, నీతో ఇంకిన్ని చెప్పలేను. నాఅంతరాత్మ ప్రబోధించిన విషయం చెప్పాను. ఆపైన నీ యిష్టం.

నర : అమ్మా, క్షమించు. నీ అంతరాత్మ వైష్ణవ పక్షపాతిని. రేపు కృష్ణుడితో యుద్ధమెలాగా తప్పదు. జయాప జయాలు ఈశ్వరాధీనాలు, నమస్కారం సెలవు.

పృథ్వీ : నాయనా—

మళ్ళీ మొదటి రంగం

[దీపావళి టపాకాయల ధ్వనులు]

నర : ఆ విధంగా నేను యుద్ధ సన్నద్ధుడనై మాతృ ఆశీర్వాదం కోసం వెడితే నాకన్నతల్లే నాకు అపశకునాలు పలికింది!

మనవడు : (పరుగెత్తుకొచ్చి) తాతయ్యా, నువిచ్చిన బుట్ట ఖాళీ చేసేశాను. ఇంకా టపాకాయలుండాలి కాదూ? ఏవీ ?

తాత : ఇవిగో, ఈ బుట్టలోవి కూడా తీసికెళ్ళు.

మన : నిప్పంటించాకటనింపి ఆ బుట్ట కాలుస్తున్నావా?

తాత : లేదయ్యా, ఇదింకొకటి.

మన : తాతయ్యా, ఆకాశంలోకి జుంయ్ మంటూ పువ్వులు రాల్తూ వెళ్ళిపోతాయి, అదేమిటి ?....అదుగో అవి ?

తాత : అవా ? వాట్లని తారాజువ్వలంటారు.

మన : అవేం, ఆకాశంలోపలికి వెళ్ళిపోయాక అక్కణ్ణించి రంగురంగుల నక్షత్రాలురాలి కిందికి పడిపోతున్నాయి తాతయ్యా. తాతయ్యా, నేనుకూడా కాల్చొద్దూ అవి ?

తాత : ఒద్దు నాయనా, అవి ఒకొక్కప్పుడు చేతిలో పేలిపోయి చేతులు కాలిపోతాయి.

మన : మరీ, రామంవాళ్ళ నాన్న కాలుస్తున్నాడేం ?

తాత : పాపం కాలుస్తున్నాడా మరి? మీరుకూడా వాళ్ళ నాన్న అంత పెద్దవాళ్ళయ్యాక కాల్చుదురుగాని, ఏం?

మన : మరి, నువ్వు పెద్దవాడవేగా? మరి నువ్వెందుకు కాల్చవు తాతయ్యా?

తాత : నేను మరీ పెద్దవాణ్ణి. అందుకే. చేతులు వొణుకుతాయి నాకు.

మన : అందుకని చుట్టకాలుస్తున్నావా? అమ్మ్మో దొంగా! (పరిగెడుతాడు.)

తాత : పాపం.

నర : ఇలాంటి పసివాళ్ళ నిశితమైన బుర్రలలో పెద్దవాళ్ల సంకుచితాభిప్రాయాల్ని నాటుతారు. అక్కణ్ణించి వాళ్ళ స్వతంత్రాలోచనశక్తి మందగించి ప్రతిదానికి ఇతరుల మీద ఆధారపడతారు. ఈ భగినులుకూడా ఇలాంటివాళ్ళ గనక మొత్తం జాతిబుద్ధి యావత్తూ క్షీణించి పోతుంది— ఆ, విన్నారు కాదూ? నా వాదాన్నిబట్టి నా ప్రవర్తనలో ఏమన్నా లోపం వుందంటారా?

తాత : ఏం, అంతా హేతు బద్ధంగానేవుంది—అంతేనా?

నర : కాదు, ఇంకా కొంచెం వుంది. ఆ మర్నాడు నేనుయుద్ధ భూమికి బయలుదేరబోయేంతలో చారులువచ్చి, నా రాజధాని చుట్టూ పరివేష్టించిన దుర్గమదుర్గయంత్రాలన్నిటినీ కృష్ణుడవలీలగా ఛేదించి నగరిమీదికి వచ్చేస్తున్నాడని వార్త చెప్పారు. నాకు దైవం ప్రతికూలం అవడంచేత అప్పటికే నా సర్వసైన్యాధిపతి, పంచశిర మురాసురుడు సపుత్రకంగా వధింపబడ్డాడు. నాకు సంభ్రమం కలిగింది.

ఎదురుగా గరుడ రథంమీద కృష్ణుడు సత్యభామతో సరాగాలాడుతూ ప్రత్యక్షమయాడు, జిత్తులమారి. నాకు విపరీతమైన రోషం పుట్టింది. అతను పాంచజన్యం పూరించి——

మూడవ రంగం

[యుద్ధకలకలం, పాంచజన్య శంఖారావం]

కృష్ణు : సత్యా, యుద్ధరంగం వీక్షించాలని కాంక్షించావు, చూస్తున్నావా, యీ భీభత్స దృశ్యాలు? అంతఃపుర కాంతలు——

సత్య : నాథా, మీ బాహు దుర్గముల మాటున వుండగా నాకేం భయం?

కృష్ణు : ఇప్పటికి యుద్ధంలో తొలి అధ్యాయాలు పూర్తయాయి. ఇంక ముఖ్య ఘట్టం మిగిలింది.

సత్య : నాథా, మన్నించండి, నాకు నూడా——

కృష్ణు : యుద్ధం చెయ్యాలని కుతూహలమా?

సత్య : ఆజ్ఞ అయితే....

కృష్ణు : సాములు నేర్చిన రాచకన్యవు, అయినా సుకుమారివి ——అదెందుకు? నా విల్లేతీసుకో (ధనుష్టంకారం)

సత్య : (బాణంవదలి) ఇలాగేనా?

కృష్ణు : తెలియనట్లు. ఏం ముగ్ధత్వం?

సత్య : ఆఁ, ఆఁ....శూలం!

(రివ్వుమన్న ధ్వని, ఖండించిన చప్పుడు)

కృష్ణు : భయంలేదు. నా గదతో దాన్ని ఖడించానులే. కానీ —ఆహా.

సత్య : ఏం, ఆక్షేపణమా ? గురి తప్పిందా ?

కృష్ణు : నీవిలువిద్యా ప్రదర్శనానికి ఆశ్చర్యమౌతోంది !

సత్య : అబ్బ. పోనిండి. అంత ఎగతాళి అవుతేను—ఎందుకలా చూస్తారు ?

కృష్ణు : నీముఖంలో వీరశృంగార రసాలు రెండూ మూర్తీభవించాయని.

సత్య : ఏం చమత్కారం ! అదేమిటా కలకలం ? బాణాలు రివ్వురివ్వుమని ధ్వని—

కృష్ణు : ఎంత చక్కగా మాట్లాడావు ! వలయాకారంగా నువ్వు కురిపించే శరపరంపరకి దానవ సైన్యాలు చెల్లాచెదరై పోతున్నాయి.

సత్య : నిజమే ?

కృష్ణు : సత్యా, నీయుద్ధకౌశలానికి నాకు చాలా సంతోషం అయింది. నీవుకోరిన రత్నాభరణాంబరాలు అన్నీ ఇస్తాను.

సత్య : నాథా, నీ అనుగ్రహము.

కృష్ణు : అడుగో, చూడు. నరకాసురుడు మదగజాన్నెక్కి మహారోషంతో మనపైకే వస్తున్నాడు. ఇంక ఆవిల్లు నా చేతి కిచ్చి, చూడు.

సత్య : ఇదిగో ఈ ధనస్సుతోపాటు వాడి శిరస్సుకూడా ఒక్కమాటు తొలంచాలి.

కృష్ణు : చక్కగాచెప్పావు ఏదీ ?

[ఏనుగు ఘీంకారం]

నరకుడు : (ప్రవేశించి) కృష్ణా, నా గాయం బారం మన్నించావు
కావు. ఒక అనుష్ఠానికి కాగ్రేయుండుచ్చి నాబోటి ప్రతిభా
శాలితో యుద్ధానికి దిగడం ఏమంత వివేకం? ఇప్పుడైనా—

సత్య : (అపహాస్యంగా) గొప్ప ప్రతిభావంతుడు !

నర : మానినీ, నాకు వినబడకుండా భర్త చాటుగా ఏదో అపహ
సిస్తున్నావు. స్త్రీవై పోయావు—

కృష్ణ : ఆ స్త్రీ ప్రతాపానికే తాళలేక నీ లక్ష సైన్యం
యావత్తూ వెన్నిచ్చి పలాయనమై పోతోంది.

నర : ఏదైనా సహించవచ్చుగాని, అవమానం సహించను
సుమా.

కృష్ణ : అయితే, ఏంచేస్తావు ?

నర : యుద్ధము.

కృష్ణ : దేనికోసం ఇంకా నిరీక్షిస్తున్నావు మరి ? పారిపోయిన
నీ సేనలు తిరిగివస్తాయా ?

నర : ఛీ! కృష్ణా, నీకైతే సిగ్గు ఎగ్గు లేవు. మరి నాకో ?
అబలనొకర్తెను అడ్డు పెట్టుకుంటె సంకోచించి జాలి తలు
స్తాననుకుంటున్నావేమో; అది భ్రమసుమా. నీ టక్కరి
తనం నాదగ్గర కాదు.

కృష్ణ : పాపం, జాలితో కరగక్కర్లేదు, పాషాణంగా మారిపో.

నర : మగవారిముందర మగువ మగతనము చూపుకొంటే
చూస్తూ రణం మానడం అదీ ఒక మగతనమేనా ?

కృష్ణ : గొప్ప పురుషుడవు బయల్దేరావు. ఏదీ చేతనైతే యుద్ధం
చెయ్యవేం ?

నర : మగల మగలైన మా దానవులు మగువలతో యుద్ధం చేసేటంత నీచస్థితికి ఇంకా రాలేదు.

కృష్ణు : ఏమిటీ నీ అధిక ప్రసంగం—అయితే యీ శతఘ్నిని కాసుకో. (పెద్ద ఫిరంగి ప్రేలుతలు కలకలం.)

సత్య : నాథా, భద్రం. ఆఁ, మన విహగరాజరథం.

కృష్ణు : భయం లేదు, సత్యా. వాడు ప్రయోగించిన శక్తి మన్నేమి చేయగలదు ? చూశావా ?

సత్య : మీ పైకి శూలం ఎత్తాడా రాక్షసనాథుడు.

కృష్ణు : పీడ కావరం ఎక్కువై పోతోంది. ఇదుగో చక్రం ప్రయోగిస్తున్నాను.

[నరకుడు వధింపబడతాడు]

సత్య : ఆఁ, ఆఁ, అవున్నయ్యా! కళ్యమూసి తెరిచేంతట్లో ఆ నరకాసురుడి శిరస్సు తెగి మూసింగా ఎలా పడిపోయింది!

మొదటి రంగమే

[యుద్ధ కలకలం, విజయధ్వనులు, శంఖారావం పిమ్మట నిశ్శబ్దం]

నర : అయ్యో, విన్నారుగదా నా చరిత్ర, ఇందులో మీకెక్కడ నే నధర్మంగా ప్రవర్తించినట్లు తోచింది.

తాత : నువ్వు చెప్పిందంతా సమంజసంగానూ, ధర్మ సమ్మతంగానూ వుంది కాని—

నర : మరి ఇంకా, కాని అంటున్నారా ?

తాత : అయితే, నువ్వు పదహారు వేలమంది రాచకన్యల్ని చెరపట్టావని రాశారు, నిజమేనా ?

నర : అవును.

తాత : అది దుర్మార్గ ప్రవర్తన కాదూ ?

నర : కాదు, మా కాలంలో అధికారి అయినవాడెంతమంది కన్యలనైనా వివాహమాడవచ్చుననే ఆచారం వుంది.

తాత : నువ్వు వారిని పెళ్ళిచేసుకున్నావా మరి? చెరపట్టడం వివాహ మౌతుందా ?

నర : అష్టవిధ వివాహాలలోనూ రాక్షసవిధానం వొకటి. భీష్ముడు తన తమ్ముళ్ళకోసం అంబాంబికాంబాలికల్ని ఎత్తుకురాలేదూ. కృష్ణుడు రుక్మిణిని ? అలాగే నేను ఆ పదహారు వేలమందిని పాణిగ్రహణం కోసం తెచ్చాను. ఇంతలోకీ యుద్ధం వచ్చింది. కృష్ణుడు మాత్రం ఏం చేశాడు? తన ఎనమండుగురు పట్టమహిషులూ కాక, పదహారు వేలమంది గోపికలకితోడు యీ నేను తీసుకు వచ్చిన పదహారు వేల రాజకన్యలనీ వివాహం చేసుకుని సంతానం కన లేదూ ?

తాత : వా రాయన్ని వరించారు.

నర : అలాగని పురాణాల్లో వ్రాశారు కాబోలు.

తాత : పురాణాల్లో వ్రాసిందే మా కాధారం మరి.

నర : పురాణాలు ఎవరు రచించారు ?

తాత : కృష్ణద్వైపాయనుడనే వ్యాసులవారు.

నర : ఆ కృష్ణద్వైపాయనుడు కృష్ణ పక్షపాతి. అతనికి ముఖ్య భక్తుడు. అటువంటప్పుడు కృష్ణుడిచేత చంపబడ్డ నన్ను గురించి కృష్ణుణ్ణి కీర్తించే గ్రంథంలో ఘనంగా ఎందుకు వ్రాస్తాడు? రామనామంతో తరించాననుకున్న వాల్మీకి రామాయణంలో రాముడి గుణకీర్తనం చెయ్య

చేస్తాడు? అయ్యా, ఇదంతా ప్రచారవిధాన మహిమతప్ప వేరొకటి కాదు.

తాత: నువ్వెప్పుడైనా నరకలోకం దర్శించావా?

నర: ఇదొక అభూతకల్పన. నేను లోకానికి తీరని అపచారం చేశానా? అందుకు కృష్ణుడు నన్ను సంహరించాడా? దేవతలు సంతోషంతో పువ్వులవాన కురిపించారా? నా పాపఫలం అనుభవించడానికి నాకో అపూర్వ బాధాభూయిష్ఠమైన లోకాన్ని సృష్టించి ఇచ్చారా? ఆ నరక లోకానికి మొదట మృతుడైన యముడనే మానవుడా ప్రభువు? నాకు నరకుడనే ప్రసిద్ధనామం ఇచ్చి నన్నా భావనాకల్పితమైన నికృష్ట నరకలోకంలోకి విసిరి పారేశారా? ఈ పుక్కిటిపురాణం వింటోంటే నాకు నవ్వాలో ఏంచెయ్యాలో తెలియడం లేదు. ఆనాడు యుద్ధంలో నేనే కృష్ణుణ్ణి చంపివుంటే యీపురాణమంతా తారుమారై పోయివుండేది. ఇంతకీ నాకు దైవం ప్రతికూలుడు. అయ్యా మిమ్మల్ని చాలాసేపు కూర్చోపెట్టాను. క్షమించాలి. తెలియని తనంచేత నా చావు నింత పండుగ చేసుకుంటున్నారే భూలోకవాసులని వినేప్పటికి నాకు చాలా కష్టంవేసింది. పురాణప్రచారంమీద అసహ్యం వేసింది. ఇంతకీ లోకులు నాచావుకి వగచినా, పండుగచేసుకున్నా నాకేమీపట్టదు. మీరేదో సత్యజ్ఞాన ధర్మాలంటే ఇదంతా చెప్పవలసి వచ్చింది. అయినా ఆలోచించండి. అనుభవజ్ఞులు. ఆపిమ్మట

కూడా పురాణాలే మీకు సత్య సమ్మతాలని తోస్తే అలాగే నమ్మండి.

తాత : మీరు చెప్పిందంతా నాకు సముచితంగానే తోస్తోంది. కాని చిరకాలంనించి పాతుకపోయిన మా అభిప్రాయాల్ని హఠాత్తుగా ఒక్కసారి మార్చుకోడం అసాధ్యం. ఇంకా సన్నకొంచెం ఆలోచించుకోనివ్వండి.

నర : చివరకి ఒక్క వ్యక్తైనా నన్ను గురించి సహృదయంతో ఆలోచిస్తానన్నవాడు దొరకడం. నా పుణ్యం. అయ్యా, సెలవు మరి (మాయమైపోతాడు)

తాత : మంచిది.

మన : (ప్రవేశించి) ఈ గాలేమిటి? అప్పుడే దీపాలన్నీ కొండెక్కిపోతున్నాయి—తాతయ్యా!

తాత : (ఆలోచనగా) ఆఁ.

మన : తాతయ్యా, ఎవరితోటి మాట్లాడుతున్నావు నే వొచ్చేప్పటికి ?

తాత : (బరువుగా) ఎవరూ లేరు తాతా.

మన : నీలో నువ్వే మాట్లాడుకుంటున్నావా ?

తాత : ఊఁ.

మన : అయితే నువ్వూ పిచ్చి తాతయ్యవా? (నవ్వుతాడు)

తాత : టపాకాయలు కాల్చుకోడం అయిపోయిందా ?

మన : రాముం వాళ్ళ ఇంట్లో కూడా అయిపోయాయి, తాతయ్యా—

తాత : ఉఁహు.

మన : ఇదేమిటి? ఈ బుట్టలో టపాకాయలెందుకి? అమ్మ దొంగ తాతయ్యా. మళ్ళీ దాచుకున్నావా?

తాత : లేదు తాతా, నీకోసమే దాచిపెట్టాను.

మన : ఎందుకు? మళ్ళీ దీపావళికా?

తాత : అవును, రేపు నాగులచవితి వస్తుంది కాదూ? ఆ వేళ మళ్ళీ వీటిన్ని కాల్చుకుందువుగాని.

మన : ఎప్పుడొస్తుంది తాతయ్యా నాగులచవితి?

తాత : ఇంక మూడు రోజులకి.

మన : అబ్బ! ఇంకా మూడు రోజులే? ఇంకనాకు నిద్దరొస్తోంది. తాతయ్యా మరి.

తాత : రా, నాయనా పోయి కళ్ళు, కాళ్లూ, మొహం శుభ్రంగా కడుక్కొని పడుకుందాంరండి.

మన : ఆంజనేయులు దండకం చదువుకోవద్దా?

తాత : నీ ఇష్టం పద.

అవును

—: పాత్రలు :—

రామారావు

జానకి

[రామారావు తనగదిలో కూర్చొని వ్రాసుకుంటూవుంటాడు.]

జానకి : ఏమండీ ఇవాళ కాఫీ అద్భుతంగావుంది కాదూ ?

రామా : అవును.

జానకి : నేను—

రామా : నువ్వుమరీ అద్భుతంగావున్నావు, ఈ ఉషఃకాంతులలో—సరా ?

జానకి : అదేమిటండీ ?

రామా : అవును, నిజమే—ఇంక వెళ్ళి నీపని నువ్వు చూసుకోడానికి వీలవుతుందా ?

జానకి : అయితే నేను—

రామా : అప్పుడే యింకా ఆవగింజలో అరసగమైనా అవలేదు—ఇప్పుడేగదా మొదలుపెట్టాను ?

జానకి : ఏమిటది ? సిగరెట్టా ?

రామా : కాదు కథ. నీకు సిగరెట్టు భోగట్టాయే కావలిస్తే ఇది రెండోది.

జానకి : ఏమిటండీ నేనెప్పుడైనా కాస్త ఏదైనా అడగొస్తే అలా విసుక్కుంటారు ?

రామా : అవునుమరి. నేనెప్పుడైనా కాస్త ఏదైనా రాసుకుందా

మని కూర్చునేసరికి సిద్ధమౌతావు కాస్త ఏదైనా అడగొ
స్తాను.

జానకి : పోనీలెండి, మీకు నేనంత ఎక్కువగావుంటే మంచి
రోజు చూసుకుని మా వాళ్లింటికి పోతాను.

రామా : అంత అదృష్టమా?—ఆమాటకొస్తే ఇవాళ మంచి
రోజే.

జానకి : మీకు పంచాంగం చూడడంకూడా వచ్చునని నాకు
తెలియదే?

రామా : భయంలేదు. నాకు రాదులే.

జానకి : మరి ఇవాళ మంచిరోజన్నారు?

రామా : అవును. పంచాంగం చూడడం సరిగ్గావొస్తే, చస్తే
మంచిరోజు దొరకదు.

జానకి : అయితే వుట్టిదన్నమాట.

రామా : అబ్బే, నువ్వు ఏరోజున మీవాళ్లింటికి ప్రయాణమై
వెడితే ఆరోజే నాకుమంచిది.

జానకి : ఇంతకీ నా శని ఎప్పుడు విరగడైపోతుందా అని చూస్తు
న్నా రన్నమాట?

రామా : అది అంతసులువుగా అయేపనికాదని నాకూ తెలును
ననుకో, ఆ మధ్యని మాటల్లోనో, ఎందులోనో పడతా
నన్నావేమో?

జానకి : పడినా తీరిపోను, మీకథ పూర్తిఅవును పాపం.

రామా : అవునుగాని, వెనకటి కోకావిడ నీలాటిదే మొగుణ్ణి
అడిగిందట—

జానకి : అడగదూ?—ఏమని?

రామా : అసలు నేను లేకపోతే ఏం చేద్దువని—

జానకి : ఈ కథ చాలా సార్లు విన్నాను—చాల్లెండి.

రామా : అయితే, రోజూ శ్రీకాంత్ కథ ఎక్కణ్ణుంచి వస్తుం దనుకున్నావు ?

జానకి : సొంతం రాయడం అలవాటేగా ?

రామా : నువ్వు పూర్తిగా రాయనిస్తేగా ?

జానకి : అయితేను నేనడ్డమొస్తున్నాను నేనా, అన్ని కథలు రాశారు ?

రామా : అవన్నీ నీ అడ్డం లేనాక రాసినవే—అదీ కాక నా మనోధైర్యం కూడా—

జానకి : మీ దగ్గర డబ్బెంత వుందిప్పుడు ?

రామా : నా కోసం బాగా కనిపెట్టావు—కూరలూ అవీ, నిన్ననేగా తెచ్చి పడేశాను?

జానకి : అందుకు కాదు—ఈ మంచిరోజు వృథాగా పోగొట్టక ముందుకే—నా ప్రయాణ ఖర్చులకి—

రామా : ఏమిటి, నిజంగా వెడదామనే మీ వాళ్ళింటికి ?

జానకి : అవును.

రామా : మంచిరోజు చూడటం అంటే మన చేతిలో వుంది గాని ప్రయాణపు ఖర్చు లెవడిస్తాడు, వెర్రిదానా ?

జానకి : ఈ మాత్రం దానికేనా పో, పో అన్నారు ? నడిచి వెళ్ళమనా ?

రామా : పో, పో అంటే పుట్టింటికా ? వంటింట్లోకన్న మాట. ఇంకపద.

జానకి : ఏమిటండీ, మీకోసం తెల్లారగట్ల లేచి ఏదో నేను తంటాలుపడుతున్నది, మంచి కాఫీ పెట్టిచ్చినందుకా మీ బహుమానం?

రామా : నిదానం కాదిది—పతీపత్నీ సంభాషణ క్రమం—

జానకి : ఓహో, నాకర్థం అయింది—నే చెప్తున్నాను.

రామా : అమ్మయ్య!

జానకి : ఇప్పట్లో నేనసలు అడుగుదామనుకొన్నది మరిచే పోయాను.

రామా : ఇంకా వెళ్ళలేదు. మరిచి పోవడం ఏం ఖర్మం! రోజూ జ్ఞాపకం చేస్తున్నావుగా మళ్ళా? నిజమన్న జ్ఞాపక శక్తి—

జానకి : ఉండండి. మాట తోచక నిద్దుర ఊరికేను.

రామా : నేను తోచనిచ్చేదేమిటి, జలగలాం ఊరికే పట్టుకుని నొక్కి పెడుతూవుంటేను? నువ్వేం తక్కువ మాటలు మాట్లాడామనుకుంటున్నావేమిటి ?

జానకి : మీకెప్పుడూ—

రామా : అస్తమానూ మాట్లాడ్తున్నదేగా ? నీ ముఖారవిందం కేసి చూస్తేనేగాని, నాకు మాటలు రావనుకుంటున్నావేమిటి ? అదేదో చెప్పరాదూ త్వరగా.

జానకి : నేను చాలా బాగుంటానని మీరే కాదంటండీ అన్నారు మొన్న.

రామా : అవును, అది మొన్నను!

జానకి : ఇవాళ ఏదీ, ఇంకా అంతా ఇప్పుడే కాదు లేచాం?

పొద్దున్న నిద్రమంచం మీదనించి లేవగానే రంభఅయితే మాత్రం ఏం బాగా వుంటుందేమిటి ?

రామా : అసలు రంభనిద్రపోదు. ఆ అప్సరసలకి చేపల్లాగా కళ్ళు మూతపడవుట.

జానకి : బాగా నేవ్రుంది. రంభ అంటే ఇంకెరంభే నేమిటి ?— తేగింటే తేనే?

రామా : అయితేనూ, ఇదేనేమిటి నువ్వింటాకా అడగడం మరచిపోయానన్న ముఖ్యవిషయం ?

జానకి : ఆc, నిన్న రాత్రి—

రామా : అదా ? అందుకా యీ విసురంతాను? నిన్నరాత్రి సంగతి కడుపులో పెట్టుకోనద్దని చెప్పేను కాదూ? అయిందేదో అయింది....అక్కం అదే పట్టుకుని—

జానకి : అదికాదండీ —అది నేను మరచేపోయాను—నిన్న రాత్రి ఉత్తరమేదో—

రామా : అవును ?

జానకి : మీ స్నేహితుడు—

రామా : అవునవును రాజారావు—

జానకి : అది అడుగుదామనే—

రామా : రాజారావున్నాడు చూశావూ—చాలా మంచివాడు. అలాంటి మిత్రరత్నం మళ్ళీ యింక దొరకదనుకో. నీకు రోజూ చెపుతూంటానుకాదూ ?

జానకి : అందుకే మరి ? నేనువెళ్ళి వంటాఅదీ చేసుకుంటాను?

రామా : అక్కడికి రోజూ నా అనుజ్ఞ తీసుకునే వంట చేస్తోన్నట్టు ?

జానకి : మీతో ఏం మాట మాట్లాడినా తప్పే. ఓ ముద్దూ ముచ్చటా—

రాము : ఓహోహో, మళ్ళీ మొదలెట్టావా ? అబ్బే, ఘంట నుంచి చూస్తున్నాను. నాలుగంటే నాలుగు పంక్తులైనా రాస్తే ఒట్టు.

జానకి : ఏం చెయ్యమంటావు ?

రాము : వంటా అదీని.

జానకి : అందులోకి ఏం చెయ్యాలని ?

రాము : ఆ సమస్యకూడా నాకే ? ఏదో నీ యిష్టమొచ్చింది చెయ్యి. ఇవాళ నాకు ఆకలికూడా బాగా వేస్తోంది.

జానకి : అందుకే మరి—తీరా ఏం చేస్తే ఏం అపకారమౌతుందో అని—

రాము : జానకీ—ఇంకే నయమేల ? నీ పాకశాస్త్ర ప్రావీణ్యమే చెయ్యంగలది కాదు—భక్షశాలాముఖ్యాన్నై పయసంబుకమ్ము.

జానకి : (నవ్వుతూ) మంచి యోగ్యతా పత్రమే !

రాము : పత్రానికి కాదు యోగ్యత—తీర్చడానికి యోగ్యత సూచిస్తూండాలి.

జానకి : నేనింకే నిద్రపోను గాను.

రాము : అప్పుడు—నేనే వస్తాను. పర్వతమే ప్రసక్తి దగ్గరకి వెడుతుంది.

[ఇంకొంచెం సేపయాక వంటయింట్లో —]

రాము : జానకీ, ఎందాకా వచ్చింది ?

జానకి : ఏమిటి ?

రాము : వంట.

జానకి : ఇప్పుడేం, చాలా సేపయింది నా వంటైపోయి.

రామా : ఇదేమిటి, ఇన్నిపదార్థాలు చేశావు? ఇవాళెవరి దైనా తద్దినమనుకున్నావా?

జానకి : ఆ రాజారావో ఎవరో?

రామా : రామరామ—నీనోటికింక అనొచ్చే ముక్క, అనరాని ముక్కా లేదేమిటి?

జానకి : కాదండి—మీ స్నేహితుడు—

రామా : అవును రాజారావు?

జానకి : ఆయన వచ్చారా?

రామా : ఆయన యీ వూరు వస్తాడనే వూహ నీ కెందుకు కలిగింది?

జానకి : మీరే అన్నారు కాదటండీ, నిన్న వుత్తరమొచ్చిందని?

రామా : అవును? అయితే వాడివాళొస్తున్నాడని ఎందుకను కున్నావు?

జానకి : నేనాయన వొస్తున్నారా అని పొద్దున్నకూడా అడిగితే అవునన్నారు కాదూమరి?

రామా : ఒస్తున్నానని రాసినమాట నిజమే—కాని వచ్చే ముందు మళ్ళీ రాస్తానన్నాడని చెప్ప లేదూ?

జానకి : లేందే.

రామా : అయితే వొస్తాడనే యివన్నీ చేశావన్నమాట?

జానకి : అవును.

రామా : పోనీలే, యీకారణానైనా నాలుగుపదార్థాలు చేశావు. నడ్డించు; ఎలాగో తంటాలు పడదాం యిద్దర మూను.

[illegible] : నేనేమో మామూలుగానే భోజనం చేస్తాను. మిగిలిన వంతా మీరే తినాలి. ఏదీ సరిగ్గా చెప్పనందుకు.

[illegible] : ఇదంతా నా మూతిక్కడతా వంటా వేమిటిప్పుడు [illegible] ?

[illegible] : అప్పుడు మరి; గోతులో పారేయ్యమంటారా, యింత ప్రయత్నము చేసి ఇదంతా ఈ కరువు రోజుల్లో ?

మనోరమ

—: పాత్రలు :—

మధుసూదనరావు	మనోరమ
మధుర తండ్రి	మధుర
డాక్టరు	చిట్టితల్లి
నౌకరు	మాణిక్యాంబ

మొదటి రంగం

[మధుసూదనుని గృహం ముంగావున్న తోటలో—రాత్రివెన్నెలలో]

మధుసూదనుడు : (ఆందోళనతో) ఏమండీ, డాక్టరుగారూ! చూశారా, మా మనోరమని?

డాక్టరు : చిత్తం. పరీక్షించానండి

మధు : ఎలావుందామె స్థితి? మరేం ప్రమాదం లేదుకద?

డాక్టరు : ప్రమాదమా? అబ్బే, మరీ కాఠిన్యం ఏమీ అవసరం లేదు; కాని—

మధు : కాని, అంటున్నారుమరి?

డాక్టరు : కాని ఆమెకి బాగా విశ్రాంతి అవసరం అనుకుంటానిప్పుడు.

మధు : అయితే వొంట్లోఏమీ లేదంటారా? ఏమిటో నాలుగురోజు లోలాగా, నాలుగురోజు లోలాగా వుంటోంటుంది. మనసిచ్చి సరిగా మాట్లాడదు.

డాక్టరు : ఆమె కిప్పుడు నిస్త్రాణ తప్ప వొంట్లో ఏమీ జబ్బు

లేదు పాపం యీ పురుడు వచ్చిన ఏడాదినించి ఆమె యేదో చింతతోనే వుంటున్నారు.

మధు : బలం చెయ్యడానికెన్ని మందులిప్పిస్తున్నాం, అక్కడికీని? మీరు చూస్తూనే వున్నారుగా ?

డాక్టరు : ఆమె మనస్సు వ్యాకులత చెంది వుండడానికేమైనా కారణం వుందా అంటే అదీ కనపడదు!

మధు : నా స్వభావం మీకు తెలియదూ ? ఆమె సౌఖ్యమే నా సౌఖ్యం. ఆమె మనస్సు హాయిగా వుండి, ముఖం కల కలలాడుతుంటేనే నా కవ్యయానందం.

డాక్టరు : ఏమైనా, ఆమె మనస్సులో వ్యాకులతకి తావు లేకుండా అన్ని విధాలా ఆహ్లాదం కలిగించే సుఖ వాతావరణం ఆమెచుట్టూ కల్పించడానికి మీరు నిరంతరం ప్రయత్నం చెయ్యాలేమో అనుకుంటాను.

మధు : ఆ విషయంలో నేనెప్పుడు లోపం చేశాను? మనోరమ సౌఖ్యంకంటె నాకు వాంఛించడానికేముంది ? మీరేం చెయ్యమంటే అది ఎంత దుర్ఘటమైన పని అయినా చేస్తాను.

డాక్టరు : ఆమె ఏదైనా సముద్రతీరంలో వుండి కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోడం చాలా అవసరం. ముఖ్యంగా యీ మండు వేసవి రోజులు గడిచేదాకా.

మధు : అలాగే, అవస్యం—ఏవూరు బావుంటుందంటారు. వెంటనే ప్రయాణ ప్రయత్నం చేయిస్తాను.

డాక్టరు : మద్రాసయితే సర్వవిధాలా బాగుంటుంది.

మధు : మంచిది. అక్కడ నాకు పనికూడా వుంది. అయితే

ఆమెతోపాటు అక్కడ రెండు మూడు నెలలుండిపోడానికి నాకు వీల్లేదేమో అని భయంగావుంది.

డాక్టరు : మీరు తప్పకుండా ఆమెకూడావుండాలి. ఆమె మిత భాషిణికూడా అంటున్నారా. ఆమెకెప్పుడూ సంతోషం గలిగే మాటలుచెపుతూ, నవ్విస్తూ సంతోషానందం కలిగిస్తూ మీరు దగ్గరవుంటేనే ఎక్కువప్రయోజనం కలుగుతుంది. ఆమె మనస్సు నిర్మలపడడానికి ఆనందంవంటి దివ్యౌషధం ఇంకొకటి లేదు.

మధు : సరే. అంతగా నాకు తొందరపనేదైనావుంటే ఇంటికొకమారువచ్చి చూసుకుని మళ్ళీవెంటనే పట్నం తిరిగి వెళ్లిపోతూవుంటాను. అయితే రెండు మూడు రోజుల్లో ప్రయాణం నిశ్చయిస్తాను.

డాక్టరు : మంచిది. మరి నాకు సెలవాండి?

మధు : నమస్కారమండి డాక్టరుగారు.

డాక్టరు : నమస్కారమండి. మధుసూదనరావుగారు—సెలవు! (నిష్క్రమిస్తాడు)

మధుసూ : ఎవరలా వెళ్ళేది?

మధుర : (ప్రవేశించి) నేనండీ. మీరిక్కడున్నారా?

మధుసూ : ఎవరు, మధురా? ఇంతరాత్రివేళ ఒక్కతెవూ ఇలా వచ్చావేం?

మధుర : రాత్రేమిటి, వెన్నెల పుచ్చపువ్వులా కాస్తోంటేను? ఇంత రాత్రివేళ మీరీ తోటలో ఏంచేస్తున్నారు?

మధుసూ : ఈ పుచ్చపువ్వులాంటివెన్నెల వృథా అయిపోతోందని యీ పచ్చికమీద పచార్లు చేస్తున్నాను.

మధుర : అబ్బ, మీారు తమాషాగా మాట్లాడబోయిని ప్రయ త్నిస్తున్నారుగాని, మీా మనస్సు ఏదో కలతగావుందని నేను గ్రహించలేననుకున్నారా ?

మధుసూ : లేదు, మధురా, మనోరమకి—

మధుర : ఏం, మళ్ళీజ్వరం వచ్చిందా ?

మధుసూ : లేదు. ఇవ్వాళ డాక్టరు చూసివెళ్ళేడు. ఆమె మన స్సుని ఏదో వేదనపట్టుకొని పీడిస్తోందనుకుంటాను. ఎవరి తోనూ చెప్పదు. వొంట్లో బాగానేవుందిట—

మధుర : అంత చక్కని ఆరోగ్యం ఆమెది. ఇలా నీరసించి పోతూండటం చూస్తే....

మధుసూ : అదే బోధపడటంలేదు. ఏమిటో ఏమీా తోచక యిక్కడ పచార్లుచేస్తున్నాను.

మధుర : ఏంతోస్తుంది మరి ?—డాక్టరేమంటాడు ?

మధుసూ : ఏ డైనా సముద్రతీరానికివెళ్ళి కొన్నాళ్ళపాటు విశ్రాంతి తీసుకోడం అవసరం అంటున్నాడు.—సర్లే, మా గొడవకేంలే. ఏమిటీ విశేషం ఇవాళ ?

మధుర : విశేషం ఏమీా లేదు. నాన్నగారింకా ఇంటికిరాలేదు. ఇప్పుడే నా భోజనం అయింది. పోనీ ఒకసారి అక్కగారిని చూసి వెడదామని అమ్మతో చెప్పి యిలా వచ్చాను.

మధుసూ : అమ్మగారు కులాసాగా వుంటున్నారా ? ఈ మధ్య మీా యింటికి రావడమే పడింది కాదు.

మధుర : అదేకులాసా. మీాకు తెలుసునుగా, అమ్మకెప్పుడూ ఏదో వొక ఘూలుగే. ఎప్పుడూ ఎక్కడికీ కదలదు.

మధుసూ : మరే, పాపం.

మధుర : నాకు నవ్వొస్తోంది

మధుసూ : ఎందుకు ? నేనుకూడా నవ్వనా ?

మధుర : కాదు మాఅమ్మకి నిన్నరాత్రి ఒక విచిత్రమైన కల వచ్చిందట.

మధుసూ : అవును. ఆవిడకి తరచు కలలొస్తోంటాయి

మధుర : రావడమేకాదు, ఆ పిచ్చి కలలన్నీ నిజమౌతాయని ఆవిడ నమ్మకం.

మధుసూ : నిన్నటి కలేమిటి ?

మధుర : నవ్వకండేం మరి చెపుతాను.

మధుసూ : నవ్వనులే, చెప్పు.

మధుర : మీరు పెంచుకుంటూవున్న పిల్లి పెరుగు అన్నంతిని చెప్పకుండా ఎక్కడికో పారిపోయిందిట.

మధుసూ : పిల్లా ?

మధుర : కలలోను___

మధుసూ : ఊఁ.

మధుర : మా పంజరంలో వున్న చిన్న పావురం ఒకటిలిన్నగా ఎగిరివచ్చి మీ దాబామీద వాలిందట.

మధుసూ : కొంపా ముట్టిదే—

మధుర : వినండి మరి—ఊఁ—ఆ పావురం ఆయాసంతో రొప్పుకుంటోంటే మీరు పట్టుకుని మెల్లిగా దువ్వుతున్నా రట. ఆ పారిపోయిన పిల్లి ఇంతట్లోకే ఎక్కడినుంచో వచ్చి గోడమీద కూర్చుని మీచేతిలోవున్న పా [illegible] సి కొర కొర చూస్తోందట. పాపం అసలే భయపడుతోన్న పావు

[illegible] చూస్తున్నావా ? అని మీ [illegible]
[illegible] మేశారట.

మధుసూ : [illegible] ! తరవాత ?

మధుర : ఆ [illegible]ంగా మా అమ్మకి [illegible]సిందిట! ఇది [illegible] నవ్వురావటం లేదు ?

మధుసూ : [illegible]ంది, మధురా — మరి నవ్వవద్దన్నావుగా ?

మధుర : నేనివాళ ఇద్ది తల్చుకున్నప్పుడల్లా నవ్వుకుంటూనే వున్నాను.

మధుసూ : మరి, నీ వివాహం సంగతేమీ కలలు రావటం లేదూ, మీ అమ్మగారికి, మధురా ?

మధుర : నా వివాహమా ?

మధుసూ : అవును —

మధుర : నేను వివాహం చేసుకోను మా అమ్మకి తెలుసును.

మధుసూ : అదేం వ్రతం మధురా? నేను మీ నాన్నగారితో చెప్తానుండు.

మధుర : నేనంటే మీకిష్టం లేదూ ?

మధుసూ : ఎందుకు లేదూ ? చిన్నప్పుడెంత అల్లరి చేసేదానవు! ఆ చిలిపితనమంతా ఇప్పుడేమై పోయిందో !

మధుర : ఇప్పుడు [illegible] యింకా అల్లరి చెయ్యమంటారా ? నేనెంత వుడికించినా మీరెన్నడూ కోపగించి [illegible]. ఎప్పుడూ నవ్వుతూ నన్నెంతో గారవంగా చూసేవారు.

మధుసూ : నువ్వంటే నాకెప్పుడూ [illegible], మధురా. అన్నీ సుఖస్వప్నంలాంటి దినాలు; అవి మళ్ళీరావు —

మధుర : ([illegible]) మళ్ళీరావు — అమాయికమైన ఆ తియ్యని

పసితనపు పోయినే మననంచేసుకుంటూ నాజీవిత శేషాన్ని గడపడానికి నిశ్చయించుకున్నాను.

మధుసూ : అదేమిటి, వెర్రిపిల్లా—ఇలాచూడు. పాలుపొంగు తోన్నట్టు పుష్కలమైన యీ తరుణవయస్సులో నీకీ వైరాగ్యచింత ? నేను వివాహమాడలేదూ ? నువ్వు 'సై' అంటే చాలు కళ్ళకద్దుకుని పెళ్ళాడి నిన్ను సుఖింపచెయ్యాడానికి సిద్ధంగావున్న అనురూపవరులెందరో వున్నారు. కనుక, నా మాటవిని—

మధుర : క్షమించండి. నా శ్రేయస్సు కోరేవారిలో మీరే ముఖ్యులు. వివాహప్రశంస నా మనస్సుకి కష్టంకలిగిస్తుంది.

మధుసూ : నీ యిష్టం. నీ ఆంతరంగిక విషయం నేను ప్రస్తావించి వుండకూడదు. నీ సౌఖ్యమాలోచిస్తున్నాననే అహంభావం ప్రదర్శించాను.

మధుర : మీకు కృతజ్ఞురాలను. నేనువచ్చి చాలా సేపయింది. ఒక్కసారి లోపలికి వెడదామా ? అక్కగారిని చూసి—

మధుసూ : యీపాటికి నిద్రపోతూవుందనుకుంటాను. అయినా—

మధుర : అయితే వొద్దులెండి. ఆమెకిప్పుడు నిద్రాభంగం కలిగించడంకూడా మంచిదికాదు. రేపు కొంచెం పెందరాళే వస్తాను.

మధుసూ : నేనే వచ్చి నిన్ను మా యింటికి తీసుకొస్తే ఎలా వుంటుంది ?

మధుర : అంతకంటేనా ? మా అమ్మా, నాన్నకూడా ఎంతో సంతోషిస్తారు.

మధుసూ : నీకేమైనా మంచి బహుమతికూడా తెచ్చి పెట్టా లనుకుంటాను!

మనోర : తెచ్చిపెట్టొద్దు మరి? ఏం తెస్తారు చెప్మా!

మధుసూ : అయ్యో, ముందే చెప్పేస్తారా, అలాగ?

మనోర : అవును. చెప్పరన్నట్టు.

మధుసూ : మనోరా, జ్ఞాపకముందా—చిన్నప్పుడు నేనెప్పుడు మీ యింటికి వచ్చినా, 'నాకేం తెచ్చి పెట్టారు?' అని తెచ్చిందిచ్చిందాకా పట్టుకుని వొదిలేదానవు కాదు ?

మనోర : లేపుకూడా పోలేదు; తెలిసిందా?—జీవితం అంతా యిలా మల్లెపువ్వుల్లాంటి పండువెన్నెలలో—

మధుసూ : పువ్వుపువ్వులాగ అవ్వాలి అంటావా ?

మనోర : (నవ్వి) అబ్బ. మీకెప్పుడూ యింతే.

మధుసూ : మనోరా, యీ వెన్నెలలో ఆ విపరీత శక్తివుంది. మనం ఇలా హాయిగా మాట్లాడుకుంటోంటే కాలం యిట్టే గడిచిపోతుంది. మనకి తెలియకుండానే ప్రసంగం అతీత మార్గములలో విహరిస్తుంది.

మనోర : అబ్బ, ఎంత ఆలస్యమైపోయింది! మరి నేను వెళ్ళి వస్తాను. అన్నట్టు, మీ చిన్నిపాప ఎలావుంది ?

మధుసూ : పడుకుంది, తల్లితోపాటు పిల్లాను—

మనోర : పాపం,—ఇంక మీరుండండి.

మధుసూ : ఏమిటి, ఇంత రాత్రివేళ యింటికి ఒంటరిగా వెళ్ళడమే ? ఉండు, నేనువచ్చి దిగబెడతాను.

మనోర : అక్కరలేదండి. ఒక్కతెనూ రాలేదూ ? నాకేం భయం.

మధుసూ : నీకు భయం లేదు కాని, నాకుంది! పద.

మధుర : మీ యిష్టం. మీరు తోడు రావడం నా కానందమే కాని—

మధుసూ : నా కాలస్యం అవుతుందనా ? వెన్నెలరాత్రి అయిపోయిందాకా ఆలస్యం తెలియదు, మధురా?

మధుర : నిజమే—(ఇద్దరు నిష్క్రమిస్తారు)

రెండవ రంగం

[మధుర ఇంటిముందు]

మధుర : (తలుపుతట్టి) నాన్నగారూ........నాన్నగారూ.... (పిలుస్తుంది)

మధురతండ్రి : (లోపలనించి) ఆఁ ! వచ్చే !........ఎవరు ?

మధుర : నేనే, తలుపు తియ్యండి.

మధుర తండ్రి : (తలుపు తీసి) ఏమమ్మా, ఇంత సేపున్నావు? ఒక్కత్తెవే....

మధుసూ : నేనుకూడా వచ్చానండి.

మ. తండ్రి : ఎవరు ? మధూ ! ఏం, బాబూ, నువ్వే వచ్చావా ఇంతదూరం ? పోనీ ఎవరినైనా పంపించలేక పోయావుటయ్యా ?

మధుసూ : ఫరవాలేదండి, నేనెందుకు రాకూడదు ? చల్లగా వెన్నెలలో కాస్తదూరం నడిస్తే బాగుంటుందని....

మ. తండ్రి : మంచిపనిచేశావు బాబు—రా, లోపలికి రాండి.

మధుసూ : లేదండి నేను వుండటంలేదు. ఇంకా ఆలస్యం అయిపోతుంది.

మ. తండ్రి : అప్పుడే వెళ్ళిపోవడమే? కాసేపు కూర్చున్నావు కావు, నిలబడేవున్నావు.

మధుర : కూర్చోండి.

మధుసూ : లేదు, మధురా, వెడతాను.

మ. తండ్రి : అయితేనూ, అమ్మాయికేదో కొంచెం సుస్తీ చేసిందన్నారు?

మధుసూ : మనోరమకా? అబ్బే, మామూలు నలతేనండి.

మ. తండ్రి : పాపం, వట్టి అర్భకురాలైపోయింది.

మధుసూ : మరి నేను వెళ్ళొస్తానండి.

మ. తండ్రి : మంచిది, బాబూ, ఎప్పుడైనా కాస్త దర్శనం యిస్తోవుండు. ఏదో, పేదవాళ్ళం.

మధుసూ : ఎంత మాట!—వస్తాను మధురా?

మధుర : నేను మళ్ళీమిమ్మల్ని దిగబెట్టక్కర్లేదూ?

(నవ్వుతుంది.)

మ. తండ్రి : మధురా!

మధుసూ : నేనింటికి తిన్నగా వెడతానో లేదో అని మధురకి భయంలెండి.

మ. తండ్రి : సరేమే.

మధుసూ : సెలవండి.

మధుర : నాపేరు తల్చుకుంటూ వెళ్ళండి. మీకేం భయం వుండదు;

మధుసూ : అలాగే— (నిష్క్రమిస్తాడు)

మూడవ రంగం

[మధుసూదనుని గృహం—రాత్రి—మనోరమ పడకగది]

మధుసూ : (ప్రవేశించి, నెమ్మదిగా) మనూ!........మనూ! పాపం, నిద్రపట్టిందికాబోలు—(లైటు వెలిగించి) అరే! పక్కమీద లేదే! ఎక్కడికి వెళ్ళిందిచెప్మా? చిన్న మనోరమ చిట్టి నిద్రలో ఏవో పిచ్చికలలు కంటోంది కాబోలు. అబ్బ! ఏం తోసినవ్వు! (కూతురుని ముద్దుపెట్టుకుని) చిట్టి తల్లీ! మీ అమ్మ ఎక్కడికి వెళ్ళిందోయ్, నిన్నొక్కర్తెనీ ఇక్కడే విడిచిపెట్టి? ఓస్, ఏం బద్ధకాలు. బజ్జో, జోకొడతాను....మనూ! మనూ! (పిలుస్తాడు)—ఇంకా రాదేం? ఎక్కడికి వెళ్ళిందో?—ఎవరురా అక్కడ?

నౌకరు : (ప్రవేశించి) పిలిచారాండయ్యగారు?

మధుసూ : (గదివెలుపలికివచ్చి) అమ్మగారెక్కడరా?

నౌకరు : అమ్మగారాండి?

మధుసూ : అవును.

నౌకరు : గదిలో లేరండి, బాబు?

మధుసూ : లేరురా—చాలా సేపయింది. ఎక్కడికెళ్ళారో చూడు.

నౌకరు : చిత్తం. (నిష్క్రమిస్తాడు)

మధుసూ : (తనలో) ఇంతరాత్రివేళ ఒక్కర్తె ఎక్కడికి వెడుతుంది? ఇంతసేపు—(నౌకరునిచూసి) ఏంరా?

నౌకరు : (ప్రవేశించి) ఎక్కడా లేరండి, బాబు—

మధుసూ : ఇల్లంతా చూశారా?

నౌకరు : చిత్తం, దీపాలన్నీ వెలిగించిచూశాం, బాబు—

మనోహర : తోటలో చూశారా ? వెన్నెల్లో చల్లగావుంటుందని కూర్చుంటోందేమో ?

నౌకరు : ఎక్కడా అవుపించలేదు, బాబు—నౌకర్లంతా దీపాలు తీసుకుని తోటంతా వెతికొచ్చారండి.

మనోహర : ఆఁ, ఏమిటి! తోటలోనూ లేదూ ?

(వుత్కంఠగా గదిలోకి వెళ్ళి ఖంగారుగా చూసి)

ఏమిటీ విచిత్రం! ఎక్కడికిపోయావు మనూ?—(ఆశ్చర్యంతో) తెల్లకాగితం మీద వుత్తరం ఎక్కడిదీ!

(ఉత్తరం చింపి చదువుకుంటాడు.)

నౌకరు : బాబుగారు సినిమాకెళ్ళగానే అమ్మగారు బల్లమీద దేనిమీదో వుత్తరాలు రాసింది, అన్నమ్మగారు; ఇది....

మనో : (కోపంతో) ఛీ, మనోరమా! రాక్షసీ! విశ్వాస ఘాతకురాలా! నీమీద జాలిచేత నాహృదయాన్నికూడా బలిచేస్తూను నీ మనస్సెక్కడ కష్టపడిపోతుందో అని అతి జాగ్రత్తగా మసులుకుంటున్నందుకు ఫలితంగా నీవుచేసిన మోసం? నీలోని హృదయం ఏ మంటకలిసిపోయింది? ఏ పాపమెరుగని పసిపాపను, ప్రాణతుల్యమైన భర్తను విడిచి ఇప్పుడింత దొంగలాగ పారిపోతావా? ఇదంతా నా శ్రేయస్సు, సౌఖ్యము కోరి చేసినపనా? నువ్విట్లా గోముఖవ్యాఘ్రానివని నాకు కలలోనైనా ఎన్నడూ తోచ నిజస్వరూపం ఇదిగాదే యిన్నాళ్ళూ!—హూఁ, నిన్నని ఏంలాభం ?

[వంటిపిల్ల లేచి ఏడుస్తుంది]

మధుసూ: అయ్యో. చిట్టితల్లి లేచి యేడుస్తోంది. ఇప్పుడు నేనేం చెయ్యాను? (పంటిపిల్లను సముదాయిస్తూ) ఊరుకో అమ్మా, చిట్టితల్లీ; నువ్వింకా తల్లిలేని పిల్లవైపోయావు. ఈ ఖర్మంఅంతానాది (జోకొట్టి)ఒరే!(నౌకరును పిలుస్తాడు)

నౌకరు: బాబ్బాబు........

మధుసూ: నౌకర్లందర్నీ వెంటనే వెళ్ళిపూరంతా వెతకమను. అమ్మగారు, కాదు ఈ దురాత్మురాలెక్కడికో వెళ్ళిపో యింది. ఎక్కడున్నా ఇంటికి తీసుకురండి.

నౌకరు: చిత్తం.

మధుసూ: నువ్విక్కడ పిల్లదగ్గరుండిజాగ్రత్తగా చూస్తుండు. నేనిప్పుడే వస్తాను. (నిష్క్రమిస్తాడు)

నౌకరు: చిత్తం.

నాలుగవ రంగం

[మధుసూ ఇంటిముందు—రాత్రి]

మధుసూ: (తలుపు కొడతాడు.)

మ. తండ్రి: (లోపలనించి) ఎవరువారు?

మధుసూ: నేనండి, మధుసూదనుణ్ణి. తలుపు తియ్యండొక సారి.

మ. తండ్రి: (తలుపుతీసి) మధుసూదనరావా? ఏం బాబు మళ్ళీవచ్చావు. ఇంటికెళ్ళలేదూ ఇంకా?

మధుసూ: వెళ్ళేవచ్చాను.

మ. తండ్రి: ఏమిటలా కంగారు పడుతోన్నట్టు కనపడు తున్నావు. లోపలకొచ్చి ఒక్కక్షణం—మరేంలేదుకద?

మనూషా: మనోరమ ఎవరితోనూ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయింది.

మ. తండ్రి: (విస్మయంతో) ఆఁ, ఏమన్నావు? మన మనోరమ—

మనూషా: ఎక్కడికో వెళ్ళిపోయింది.

మ. తండ్రి: నిజమే?

మనూషా: ఇంటికి వెళ్ళేప్పటికే లేదు.

మ. తండ్రి: ఇంట్లో ఎక్కడైనా—

మనూషా: లేదు. నౌకర్లు లైట్లు వేసుకుని ఇల్లూ, తోటా అంతా గాలించారు. ఎక్కడా లేదు. ఊరంతా వెతకమని పంపించాను. కాని దొరుకుతుందని ఆశ లేదు. ఇల్లువిడిచి శాశ్వతంగా వెళ్ళిపోయుంటుంది.

మ. తండ్రి: ఏమిటీ ఆశ్చర్యం; అదెంత సాహసించే మనిషిలా కనబడలే......

మనూషా: పయోముఖ విషకుంభం!

మ. తండ్రి: పోనీ, తనకింత కారణం ఏమైనా వుందేమో అంటే, నీలాంటి ఉత్తముడు భర్తగా దొరకడమే బహు అదృష్టం.

మనూషా: నాకో ఉత్తరం రాసి పెట్టిపోయింది, చదువుతాను.

మ. తండ్రి: ఏమిటీ, ఉత్తరం కూడానా? అయితే పారిపోవడం నిజమేనన్నమాట.

మనూషా: తను విన్నదాన్ని బట్టీ, నా చర్యలు పరీక్షించిన దాన్ని బట్టీ తన నమ్మకం దృఢమైంది. నేను మనసార ప్రేమించిన స్త్రీతో సౌఖ్యం అనుభవించడానికి తన ఉనికి

అంతరాయంట. అందుకని నా శ్రేయస్సౌఖ్యాలు కోరి తను నా జీవితంలోంచి శాశ్వతంగా నిష్క్రమిస్తోందిట.

మ.తండ్రి : అన్నన్నా! ఎంత అపోహ పడి ఎంతటి అకార్యం చేసేసింది!

మధుసూ : తనకి నిద్రాభంగం చెయ్యడం ఎందుకు అని, ఇందాకా మధుర వచ్చినప్పుడు నేనూ, మధురా వెన్నెల్లో కబుర్లు చెప్పుకుంటూ షికారు చెయ్యడం చూసి వుంటుంది. అసలే ఈర్ష్యతో మండే దాని మనస్సులో బహుశా యీ దుష్ట సంకల్పం అప్పుడు పుట్టివుంటుంది.

మ.తండ్రి: ఎంత అవివేకం, బాబూ, ఈర్ష్య ఎంత గుడ్డిది!

మధుసూ : పసిపిల్లని మాత్రం నేను, తనమీద జాలివహించి, తల్లిని తల్చుకుని ఏడవడానికవకాశం కలగనియ్యకుండా పెంచాలిట.

మ.తండ్రి : అంతకోమల హృదయం ఇంత పాషాణంగా మారిపోయిందేమిటి? ఏపాపమూ ఎరగని ఆ నోరులేని చంటిదాని మొహం చూసైనా....

మధుర : (ఆవలిస్తూ వచ్చి) ఏమిటండి నాన్నగారు?....ఇదుగో, మధూ మళ్ళీ వచ్చారేమిటి?

మ.తండ్రి : అమ్మా, చాలా ఘోరకృత్యం ఒకటి జరిగిపోయిందిప్పుడు—

మధుర : ఆఁ!

మ.తండ్రి : పాపం, చంటిపిల్లని వొదిలేసి వాళ్ళ మనోరమ ఎక్కడికో పోయిందిట.

మధుర : (కంగారుగా) ఎక్కడికో వెళ్ళిపోయారా? అంటే?

మధుసూ : మధురా! మనోరమ నన్ను మోసంచేసి, ఎక్కడికో పారిపోయింది.

మధుర : (నమ్మలేక) పారిపోయూరా ?

మ.సం(డి : పాపం. మన మధుసూదనరావు కెంత కష్టం వచ్చిందో చూశావు—

మధుర : నేను నమ్మ లేకుండా వున్నాను.

మధుసూ : కాని, నిజమే, మధురా!........అయ్యో, నాదొక [illegible]—

మ.సం(డి : ఎంతమాట ! ఏమిటి బాబూ, అది ?

మధుసూ : ఇంటిదగ్గర మా పిల్లల్ని పోగుపెట్టి యేడుస్తూంటే నాగుండె [illegible]పోతోంది, కాని దానికి [illegible] [illegible].

మ.సం(డి : [illegible], [illegible], మరి.

మధుర : [illegible], పోనీ నేను వీరితో వెళ్ళి కొంచెం సహాయం చేస్తాను.

మ.సం(డి : అంతకంటేనా, తల్లీ—పాపం ఇలాంటప్పుడే [illegible]—

మధుసూ : నేను మీకు చాలా కృతజ్ఞుణ్ణి. తెల్లవారగానే ఒక మంచి దాదిని కుదుర్చుస్తాను. అందాకా....

మ.సం(డి : అలాగే కానీ, బాబూ—అమ్మా, వెళ్ళిరామరి. ఆలస్యం ఎందుకు ?

మధుసూ: అయ్యో, సెలవు—మధురా.—

మధుర : పదండి. మీకిలాంటి కష్టం కలిగినందుకు నాకు నిజంగా విచారంగా వుంది.

మధుసూ : స్నేహం విలువఇప్పుడు తెలుస్తోంది, మధురా, నాకు.
మ.తండ్రి : వెళ్ళిరండి బాబూ, మరి. (తలుపు వేసుకుంటాడు)

అయిదవ రంగం

[ఆయిదేళ్ళ అనంతరం — మధుసూధనుడు మధురను పెండ్లి చేసుకుంటాడు ఇప్పుడు మధుర గర్భవతి — మధుర పడకగదిలో —]

మధుసూ : మధురా , నీ మధుర స్వభావం నాకు తెలుసును. అయినా నీ మంచి కోసమే యింతగా చెవుతున్నాను. నా మాట వినవూ ?

మధుర : నేనేం చేశానిప్పుడు ? మీరు చెప్పినది నేనెప్పుడు కాదన్నాను ?

మధుసూ : ఆ 'ఆయా'ని మానిపించినప్పటినించి చూస్తున్నాను. పిల్లదాని విషయంలో నువ్వంత శ్రమపడడం నాకింక ఇష్టం లేదు.

మధుర : పసిపిల్లని చక్కదిద్దుకోడం కూడా ఒక శ్రమేనా ? ఇదే చేతకాకపోతే ఇంక ఆడవాళ్ళు చేసేఘన కార్యము ఏమిటి ?

మధుసూ : నువ్వు దాని సంరక్షణలో తీసుకునే శ్రద్ధ నాకు చాలా సంతోషంగా వుంది. నాళ్ళ తల్లిని మరపిస్తున్నావు కాని.... ....

మధుర : అదే నా కానందం. నాకు సవతిబిడ్డలూ, నాబిడ్డలూ అనే భేదబుద్ధి లేదు.

మధుసూ : అని చెప్పి కావలసినదానికంటె అధికశ్రమ తీసుకోడం అనవసరం అంటున్నాను. అందుకని మళ్ళీఒకమంచి

'ఆయా'ని పిలుకుద్దామను కుంటున్నాను.

మధుర : ఇంకే 'ఆరోగాలూ', దాదులూ వొద్దండీ. దానికి తల్లి మాటలు జ్ఞాపకం రాకుండా ఎలాగా శ్రద్ధతీసుకోలేరు వాళ్లు. డబ్బు కాశపడి వచ్చినవాళ్ళు, వాళ్ళకేం కావాలి? పాప చిట్టి తల్లి చిన్ని మనస్సు కలతపడితే వాళ్ళకేం? పాపం, వాళ్ళమ్మ వుంటేనా....

మధుసూ : ఇప్పుడెందుకది? అది నిన్నే నిజంగా వాళ్ళమ్మ అని భావిస్తోంది.

మధుర : అవును పాపం! మరిప్పుడు నా ప్రేమ కంతరాయం కలిగించాలని చూస్తున్నారెందుకు? పైగా నేను రేపు నిజంగానే తల్లిని కాబోతున్నాను! అలాంటప్పుడు.—

మధుసూ : అందుకే, ఆ సమయంలో ముందు నీఆరోగ్యం విషయం ఎక్కువశ్రద్ధ వహించాలని నిన్నింతగా పోరు తున్నది.

మధుర : నా ఆరోగ్యానికేం వచ్చిందిప్పుడు? నిక్షేపంలా వున్నాను. నెలలునిండిన వాళ్లేదో జబ్బువాళ్ళలా కనిపి స్తారు కాబోలు మొగాళ్ళకి.

మధుసూ : ఇప్పుడే ఆరోగ్యంవిషయంలో చాలాజాగ్రత్త తీసు కోవాలి, మధురా! నీకింకా అనుభవం లేదు—

మధుర : (నవ్వి) మీకుంది అనుకుంటాను!

మధుసూ : ఎగతాళికాదు; మనూ—

మధుర : (ఉలికిపడి) ఏమన్నారు?

మధుసూ : ఎగతాళి కాదన్నాను—

మధుర : నన్ను మీరు 'మనూ' అని సంబోధించారు కాదూ యిప్పుడు ?

మధుసూ : క్షమించు మధురా !—నాకు తెలియదు—నీముందు ఆపేరు ఉచ్చరించకూడదని అసలు నా సంకల్పం.

మధుర : ఎంతమాట ? నన్ను మీరు నోరారా 'మనూ' అని పిలిస్తేనే నా కెక్కువ ఆనందంగావుంటుంది. 'మనోరమ !' ఎంతమంచిపేరు ! మీకు ప్రియతమమైన పేరు !

మధుసూ : మధురకంటె కాదు, మధురా !

మధుర : మా అక్క ఎంత చక్కగా వుండేది ! మన చిట్టితల్లి సరిగ్గా వాళ్ళమ్మలాగే వుంటుంది కాదూ ?

మధుసూ : మరిచిపోయాను, మధురా.

మధుర : ఇప్పుడు మాఅక్క జీవించివుంటే ఎంత బావుండును?

మధుసూ : ఎంతపిచ్చివూహా ! ఎందుకా అభాగిని నన్నిప్పుడు 'అక్క, అక్క !' అని అంతమంచి వరసతో పలుకుతావు మధురా ? అనాక దుస్స్వప్నఖండం; దాన్ని మనం పూర్తిగా మరిచిపోదాం.

మధుర : ఆమె నిజంగా మరణించే వుంటుందంటారా ?

మధుసూ : పేపర్లన్నింటిలోనూ చదవలేదూ ఆ రైలుప్రమాదం సంగతి ?

మధుర : పేపరులోపడినవన్నీ నిజమే అవుతాయా ? మీరు సరిగ్గా దరియాప్తుచేయించే వుంటారుగాని—

మధుసూ : ఆ సందేహమేమీ లేదు, మధురా. ఆమె జీవించే వుంటే మన వివాహం పొసగేదికాదు. రైల్వేకంపెనీనించి వచ్చిన వుత్తరంలో మరణించినవారిలో ఒకర్తె అని

గుర్తింపబడినట్టు మనకా నిర్భాగ్యురాలి ఫోటో, కొన్ని ఉత్తరాలూ కూడా పంపించాడు.

మధుకర: ఏమిటో, నామనసులో ఆమె యింకా ఎక్కడో బ్రతికే వుంటుందని ఎందుకో [illegible]నమ్మకం!

మనోరమ: బావగారూ, యీ ప్రసంగం నా మనస్సుకి కష్టం కలిగిస్తోంది.

మధుకర: క్షమించండి. ఇంక మాట్లాడను.

మనోరమ: మన చిట్టి తల్లికి కొత్త 'ఆయా' ఇవాళ వొస్తోంది!

మధుకర: (ఆశ్చర్యంతో) ఏమిటీ!

మనోరమ: [illegible] వొస్తుందటాయని, అంతా నేనే ఏర్పాటు చేశాను [illegible] మంచి గౌరవ కుటుంబానికి చెందిన [illegible]. చాలా [illegible]. బాగా చదువుకుందిట.

మధుకర: వయస్సు ఎంతవుంటుంది?

మనోరమ: మధ్య వయస్కురాలు. కాని కొంచెం కుంటి [illegible] అంతమాత్రంతో మనకేం నిమిత్తం?

మధుకర: [illegible] — అదుగో చిట్టితల్లి!

మనోరమ: రా, తల్లీ, ఇలారా, ఎక్కడికెళ్ళావమ్మా?

చిట్టితల్లి: (ప్రవేశించి) నాన్నగారూ, నాకు అమ్మ లేదటగా?

మనోరమ: ఎవరన్నారు? ఇదుగో....

మధుకర: నేనున్నాను కాదు, తల్లీ?

చిట్టితల్లి: నువ్వు కాదుట!

మనోరమ: ఎవరు చెప్పారమ్మా?

చిట్టితల్లి: వాళ్లపాప చెపితేనే? మా అమ్మ చచ్చిపోయిందిట.

మధుసూ : అబ్బే, పుట్టింది, తల్లీ! వాళ్లమాటలు నమ్మకు, వాళ్ళు మంచి పిల్లలుకారు.

చిట్టితల్లి: నాన్నగారూ ?

మధుసూ : ఏం, తల్లీ ?

చిట్టితల్లి : చచ్చిపోతే ఆకాశం మీద కెళ్ళిపోతారా ?

మధుర : అన్నట్టు, చిట్టితల్లీ, ఇవాళ నీకొక కొత్త ఆయా వస్తోంది. ఎంచక్కా.

చిట్టితల్లి : నిజంగానే ?

మధుసూ : నిజమే తల్లీ — ఆవిడ ఎంతో మంచి ఆవిడ. అదిగో, వచ్చినట్టుంది.

[బయట [illegible], ఆమె లోపలికి వస్తుంది]

మధుర : ఇదేమిటి, యీవిడ కళ్ళజోడు అద్దాలు ఎంతనీలంగా వున్నాయో !— రండి.

మాణిక్యాంబ : నమస్కారమండి.

మధుసూ : మీపేరు మాణిక్యాంబగారు కాదూ ?

మాణి : అవునండి. మీకో వుత్తరం తెచ్చాను.

మధుసూ : ఏదీ ? (ఉత్తరం అందుకుని చింపి చదువుతాడు)

మధుర : (రహస్యంగా) యీవిడకి రెండు పళ్లు లేవండి— తోస్సి !

మధుసూ : మధురా ! యీమెను లోపలికి తీసుకెళ్ళి అన్ని సౌకర్యాలు చూడు. మన చిట్టితల్లి సంరక్షణ యివాళ నించీ యీవిడే చూస్తారు. తల్లీ వీరికి దణ్ణం పెట్టమ్మా ?

చిట్టితల్లి : నమస్కారమండి !

మాణి : ఇలా రా, తల్లీ !

మధుర : అదేమిటి, మీరు కళ్ళమ్మట నీళ్ళెట్టుకుంటున్నారు?

మాణి : ఏమీలేదు—నాకు కళ్ళు కాంచాం—

మధుసూ : మధురా, ఇంక లోపలికి వెళ్ళండి.

ఆరవ రంగం

[మధుసూదనుని గృహం—చిట్టితల్లికి జ్వరం—గదిలో చిట్టితల్లి మంచంమీద, మాణిక్యాంబ కూర్చొని వుంటుంది.]

మధుర : (ప్రవేశించి) ఏమండీ మాణిక్యాంబగారూ! చిట్టితల్లి కెలా వుంది?

మాణి : ఇంకా జ్వరం తగ్గలేదండీ. అలాగే మూలుగుతూ వుంది. అప్పుడప్పుడు సంధిమాటలు కూడా వస్తున్నాయి.

మధుర : డాక్టరొస్తున్నాడా?

మాణి : ఇప్పుడే వెళ్ళాడు. ఫరవాలేదు, తగ్గిపోతుందన్నాడు.

మధుర : మీరు భోజనం చేశారా?

మాణి : చేస్తానులెండి; నా భోజనానికేం?

మధుర : మీరు సమయంగా మాకు దేవతలా వచ్చారు. సమయానికి—

మాణి : మీ దయ—అదేం పాపమో, నేను రాగానే చిట్టితల్లికి జబ్బుచేసింది.

మధుర : దానికి మీరేం చేస్తారు మధ్యని? ఇంకా నయం, యీ కష్టసమయంలో మీరు కనిపెట్టుకుని వున్నారుగనక గాని—త్వరగా నయమైపోతే బాగుండును. చిట్టితల్లి—

మాణి : అందుకే నేనూ ఆ యీశ్వరుణ్ణి పరిపరి విధాలా ప్రార్థిస్తున్నాను.

మధుర : వస్తాను. మందు పుచ్చుకుంటోందా ?

మాణి : ఆ, తెలివిగా వున్నప్పుడు పుచ్చుకుంటూనే వుంది, పాపం పేచీ పెట్టకుండాను—

మధుర : ఇప్పుడే వస్తాను. (నిష్క్రమిస్తుంది)

చిట్టితల్లి : అయ్యా ! (పలవరిస్తుంది)

మాణి : తల్లీ ?

చిట్టితల్లి : ఎవరు వచ్చారు ?

మాణి : మీ అమ్మగారు, తల్లీ.

చిట్టితల్లి : మా అమ్మ ఆకాశంమీదనుంచి వచ్చిందా నన్ను వెతుక్కుంటూను ?

మాణి : కళ్ళు మూసుకు పడుకోవూ చిట్టితల్లీ ?

చిట్టితల్లి : కళ్ళు మూసుకుంటే అంతా వెలుతురుగా వుంటుం దేం ?

మాణి : మంచిదేకాదూ ?

చిట్టితల్లి : అయ్యా !

మాణి : తల్లీ ?

చిట్టితల్లి : మనం చచ్చిపోతేనూ, ఆకాశంమీద కెళ్ళిపోతామూ?

మాణి : తప్పమ్మా, అలాంటివి ఆలోచించకూడదు.

చిట్టితల్లి : ఆకాశంలోనూ, దేముడున్నాడు; చుక్కలన్నీ వున్నాయి; మధ్యని చంద్రుడు వెలుగుతున్నాడు; అందు లోంచి మా అమ్మ చెయ్యూపి నన్ను రమ్మని పిలుస్తోంది. నేను వెళ్లొద్దూ, అయ్యా ?

మాణి : పడుకో, తల్లీ.

చిట్టితల్లి : వాళ్ల పాపని వాళ్లమ్మ ఎత్తుకొని ముద్దెట్టుకున్నట్టు నన్ను నా అమ్మ ఎత్తుకుని ముద్దెట్టుకుంటుంది కాదూ ?

మాణి : అవునమ్మా.

చిట్టితల్లి : ఆయా— నన్ను ముద్దెట్టుకోవూ ?

మాణి : అయ్యో నే చచ్చిపోయాన్నే, తల్లీ.

(దుఃఖముతో చిట్టితల్లి ముఖంమీద ముద్దు పెట్టుకుంటుంది)

చిట్టితల్లి : ఏరింకా ఇక్కడే వున్నావేం. ఆ పైకి వెలుగులోకి వెళ్ళిపోలేదేం ?

మాణి : వెడతాను, తల్లీ—

చిట్టితల్లి : నాకు మా అమ్మని చూడాలనుంది, ఆయా. పిలుస్తోంది. నేను వెడుతున్నాను, మళ్ళీ తెల్లవారితే వస్తావా ? ఆయా, నే వెడుతున్నాను ! (కళ్ళుమూసేసుకుని, మెడలు వాల్చేస్తుంది.)

మాణి : చిట్టితల్లీ!.... చిట్టితల్లీ!........ (ఏడుస్తూ) అయ్యో ఇంకెక్కడ చిట్టితల్లి ? అయిపోయింది. నేనేం చెయ్యనిప్పుడు ? నేనెంత నిర్భాగ్యురాలని ! నా ఆశాలత కాస్తా తెగిపోయింది.— చిట్టితల్లీ ! ఒక్కసారి యిలా కళ్ళు విప్పి నాకేసి చూడవూ. (బిగ్గరగా ఏడుస్తుంది)

ఏ డ వ ర ం గ ం

[సుబ్బరామయ్యగారి గృహం; మాణిక్యాంబకు జబ్బుఎక్కువై పోతుంది. మనుషులూ పనుల గదిలో —]

మాధవ : ఏమండీ, పాపం ఆమెస్థితి ఏమీ బావుండలేదండీ !

మధుసూ : ఏం, ఇంకా నయమయే సూచనలేమీ లేవా? ఇంకో డాక్టర్నెవర్నైనా పిలిపిస్తే—

మధుర : నేనింకిప్పుడెలాగా బ్రతుకను, ఇప్పుడిక డాక్టర్ని మార్పించక్కర్లేదు అంటోంది నేను చెపితేను.

మధుసూ : పాపం, ఎంత యోగ్యురాలు మాణిక్యాంబగారు!

మధుర : పురుడొస్తుంది, పోనీ ఎలాగా మనిషిసహాయం అవసరంకదా, ఇంతమంచిస్వభావం కలది. యీమెనే అట్టేపెట్టుకుందామనిచూస్తే, ఈవిడకే రోగంరావాలా?

మధుసూ : చిట్టితల్లిని తన పంచప్రాణాలతోటి సమంగా చూసుకుంది. అది పోయింది అనివిచారంతోటే యీవిడ, పాపం మంచంపట్టిందనుకుంటాను. ఇది మనోవ్యాధి.

మధుర : ఏమో, ఏం వ్యాధోమరి. రోజు రోజుకీ కృశించిపోయి బొత్తిగా శల్యమైపోతోంది.

మధుసూ : ఏం చేస్తే యీమెకీ వ్యాధితగ్గిపోతుందంటావు, మధురా?

మధుర : అదే నేనూ ఆలోచిస్తున్నాను. అన్నట్టు మిమ్మల్నొకసారి చూడాలంటోం దావిడ.

మధుసూ : (ఆశ్చర్యంగా) నన్ను చూడాలనా? ఎందుకు?

మధుర : ఏమో, వైద్యంవిషయం ఏమైనా చెప్పాలనేమో. చిత్రం. ఆ కళ్ళజోడుకీ ఆవిడకీ అవినాభావం. ఇంత నీరసంగా వున్నా ఆ కళ్ళజోడొక్కసారైనా తియ్యదుసుమండీ!

మధుసూ : ఆవిడనంతా అదో వింతప్రకృతిలా కనిపిస్తుంది; మొత్తంమీద ఇంత యోగ్యురాలిని నేనెక్కడా చూడలేదు.

మనోర : పాపం. ఒకసారి ఎందుకో వెళ్ళి చూసిరండి.

మధుసూ: అలాగే. అయితే ఇప్పుడే వెడుతున్నాను. (నిష్క్రమిస్తాడు.)

ఎనిమిదవ రంగం

[మాణిక్యాంబ తన గదిలో మంచంమీద పడుకుని వుంటుంది జబ్బుతో]

మధుసూ : (ప్రవేశించి) ఏమండీ, మాణిక్యాంబగారూ! నన్నెందుకో రమ్మన్నారట? లేవకండి—ఏం మీ ఒంట్లో—

మాణి : (లేవబోయి) కుర్చీవేసి అలా కూర్చోండి.

మధుసూ : ఎందుకూ—ఊ. (కుర్చీమీద కూర్చుంటాడు)

మాణి : నేనింకా ఎక్కువ జీవించను.

మధుసూ : అదేమిటి? (దిగాలుగా) అంత ఎక్కువగావుందా? అయ్యో—పాపంగా! (నిట్టూరుస్తాడు)

మాణి : ఏమిటీ కలవరకండి. ప్రయోజనం లేదు. నేనప్పుడే మృత్యుముఖంలో వున్నాననుకుంటాను.

మధుసూ : ఏమిటి? మీకేమి నేనేదైనా సహాయం చెయ్యగలిగితే సంకోచించక చెప్పండి.

మాణి : అందుకోసమే పిలిపించాను.

మధుసూ : మీకేం కావాలి?

మాణి : క్షమాభిక్ష కావాలి?

మధుసూ : (ఆశ్చర్యంతో) అదేమిటి!

మాణి : నేనూ వచ్చినట్టుగానే మన చిన్న మనోరమని నాచేతులతో చంపుకున్నాను, నిర్భాగ్యురాలిని—

మధుసూ : దానికి మీరేం చేస్తారు పాపం? దైవఘటన

అలావుంది. ఆ దిగులేమీ మీ మనస్సులో వుంచుకో వద్దని ప్రార్థన.

మాణి : నేను మహాపాతకురాలిని.

మధుసూ : (జాలిగా) అబ్బే, మీరలా కళ్లనీళ్ళు పెట్టుకో కూడదు. చూడండి తలగడ ఎలా తడిసిపోతోందోను—

మాణి : మధూ!........

మధుసూ : ఆఁ ....!(ఆశ్చర్య సంభ్రమాలతో)

మాణి : ఏమిటలా దిగ్భ్రమ చెందినవాడిలా చూస్తున్నావు? నేనే మధూ అని పిలిచినది—ఈ కళ్ళజోడు తియ్యి.

మధుసూ : (ఆమె కళ్ళజోడు తీసి నివ్వెరపాటుతో) ఏమిటి! మనోరమా! నువ్వా? నువ్వు మళ్ళీ నాయింటి కెందు కొచ్చావు? నువ్వింకా బ్రతికే వున్నావా?

మాణి : పోతున్నాను, మధూ! నీ దగ్గర క్షమాభిక్ష తీసుకుని పోదామని ఇంత సేపూ, ఇన్నాళ్లూ ఆగాను.

మధుసూ : (కోపంగా) మళ్ళీ ఏ మొహం పెట్టుకుని నువ్వు నాయింటి కొచ్చావు? సిగ్గుని, కుటుంబ ప్రతిష్ఠని, ఆఖరికి నోరెరుగని చిట్టితల్లిని వొదిలేసి పోయావు—

మాణి : మధూ! నన్ను మాట్లాడనీ—నాకు అవసానం ముంచుకొస్తోంది. నాకు తెలుస్తోంది. ఇంకకొన్ని నిమిషాలు మాత్రమే—అమూల్యమైన నా జీవితాన్ని వెచ్చించి ఈర్ష్య స్త్రీజాతికి పతనహేతువనే పాఠం నేర్చుకున్నాను. కాని అంతా మించిపోయింది. ఆ నాటి రాత్రి నువ్వు నాకోసం వెతికించడం నేనెరుగుదును. తోటలో ఒక పొదరింటి ఛాటున దాక్కుని అంతా చూశాను. నీ మనస్సు కెంతో

ఉండాలని కోరుకున్నాను. నువ్వు మధురని హృదయ పూర్వ కంగా ప్రేమిస్తున్నావని, మీ యిద్దరి సుఖజీవనానికీ నేనడ్డు అని గ్రహించుకుని అలా వెళ్లడానికి నిశ్చయించుకున్నాను మనోరమ నాలాగా మధుర స్వభావం కలది. మీ రిద్దరూ చిరకాలం సుఖంగా వుండండి.

మధుసూ : మనోహరీ! ప్రమాదంలో మరణించ లేదూ, అయితే?

మనోహరి : లేదు, మధూ. నాకు బలమైన గాయాలు తగిలాయి. నాకు విస్మృతిరోగం మాత్రం కలిగింది. ఇదీ నాకందుకు మంచిదే అనుకున్నాను. కాని చిట్టితల్లిని చూడకుండా వుండలేకపోయాను మధూ! దానికోసం నా హృదయం తపించిపోయింది. ధైర్యం చేసి ఇక్కడికే వచ్చాను. దాని దాని చూసి చేసింతో. కాని ఏం లాభం?— వాదిన్నీ చూసోవుని, నా చిట్టితల్లిని నేను దగ్గరుండీ బ్రతికించుకోలేక పోయాను. అమ్మా, నేనే నీ తల్లిని, నిర్భాగ్యురాలిని అని దానితో చెప్పడానికి నోరుకోలేక పోయాను. తల్చుకుంటే నా గుండెల్లో ఒక దారుణజ్వాల రేగి మండిపోతుంది. ఎన్నిసార్లు 'అమ్మా, అమ్మా' అని వాపోయిందో— (పొంగుతున్న దుఃఖంతో) అబ్బ, మధూ!—

మధుసూ : (జాలితో, ప్రేమతో) మనూ!....

మనోహరి : (ఆనందంతో) ఆహా! అవును. నేను ఒకప్పుడు నీ ప్రియమైన 'మనూ'ని. మధూ, జ్ఞాపకంవుందీ? చిన్ని మనోరమ పుట్టినప్పుడు నాకెంత జబ్బు చేసింది! అప్పుడు నా కోసం నువ్వెంత బెంగపెట్టుకు పోయావు!

మధుసూ : అవన్నీ తల్చుకుని ఇప్పుడేం లాభం ? నిర్మలమైన మా జీవితంలో మళ్ళీ నువ్విలా ప్రవేశించి కలుషితం చెయ్యడం మంచిదేనా ?

మాణి : లేదు, మధూ, కలుషితం చెయ్యను ! వెళ్ళిపోతు న్నాను.— అబ్బ, ఏమిటీ బాధ!....మధూ, ఏదీ నీపవిత్ర మైన చెయ్యి ఒక్కసారి పాప పంకిలమైన ఫాలభాగంమీద వుంచు.... సందేహించకు. (మధుసూదనుడు ఆమె ఫాల భాగంపై తనచెయ్యి వుంచుతాడు) ఆహా ! ధన్యురాలని! నీహస్త స్పర్శతో నేను పవిత్రత పొందాను.... నా పాపా లన్నీ పటాపంచలై పోయాయి........ మధూ, ఇంకొక్క కోరిక—

మధుసూ : ఏమిటది ?

మాణి : నన్ను మనస్ఫూర్తిగా క్షమించానని ఒక్కసారిఅనవూ? నేను తరిస్తాను—

మధు : (ఉద్వేగంతో) మనూ, నిన్ను నేను మనస్ఫూర్తిగా క్షమిస్తున్నాను !

మాణి : నాకింకే చింతా లేదు, మధూ ! ఈ పవిత్రాత్మతో అదుగో మనచిట్టితల్లి దారినే వెడుతున్నాను.........ఆహా ! ఏమి కాంతి ఇది. నా ఫాలంమీదనుంచి ఆచల్లని చెయ్యి తియ్యకు.... నా మధూ.... సెలవు. క్షమించు. మళ్లీ.... అక్కడ........ కలుసుకునేదా....కా ! (కళ్లు మూసేసు కుంటుంది)

మధు : మనూ!.... (గద్గదంగా) వెళ్ళిపోయావా? (దుఃఖిస్తాడు)

విద్యార్థి

—: పాత్రలు :—

సత్యకాముడు　　రాముడు

సత్యాశ్రయుడు　　యామిని

మొదటి రంగం

[తలుపు తట్టిన చప్పుడు]

సత్యకాముడు : (దీనంగా) అమ్మా...... ......అమ్మా !

యామిని : (లోపలినుంచి) ఎవరునాయనా? (తలుపు తీసి) ఏం నాయనా? అప్పుడే వచ్చేశావు? [illegible] దగ్గరకం కాలేదా?

సత్య : (దీనంగా) అమ్మా....

యామిని : నాయనా, ఏం జరిగింది? ఎందుకలా దిగులుగా కనిపిస్తున్నావు?

సత్య : (గద్గదంగా) అమ్మా.... (చెప్పలేకపోతాడు)

యామిని : నా నాయన ముద్దు మొగం ఎంత చిన్నగా అయిపోయిందో. ఏది, ఇలా నా దగ్గరగా రా. [illegible] నా ఎవరైనా అన్నారా ఏమిటి, చెప్పు నా తండ్రీ.

సత్య : అమ్మా నేటితో నా ఆశలన్నీ అడుగంటి పోయాయి.

యామిని : అదేం నాయనా?

సత్య : నా [illegible] కింక విద్యనేర్చుకునే యోగ్యత లేకుండా పోయింది.

యామిని : ఎందుకయ్యా అంత నిర్వేదం. అసలేం జరిగిందో చెప్పు.

సత్య : ఎంతో ఉత్సాహంతో ఆశ్రమానికి వెళ్ళాను.
యామిని : గురుదేవుల దర్శనం అయిందా ?
సత్య : లేదు.
యామిని : లేదూ?
సత్య : వారు లోపల ఎక్కడో కుటీరంలో తపస్సు చేసుకుంటున్నారుట.
యామిని : ఎవరు చెప్పారు ?
సత్య : అంతేవాసులు. అమ్మా, మన దేకులం ?
యామిని : ఆ ప్రశంశ ఎందుకు వచ్చిందిప్పుడు ?
సత్య : ఆ విద్యార్థులలో ఒకడు ఇలా ఎందుకు వచ్చావు అని అడిగాడు నన్ను.
యామిని : ఏం చెప్పావు?
సత్య : విద్యార్థినై సత్యాశ్రయ గురుదేవుల దర్శనం కోసం వచ్చానంటే, ఒకడు నీదే కులం, అని అడిగాడు. నాకేం చెప్పాలో తెలియలేదు. మా అమ్మనడిగి వస్తానంటే వాళ్ళంతా నవ్వారు. మనదేం కులం; అమ్మా.
యామిని : ఆ విచారం నీకిప్పుడు అవసరం లేదు నాయనా.
సత్య : మరి కులం తెలియనివాళ్ళకి గురువుల దర్శనం కాదుట— అమ్మా, ఒక్కొక్కళ్ళ కొక్కొక్క కులం వుంటుందా ? అసలీ లోకంలో ఎన్ని కులా లున్నాయి ?
యామిని : రెండేకులాలున్నాయినాయనా. మంచి వాళ్ళందరిదీ ఒక కులం. చెడ్డవాళ్ళందరిదీ ఒక కులం.
సత్య : అయితే నేను మంచివాణ్ణా, చెడ్డవాణ్ణా ?
యామిని : వెర్రితండ్రీ—నువ్వు మంచివాడవేనోయ్.

సత్య : అమ్మోయ్, నాకే సంగతి తెలియలేదు. లేకపోతే నాది ముందే మిమ్మల్ని చెప్పివుండును. అయితే నాకు ఉపనయనం అయిందా అని ఇంకోకడడిగాడు. అంటే ఏమిటి?

యామిని : అదొక కర్మ. విద్యాభ్యాసానికి ముందు చేస్తారు?

సత్య : అందుకే దాని అర్థం నాకు తెలియలేదు.

యామిని : గురువులవారి దర్శనం అయితే నీకే భాధ లేదిగా తీసుకోమని. నాకు బయటికి వచ్చేదాకా కనిపెట్టుకుని వుండ లేకపోయావా నాయనా?

సత్య : గురువుల సెలవలాగే నిశ్చయించుకున్నానమ్మా, కాని–

యామిని : కాని—

సత్య : వాకిలి విద్యార్థినప్పు, నీ తండ్రి ఎవరు అని అడిగాడు. నాకు నిజంగా తెలియదు. అలాగనే చెప్పాను. వాడూరుకోక మీ తల్లి పేరేమిటి అన్నాడు. నేను యామిని అన్నాను. అంతలో వాళ్ళందరూ ఒక్క పెట్టున నవ్వి 'తండ్రి పేరులేని నీకు తత్వవిద్య ఏమిటి' ఛీ అని గేలి చేశారు. నేను వాళ్ళ కొట్టడానికి సిద్ధమయితే నేను పారి పోయి వచ్చాను. అమ్మా, నా తండ్రి పేరేమిటి? అందరికీ తండ్రి వుంటాడా? ఏమమ్మా, మాట్లాడవు. ఎవరు నా తండ్రి చెప్పవూ?

యామిని : (కంటనీరు పెట్టుకుని) అయ్యో నాయనా.

సత్య : అమ్మా, అమ్మా, ఎందుకమ్మా, ఎప్పుడూ లేనిదలా కంటనీరు పెట్టుకుంటున్నావు? చనిపోయాడా? పోనీ ఇది నీకింత విచారకరమైన ప్రస్తావనమైతే నేనింక నా తండ్రిని గురించి తెలుసుకోడానికి ప్రయత్నించను.

యామి : నాయనా విద్య నేర్చుకోవాలని అభిలషించావు. ఎన్ని అంతరాయాలు నీ సత్సంకల్పానికి !

సత్య : అమ్మా, నీ మనస్సుని నొప్పించలేను. నువ్వే నాకు సర్వమూను. నువ్వెప్పుడూ సుఖంగా వుండాలనే నాకోరిక. నా విద్యాభ్యాసానికి, నీకుదుఃఖ కారణమైన నాతండ్రిసేరే ప్రధానావసరమయితే అటువంటి విద్యతో నాకు నిమిత్తం లేదు. ఇంక సరా ? ఏదీ, ఒకసారి నాకేసి చూసినవ్వు అమ్మా—

యామి : (చిరునవ్వుతో) కన్నతండ్రీ! చూడు, నీ విద్యాభ్యాసానికి ఏమీ విఘ్నం కానియ్యని ఉపాయం ఒకటి తోస్తోంది నాకు. ఈ అంతరాయాలన్నిటినీ తీర్చగల సమర్థులు ఆ గురుదేవులొక్కరే.

సత్య : అమ్మా, నిజమే కాని వారిదర్శనం.

యామి : ఆశ్రమానికి వెళ్ళకు. నువ్వు రేపు వారు గంగా నదిలో స్నానం చేసివచ్చే మార్గంలో వుండి భక్తితో సాష్టాంగదండప్రణామం చేసి నీకోరిక వారి కెరిగించు.

సత్య : అమ్మా, వారు నావంటివాడితో....

యామి : భయంలేదు; నాయనా, సత్యాశ్రయ గురుదేవులు సర్వవిదులు. నిన్ననుగ్రహిస్తారని నాఆశ. నీ కోరిక నెరవేరుతుంది.

సత్య : నాకు చాలా ఆనందంగావుంది. రేపు వుదయం తప్పకుండా గుహావులవారు నదినుంచి వచ్చేమార్గంలో.... ....

౨-వ రంగం

[గంగానదినుంచి వచ్చేమార్గంలో—సత్యాశ్రయుడు, తామసుడు]

సత్యాశ్రయుడు : తామసా, ఇతరులు ఏ పనులుచేస్తే నీ మనస్సుకి నొప్పికలుగుతుందో అటువంటి పనులని నువ్వు ఇతరులకి చెయ్యకపోవడమే అన్నిటికంటె ఉత్తమమైనధర్మం.

తామ : స్వామీ, తమరు సెలవిప్పించినది—ఎవరిది.

సత్యకా : (ప్రవేశించి) సత్యాశ్రయగురుదేవుల పాదపద్మాలకి సత్యకాముడు సాష్టాంగ దండప్రణామం చేస్తున్నాడు

(సత్యాశ్రయుని పాదాలకు సాష్టాంగపడతాడు)

సత్యాశ్ర : దీర్ఘాయుష్మాన్భవ! తామసా. ఈ ఉద్గమనీయం ఉతికి పెట్టు.

తామ : అరరే—వీడు పీడ అనుకున్నాను! స్వామీ, స్వామీ, వాణ్ణి దీవించకండి.

సత్యా : (సత్యకాముని లేవనెత్తి) వత్సా సంకల్పసిద్ధిరస్తు, లెండి.

తామ : అయ్యయ్యో. గురుదేవా, మీకీ సంకల్పం ఎంత దుష్టమైనదో తెలుసుకోకుండా సిద్ధి నాశీర్వదించారు.

సత్యా : వత్సా! ఏం కావాలి నీకు?

సత్యకా : స్వామీ! తమ సాన్నిధ్యంలో విద్యనేర్చుకోవాలని వాంఛిస్తున్నాను.

సత్యాశ్ర : అవశ్యం, కుమారా. నీ విద్యావ్యాసంగానికీ, వినయానికీ నాకు సంతోషమయింది.

తామ : అయ్యో! వీడు విద్యనేర్చుకోడానికి ఎంతమాత్రం

అరుణ్ణుడు కాడని నేనెంత మొత్తుకున్నా దేశికులు వినిపించు కోకుండా వున్నారు.

సత్యాశ్ర : వీని విద్యాస్వీకారణాధికారాని కిప్పుడేమీ లోటు వాటిల్లింది?

శామ : వీడు యామిని అనే వేశ్యయొక్క కుమారుడు. కులహీనుడు.

సత్యా : కుమారా! సచ్ఛ్వరితుడికి గుణం ప్రధానంగాని కులం కాదు. అసలీ వర్ణాశ్రమ ధర్మనిర్ణయం చేసినవారెవరు?

శామ : పరమేశ్వరుడు—

సత్యా : యీ వర్ణాశ్రమ ధర్మనిర్ణయం చేసినది పరమేశ్వరుడు కాదు. మహాత్ములు లోక సంగ్రహార్థం యీ విధి నిషేధాలని కల్పించారు మనం వాటిని కాలానుగుణ్యంగా మార్చుకుంటేనేగాని కార్యం గడవదు.

శామ : కాని కులహీనురాలైన ఆ వేశ్యయొక్క—

సత్యా : వేశ్యలనే సంఘసంస్థలని మనం కల్పించినదే. పురుష సహోదకులు లేని స్త్రీలకి వివాహాలు కాకుండా చేసుకున్నారు. అది— ఆమె తప్పుకాదు. నువ్విప్పుడు శాసనాన్ని సంస్కరించు. ఆమె తన ధర్మాన్ని నిర్వర్తిస్తోంది.

శామ : తమరా నీచవృత్తిని సమర్థించడం తగదు. అదీకాక వీడు అధర్మ సంతానం గనక.

సత్యా : జననీ జనకులు అధర్మ ప్రవర్తనానికి సంతానం ఎలా బాధ్యతవుతుంది? తల్లి తండ్రులు చేసిన పాప కర్మాలకి తనయులని కట్టి కుడపడం ఏమంత ధర్మమంటావు.

శామ : స్వామీ! నా దురుసుతనాన్ని మన్నించండి కాని తన

తండ్రి ఎవరో అయినా తనకి తెలియని వాడికి—

విశ్వ : ఔనౌను. నీ సంశయాత్మకి నాకు ఆశ్చర్యమవు తోంది. నీ తండ్రి ఎవరు ?

శామ : దేవదత్తులు.

విశ్వ : నీ కెలా తెలిసింది ?

శామ : నేనెరుగుదును. ఆయన్ని నేననుదినమూ చూస్తున్నాను. 'నాయనగారూ' అని పిలిస్తే వారు పలుకుతున్నారు.

విశ్వ : నీవు పుట్టుకతోనే ఆయన నీతండ్రి అని తెలుసునా? నాయనగారూ అని అప్పటినించీ వారినిసంబోధిస్తున్నావా?

శామ : లేదు. మా అమ్మ చెప్పింది. మా అమ్మ అసత్య మాడదని నా విశ్వాసం.

విశ్వ : కనుక నిజానికి నీ తండ్రి ఎవరో నీకూ తెలియదు. నీకు మరొకరు చెప్పినదానిమీదనే నీ విశ్వాసం ఆధారపడి వుంది— పోనీ ఈ సహాధ్యాయి విశ్వాసుని తండ్రి ఎవ రంటావు ?

శామ : నారాయణ భట్టారకులు.

విశ్వ : కాదేమో? నారాయణ భట్టారకుడు విశ్వా సునికి తండ్రి కాదు. పసితనంలోనే వాని తల్లిదండ్రులు పోతే నారాయణ భట్టారకుడు వాణ్ణి చిన్నప్పటినించి, పెంచుతున్నాడు. విశ్వాసుడు నారాయణభట్టే తననిజమైన తండ్రి అని లేశమాత్రమైనా సంశయం లేకుండా నమ్ముతున్నాడు. ఈ సత్యకాముడికి కూడా ఒక పేరు చెప్పి ఆయన నా తండ్రి అంటే ఇతడూ నమ్మే వాడే. నీ కిప్పుడే కులవిచక్షణవిచారానికి తావు లేకపోయియుండును.

సత్య : స్వామీ తమకన్నీ విషయాలు తెలుసును. తమ పాదకమలాలని ఆశ్రయించిన నా కోరిక నెరవేరుతుందని మా అమ్మ చెప్పింది.

సత్యాశ్ర : భయం లేదు నాయనా, నీకు నేను విద్య చెబుతాను —ఆ ఉద్గమనీయం ఈపాటి నీవు పట్టుకో.

సత్యకా : ధన్యుడను.

సత్యాశ్ర : ఏమి తామసా? ఇంకా నీ సంశయం తీరలేదా? చూడు. కుంభసంభవుడైన అగస్త్యుల వారి విద్యకి మహాత్మ్యానికి ఏం లోపం సంభవించింది. ప్రతివానికి తండ్రి వుంటాడు. ఆ తండ్రి పేరు తెలియునంత మాత్రాన తనయుడు విద్యాసంపాదనాసక్తికి ఎంతమాత్రమూ ఆక్షేపణ లేదు. సత్యకామ. తండ్రి పేరు తెలియదనే విచారం నిన్ను బాధించనక్కర లేదు. మా అందరికీ ఆ జగత్పిత సర్వేశ్వరుడే తండ్రి! విద్య నేర్చుకోవాలనే నీలోని ఘనమైన తృష్ణే నిన్ను విద్యా స్వీకరణానికి పరమానుగ్రాహ్యుణ్ణిగా చేసింది. నువ్వు పవిత్రుడవనయ్యేవు. పదయింక, ఆశ్రమానికి.

సత్య : గురుదేవా అనుగ్రహింపబడ్డాను.

తామ : స్వామీ నా అజ్ఞాన కృతమైన అవజ్ఞను మన్నించమని ప్రార్థిస్తున్నాను.

సత్యాశ్ర : నీకిప్పటికైనా సంశయ విచ్ఛిన్నమైనందుకు మాకు ఆనందంగా వుంది. బిడ్డలారా ఇంక పదండి మరి. చాలా తడవయ్యింది.